# భారతశక్తి®


Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 90 | హైదరాబాద్ | సోమవారం 22-09-2025 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

## తెలంగాణకు భారీ వర్ష సూచన..



11లో

## భారత్-పాక్ యుద్ధం ఆపింది నేనే..

నాకు నోబెల్ ఇవ్వాలి: ట్రంప్

- భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానన్న ట్రంప్
- వాణిజ్యం నిలిపివేస్తానని హెచ్చరించడం తోనే వారు ఆగిపోయారని వ్యాఖ్య

## అమ్మవార్ల గద్దెలను ముట్టుకోవద్దు..

### మేడారంపై అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశం



11లో

## నేటి భారతం


- తల్లిగా లాలిస్తుంది, చెల్లిగా తోడుంటుంది...
  భార్యగా బాగోగులు చూస్తూ.. దాసిలా పనిచేస్తుంది..
  అంతటి గొప్ప మానవమూర్తికి మనసారా ధన్యవాదాలు చెప్పాలి..
- కనులు తెరిచిన క్షణం నుంచి.. బంధం కోసం బాధ్యత కోసం.. కుటుంబం కోసం.. అందర్నీ కనుపాపలా తలచి, ఆత్మీయత పంచి, తనవారి కోసం అహర్నిశలు కష్టించి, వారిని సహించి, వారి భవిష్యత్తు గురించి, తన ఇంటిని నందనవనం చేసే స్త్రీ మూర్తికి ఏమిస్తున్నాం మనం..? అవమానాలు తప్ప..
- ఈ తప్పును సరిదిద్దుకుందాం.. ఆమెను గౌరవిద్దాం..

– కేసారం. పెంటారెడ్డి

## మహోన్నత ఆశయంతో మొదలైన షీ టీమ్స్..

మనం ఆదినుంచి పూజిస్తున్న ఆదిపరాశక్తి ఒక మహిళ.. త్రిమూర్తులను తన ఒడిలో లాలించిన మాతృమూర్తి ఒక మహిళ.. మనకు జన్మనిచ్చేది ఒక మహిళ.. మనల్ని ప్రేమించి మనసు ఇచ్చేది ఒక మహిళ.. మనకు రాఖీ కట్టి మన బాగు కోరుకునేది ఒక మహిళ.. మన కడుపునా పుట్టి మనకోసం ప్రాణం ఇవ్వడానికైనా సిద్ధంగా ఉండేది కూడా ఒక మహిళే.. అలాంటి మహోన్నతమైన స్థానాన్ని అలంకరించిన మహిళల పట్ల ఈ సమాజం ఎలా ప్రవర్తిస్తోంది..? ఆ సమాజంలో మనం కూడా ఒక భాగమే.. ఒక్కసారి మనల్ని మనం ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. బయటకు వస్తే మహిళకు రక్షణ కరువైన నేపథ్యంలో అప్పటి ప్రభుత్వం ఒక అద్భుతమైన నిర్ణయం తీసుకుంది.. అదే షీ టీమ్స్..

- మహిళల భద్రతకు ఒక నమ్మకమైన దిశా నిర్దేశం..
- సమస్యలతో సతమతం అవుతున్న వ్యవస్థ..
- సిబ్బంది కొరత ముఖ్యమైన సమస్య..
- ఉన్నతాధికారుల ఒత్తిడితో సతమతం అవుతున్న వైనం..
- కొందరిలో నిర్లక్షధోరణి మరో తీవ్ర సమస్యగా అభిప్రాయాలు..
- కేసుల తాకిడికి తట్టుకోలేకపోతున్న షీ టీమ్ మహిళా పోలీసులు..
- రాజకీయ జోక్యంతో మరింత కృంగుబాటు తనం..
- ఎఫ్.ఐ.ఆర్. నమోదులకు లంచాలు అడుగుతున్నారని విమర్శలు..
- కొట్టొచ్చినట్లు కనిపిస్తున్న సాంకేతికత లోపం..
- అధునాతన సాధనాలు లేకపోవడంతో నిర్వీర్యం అవుతున్న దౌర్భాగ్యం..
- షీ టీమ్స్ కి తగిన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్న " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "




12లో



11లో

## రేపటి నుంచి కొత్త చరిత్ర మొదలవుతుంది

- దేశవ్యాప్తంగా 'జీఎస్టీ ఉత్సవ్' ప్రారంభం కానున్నట్లు ప్రధాని మోదీ ప్రకటన
- నవరాత్రుల తొలి రోజైన సోమవారం నుంచి కొత్త రేట్లు అమలు
- భారీగా తగ్గనున్న నిత్యావసరాలు, ఇతర వస్తువుల ధరలు
- దీనిని ప్రజల కోసం 'పొదుపు పండగ'గా అభివర్ణించిన ప్రధాని

## నారావారిపల్లె ప్రాజెక్టుకు 'స్కోచ్ గోల్డెన్ అవార్డు': సీఎం స్పందన

- సీఎం చంద్రబాబు సొంత ఊరి ప్రాజెక్టుకు జాతీయ పురస్కారం
- హర్షం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు
- ప్రాజెక్టు కింద 1,600 ఇళ్లకు ఉచితంగా సోలార్ ప్యానెళ్లు
- కేవలం 45 రోజుల్లోనే పనులు పూర్తి చేసిన అధికారులు
- ఢిల్లీలో అవార్డు అందుకున్న తిరుపతి జిల్లా కలెక్టర్




11లో



11లో

## భారత్ తో నాలుగు.. యుద్ధాలు చేశాం కానీ!

: పాక్ ప్రధాని షెహబాజ్

- కశ్మీర్ సమస్య తేలకుండా భారత్‌తో సత్సంబంధాలు అసాధ్యమన్న షెహబాజ్

## యునెస్కో తాత్కాలిక జాబితాలో ఏపీకి పెద్దపీట..

- తిరుమల కొండలు, విశాఖ ఎర్రమట్టి దిబ్బలకు గుర్తింపు



11లో


# సంపాదకీయం

## మావోయిస్టుల్లో మార్పు సాధ్యమేనా

ఆపరేషన్ కగార్.. మావోయిస్టులను కంగారెత్తిస్తున్నాయి. అందుకే కాల్పుల విరమణ పాటిద్దాం.. చర్చలకు సిద్ధం అని చెప్పడం సంచలనంగా మారింది.ఇకపై ప్రజాపోరాటాల్లో పాల్గొంటామన్న మావోలు. మావోయిస్టు పార్టీ తీసుకున్న సంచలన నిర్ణయం చుట్టూ పెద్ద కథే నడుస్తోంది. ఆయుధాలను వదిలి సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ పాటించాలని నిర్ణయించినట్లు ప్రకటించింది. మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో లేటెస్ట్ గా ఒక ప్రకటన రిలీజ్ అయింది. అభయ్ పేరుతో చలామణి అవుతున్న కిషన్ సోదరుడు మల్లోజుల వేణుగోపాల్ ఫోటోను తాజా స్టేట్ మెంట్లో ప్రింట్ చేశారు. అంతే కాదు ప్రజాభిప్రాయాలు పంచుకునేందుకు ఫేస్ బుక్, ఈ మెయిల్ ఐడీలను జత చేశారు. నిజానికి మావోయిస్టులు గతంలో ఎన్నడూ ఇలా చేసిన దాఖలాల్లేవు. కానీ ఇది నిజమే అంటున్నారు. నెల రోజుల తర్వాత బయటికొచ్చిన స్టేట్మెంట్. ఆగస్టు 15వ తేదీతో ఉన్న ఈ స్టేట్ మెంట్ నెల రోజుల తర్వాత అంటే సెప్టెంబర్ 16న రాత్రి వెలుగులోకి వచ్చింది. శాంతి చర్చకు సిద్ధమే అన్న సంకేతాలు పంపారు. ఈఏడాది మార్చి నుంచి మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వంతో శాంతిచర్చలకు నిజాయతీగా ప్రయత్నిస్తోందని, మే 10న పార్టీ ప్రధాన కార్యదర్శి స్వయంగా పార్టీ కేంద్ర కమిటీ ప్రతినిధి అభయ్ పేరుతో ప్రకటన విడుదల చేశారు. పార్టీ ఆయుధాలను వదులుకుంటున్నట్లు ప్రస్తావించారు. ప్రభుత్వానికి కాల్పుల విరమణ ప్రతిపాదించారు. అయితే కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా రియాక్ట్ కాలేదు. ఒకవైపు తుపాకులు చేతబట్టి ఇంకోవైపు చర్చలు అంటే ఎలా అని క్వశ్చన్ కూడా చేశారు. వీటికి తోడు 2024 జనవరి నుంచి బలగాలతో కూంబింగ్ ముమ్మరం చేయించి దొరికితే ఎన్ కౌంటర్ అన్నట్లుగా వ్యవహారం నడిపిస్తోంది. చాలా మంది ఎన్ కౌంటర్లలో హతమయ్యారు. ఇందులో పార్టీ అగ్రనేతల నుంచి కామన్ మావోయిస్టుల దాకా ఉన్నారు. మే 21న గుండెకోట్ సమీపంలో జరిగిన భీకర దాడిలో పార్టీ ప్రధానకార్యదర్శి బస్వరాజ్‌తో పాటు 28 మంది చనిపోయారు. ఆపరేషన్ కగార్‌ను స్పీడప్ చేసిన కేంద్రం. పైగా కేంద్రం ఆపరేషన్ కగార్ ను స్పీడప్ చేసింది. 2026 మార్చి నాటికి మావోయిస్టుల అంతమే పంతంగా ముందుకెళ్తోంది. మొన్నటికి మొన్న కర్రెగుట్టల్ని జల్లెడ పట్టి కథ ముగించారు. ఇంకా కూంబింగ్స్ పెద్ద ఎత్తున సాగుతున్నాయి. గ్రౌండ్ నుంచి హెలికాప్టర్ల ఇలా అన్ని చోట్లా గాలింపు పెరగడంతో మావోయిస్టులకు షెల్టర్ కరువైంది. దీంతో బస్వరాజ్ ఆలోచనలకు తగ్గట్లుగా శాంతిచర్చలను ముందుకు తీసుకెళ్లాలని తాము నిర్ణయించుకున్నామంటోంది మావోయిస్టు పార్టీ. ఆయుధాలు విదిలి జనజీవన స్రవంతిలో కలవాలన్న ప్రధాని సూచనతో తాము వెపన్స్ వదిలేయాలని డిసైడ్ చేసుకున్నామంటున్నారు. హోంమంత్రి లేదంటే ఆయన ప్రతినిధి ఎవర్ని నియమించినా చర్చలకు సిద్ధమంటున్నారు. అయితే తమ అభిప్రాయం చెప్పడానికి తమ ఇతర సహచరులు, అలాగే జైళ్లలో ఉన్న మావోయిస్టు నేతలను సంప్రదించి నిర్ణయం ప్రకటిస్తామని, ఇందుకోసం నెల రోజుల టైం ఇవ్వాలన్నారు. ఆ లోపు కూంబింగ్ వద్దు.. బలగాల కాల్పులు వద్దు అని కోరుకుంటున్నారు. చర్చల విషయంలో ప్రభుత్వంతో వీడియోకాల్ ద్వారానైనా తమ అభిప్రాయాలను పంచుకోవడానికి రెడీ అంటున్నారు. సో ఇప్పుడు అసలు గేమ్ షురూ కాబోతోంది. 2026 మార్చి నాటికి మావోయిస్టుల్ని నామరూపాల్లేకుండా చేయాలని, పూర్తిగా రెడ్ కారిడార్ అన్నదే లేకుండా చేయాలన్న లక్ష్యంతో కేంద్రం ఉంది. అయితే మావోయిస్టులను లొంగిపోయేలా చేయడం, లేదంటే ఎన్ కౌంటర్లలో హతమార్చడం ఈ రెండే టార్గెట్. మధ్యలో చర్చలకు తావు లేదని కేంద్రం అంటోంది. మరి రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందన్నది కీలకంగా మారింది. మావోయిస్టుల్లో ఇప్పుడు అగ్రనేతలంతా చాలా వరకు ఎన్ కౌంటర్ అయ్యారు. కొందరే మిగిలారు. అందులో చాలా మంది లొంగిపోవడానికి రెడీగా లేరు. చావో రేవో అంటున్నారు. అటు మరికొందరు కగార్ తో ఏ ఒక్కరు కూడా బతికే పరిస్థితి లేదంటున్నారు. అందుకే ఆయుధాలు వదిలి చర్చలకు ప్రయత్నిద్దామని చెప్పి ఇలా లేఖ రిలీజ్ చేశారా? అసలు ఈ లేఖ నిజమా కాదా అన్నది కూడా మరో డౌట్ గా మారింది. మరిప్పుడు గేమ్ ఎలా మారబోతోంది? జనంలోనే ఉండి పోరాటాలు చేస్తారా? కేంద్ర ప్రభుత్వం అస్సలు ఛాన్స్ ఇవ్వట్లేదు. ఈ మొత్తం ఎపిసోడ్ లో సామాన్యులకు ఇబ్బందులు వస్తున్నాయని, కోవర్టులని, మరొకటని సమస్యలు పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదు. దీంతో ఏ ప్రజల కోసమైతే అడవుల బాట పట్టారో ఇప్పుడు జనంలోనే ఉండి ప్రజాపోరాటాలు చేయాలన్న నిర్ణయానికి మావోలు వచ్చారా అన్న చర్చ జరుగుతోంది. ఒకవేళ మావోయిస్టులు నిజంగానే తుపాకులు వదిలి జనజీవన స్రవంతిలోకి వస్తే వెనుకబడిన ప్రాంతాల్లో శాంతి, అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందంటున్నారు. నిజానికి కేంద్రం ప్రభుత్వం మావోయిస్టులతో అసలు చర్చలే లేవంటోంది. అయితే లొంగిపోవడం, లేదంటే ఎన్ కౌంటర్ అవడం రెండే ఆప్షన్లు ఇచ్చింది. సో నెల రోజులు కాల్పుల విరమణ కొనసాగుతుందా లేదా అన్నది కూడా పెద్ద డౌటే. తెలంగాణ, ఏపీ, జార్ఖండ్, ఒడిశా, మహారాష్ట్ర ఇలా రెడ్ కారిడార్ ఏరియాల్లో అగ్రనేతలంతా ఒక్కొక్కరుగా వచ్చి డీజీపీలు, ఐజీలు ఇలా పోలీస్ ఆఫీసర్ల ముందు లొంగిపోతున్నారు. ఇటీవలే తెలంగాణలో డీజీపీ ముందు సుజాతక్క సరెండర్ అయ్యారు. మావోలకు బలగాలపై తిరగబడే పరిస్థితి ఉందా? సో కేంద్ర ప్రభుత్వం సిగ్నల్స్ ప్రకారం చూస్తే మావోయిస్టులు సాయుధ పోరాటాన్ని వదులుకోవడమే మార్గంగా కనిపిస్తోంది. బలగాలపై తిరగబడే పరిస్థితి అసలే లేదు. సామాజిక సమస్యలపై దృష్టి పెట్టి ప్రజా పోరాటాలే చేయడం మార్గం ఉంది. సో ఫైనల్ గా మావోయిస్టు ఉద్యమంలో బిగ్ ట్విస్ట్ వచ్చినట్లైంది. ఆపరేషన్ కగార్ ఎఫెక్ట్ తో కథ మారిపోతోంది. పెద్ద ఎత్తున సరెండర్లు జరుగుతున్నాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు 600 మంది వరకు మావోయిస్టులు అరెస్ట్ అవడం లేదంటే లొంగిపోవడం జరిగాయి. గత 16 నెలల్లో 1600 మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిశారు. సిపిఐ మావోయిస్ట్ పార్టీ సెంట్రల్ కమిటీ పూర్తి సరెండర్‌కు రెడీ అని ప్రకటించడం వెనుక పెద్ద కారణాలే ఉన్నాయి. ఈ ఏడాది 192 మంది ఎన్ కౌంటర్ అయ్యారు. గత 9 నెలల్లో 210 మంది, గత 15 నెలల్లో 400 మంది హతమయ్యారు. 2024 జనవరిలో ఆపరేషన్ కగార్ ప్రారంభమైన తర్వాత మావోయిస్టులు తీవ్ర ఒత్తిడిలో ఉన్నారు. ఎందుకంటే సైనిక బలగాలు డ్రోన్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, లక్ష మంది పారా-మిలిటరీ బలగాలతో హైటెక్ ఆపరేషన్లు చేస్తున్నాయి. దీంతో మావోయిస్టులు ఎక్కడా తలదాచుకోలేపోతున్నారు. వారి జాడను ఈజీగా పసిగట్టేస్తున్నాయి. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్‌లో 31 మంది హతం. 2025 మేలో ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్‌లో 31 మంది మావోయిస్టులు హతమయ్యారు. సో ఇప్పుడు కాల్పుల విరమణ, అలాగే చర్చలు అంటూ మావోలు ప్రతిపాదన పెట్టడం వెనుక భారీ వ్యూహమే ఉందంటున్నారు. ఒక నెల రోజులు ఆపరేషన్ కగార్ ఆగితే.. రీ గ్రూప్ అవ్వొచ్చని, బలపడేలా రిక్రూట్ చేసుకోవడం, అడవుల్లో కాకుండా జనంలో కలిసి తిరగడం ఇలాంటి నయా స్ట్రాటజీల కోసం వ్యవహారం నడుపుతున్నారా అన్నది కూడా డౌట్ ఫుల్ గా మారుతోంది. ప్రస్తుతం మావోయిస్టుల ప్రభావం 40 వేల చదరపు కిలోమీటర్ల నుంచి 18 జిల్లాలకు తగ్గింది. అగ్రనాయకత్వం ఎన్ కౌంటర్ అయింది. ఉమ్మడి ఏపీ ఉన్నప్పుడు మావోలతో చర్చలు జరిగాయి.

## విద్యుత్తు శాఖలో ట్రాన్స్‌ఫార్మర్‌లకు రెక్కలు

కాకినాడ, సెప్టెంబర్ 21(భారత శక్తి):
అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇటీవల కాలంలో విద్యుత్తు శాఖలో ట్రాన్స్‌ఫార్మర్‌లకు రెక్కలొస్తున్నాయి.. అల్లవరం మండలం టిడ్కో భవన సముదాయంలో ఏకంగా 7 ట్రాన్స్‌పార్మర్లు మాయం అయ్యి విచారణ జరుగుతున్న సమయంలోనే మరికొన్ని చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు మిస్ అవ్వడం సంచలనంగా మారింది.అంబేద్కర్ కోనసీమ జిల్లా అనగానే ఇటీవల కాలంలో ఆక్వాసాగు విపరీతంగా పెరిగింది.. ముఖ్యంగా తీరగ్రామాల్లో అయితే ఈ సాగు వైపు అనేక మంది రైతులు మళ్లుతున్నారు..ఆక్వాసాగుకు ఖచ్చితంగా ఏరియేటర్లు అవసరం కాగా వాటిని తిప్పేందుకు, ఇతర నీటి అవసరాలకు విద్యుత్తు వినియోగం తప్పని సరి అయ్యింది.. దీంతో విద్యుత్తు శాఖ అధికారులకు ఈ పరిస్థితి వరంగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే ఆక్వా చెరువుల నిర్వహణకు ప్రభుత్వం రాయితీపై విద్యుత్తును అందిస్తుండగా అనధికార ఆక్వాసాగుకు నిభందనలు అడ్డంకిగా మారడంతో దొడ్డిదారిన కనెక్షన్లు పొంది ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. ఈక్రమంలోనే ఆవాస ప్రాంతాల వద్దనున్న ట్రాన్స్‌ఫార్మర్లను సైతం మాయం చేసి గుట్టుచప్పుడు కాకుండా ఆక్వా చెరువుల వద్ద లక్షల రూపాయలు తీసుకుని అడ్డగోలుగా ఏర్పాటు చేస్తున్నారని ట్రాన్స్‌ఫార్మర్లు మాయం అయిన కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇటీవల కాలంలో విద్యుత్తు శాఖలో ట్రాన్స్‌ఫార్మర్‌లకు రెక్కలొచ్చి మాయం అవుతున్నాయని ఎవ్వరిని కదిపినా ఎటకారంగా మాట్లాడుతున్నారు..మరి ఏమయ్యుంటాయి..? అని ప్రశ్నిస్తే కంచే చేను మేస్తొందేమో అని సమాధానం చెబుతున్నారు.. ఇలా విద్యుత్తు శాఖల్ మాత్రం అవినీతి అల్లవరం మండలం టిడ్కో భవన సముదాయంలో ఏకంగా 7 ట్రాన్స్‌పార్మర్లు మాయం అయ్యి విచారణ జరుగుతున్న క్రమంలోనే అమలాపురం పట్టణానికి ఆనుకుని ఉన్న అబ్బిరెడ్డి కాలనీలో ట్రాన్స్‌కో సబ్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న కాలనీలో 40 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ మాయం అవ్వడం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.సుమారు 6 నెలలు పాటు ఇక్కడ ట్రాన్స్‌ఫార్మర్ మాయం అవ్వగా ఇటీవలే స్థానికంగా ఉన్న జనసేన వార్డు మెంబర్ చందాల సతీష్ కు అనుమానం రావడంతో స్థానిక లైన్‌మేన్ పి.శ్రీనివాసరావును ఆరా తీయగా నీళ్లు నమిలాడని, ఆతరువాత తేరుకుని ఏఈ సుగుణ తీసి వేరే చోట వేయమంటే వేశామని చెప్పుకొచ్చాడని ఆయన తెలిపాడు. ఇదే తరహాలో పలు చోట్ల గుట్టు చప్పుడు కాకుండా తీసివేసి



వేరేచోటుకు తరలించినట్లు ట్రాన్స్ కో సిబ్బందిపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..ఇటీవల కాలంలో ట్రాన్స్‌ఫార్మర్ల కొరత తీవ్రంగా ఉండడంతో ఆవాస ప్రాంతాలనుంచి ఆక్వాచెరువుల వద్దకు గుట్టుచప్పుడు కాకుండా మార్చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వీటిని ఆక్వా అవసరాలకు తాత్కాలికంగా తరలించుకుపోతున్నారని, ఈ చర్యల వల్ల విద్యుత్తుశాఖ అధికారులకు, సిబ్బందికి లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే అల్లవరం మండలం బోడసకుర్రు టిడ్కో భవన సముదాయంలో ఏకంగా ఏడు 5 స్టార్ రేటింగ్ కలిగిన ట్రాన్స్‌ఫార్మర్లను గుట్టు చప్పుడు కాకుండా తరలించుకుపోయి వాటి స్థానంలో కాలం చెల్లిన ట్రాన్స్‌ఫార్మర్లను పెట్టారని, దీనిపై అధికారుల విచారణ ఇప్పటికీ నిగ్గు తేలడం లేదు.సరిగ్గా అబ్బిరెడ్డివారి కాలనీలో 40 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ కూడా పక్కాగా ఆక్వా చెరువుల వద్దకే తరలించుకుపోయారని, ఈ విషయం బట్టబయలవ్వడం వల్లనే కొత్త కథలకు తెరలేపుతున్నారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. అయితే విద్యుత్తుశాఖ అధికారులు మాత్రం వేరే చోట లో వోల్టేజీ సమస్యలున్న చోట ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేశామని చెప్పుకొస్తుండగా అవి ఎక్కడ ఏర్పాటు చేశారో తెలపాలని అడుగుతుంటే మాత్రం నీళ్లు నములుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. త్వరగా విచారణ చేసి ట్రాన్స్‌ఫార్లర్లు తిరిగి ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## జగన్ చుట్టూ చక్రబంధం

విజయవాడ, సెప్టెంబర్ 21(భారత శక్తి):
వైసీపీ చీఫ్ వైఎస్ జగన్ చుట్టూ చక్రబంధం బిగుసుకుంటుందా? అంటే అవుననే అంటున్నారు. అనేక విషయాలు జగన్ కు రానున్న కాలంలో కష్టాలు తప్పేట్లు లేదని సంకేతాలు కనిపిస్తున్నాయి. జగన్ పై కేంద్ర ప్రభుత్వం వైఖరి మారినట్లు కనపడుతుందంటున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి కొంత కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు వేగంగా అడుగులు వేయడం చూస్తుంటే జగన్ కు కష్టాలు చుట్టుముడుతున్నట్లే కనిపిస్తుంది. ఎందుకంటే గత వారం రోజుల నుంచి జరుగుతున్న ఘటనలు ఇందుకు కారణమని వైసీపీలోని చాలా మంది నేతలు భావిస్తున్నారు. జగన్ చుట్టూ చక్రబంధం వేస్తున్నట్లే కనిపిస్తుంని పార్టీకి చెందిన సీనియర్ నేత ఒకరు చేసిన వ్యాఖ్యలను బట్టి అర్థమవుతుంది. చంద్రబాబు నాయుడు పక్కా పొలిటికల్ లీడర్. తాను జగన్ పై ఏదో కేసులు పెట్టి జైలుకు పంపితే అది సానుభూతిగా మారి జగన్ కు వరంగా మారుతుంది. రాజకీయంగా నష్టం జరిగేది టీడీపీకే. అందుకే ఈసారి ఆ బాధ్యతను కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలపైన పెట్టినట్లు కనిపిస్తుంది. దానివల్ల సానుభూతి గ్రాఫ్ చాలా వరకూ తగ్గించే వీలుందన్నది చంద్రబాబు అంచనా. గతంలో తనను 52 రోజుల పాటు జైలులో వేయడంతోనే ఈసారి టీడీపీకి అంత గా ప్రజలు పట్టం కట్టారు. అదే పద్ధతిలో తాను వెళితే.. అదే సానుభూతి జగన్ కు చేరుతుందని అంచనా వేసిన పెద్దాయన ఇప్పటి వరకూ ఎలాంటి కేసుల విషయంలో దూకుడు ప్రదర్శించలేదు. తన పార్టీ నేతలు, కార్యకర్తలు ఈవిషయంలో అసంతృప్తిగా ఉన్నప్పటికీ చంద్రబాబు దూరాలోచనతో దానిని పట్టించుకోనట్లు వదిలేస్తున్నారు. ఇక తాజాగా వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తిరిగి దర్యాప్తు



చేయడానికి తాము సిద్ధమని సీబీఐ సుప్రీంకోర్టుకు చెప్పడాన్ని కూడా కొందరు ఉదహరిస్తున్నారు. 2019లో వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగితే అందులో ఎవరి ప్రమేయం ఉందన్నది ఇంత వరకూ తేలలేదు. సీబీఐ ఒక దశలో తాము దర్యాప్తు పూర్తి చేశామని చెప్పేసింది. కానీ చివరకు సీబీఐ తాము విచారణ చేపట్టడానికి సిద్ధమని చెప్పడం బట్టి చూస్తుంటే జగన్ కు కొన్ని చిక్కులు తప్పేలా లేవని అంటున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారుల సోదాలు నిర్వహించడాన్ని బట్టి చూస్తే కేంద్ర దర్యాప్తు సంస్థలే జగన్ చుట్టు ఉచ్చు బిగుస్తున్నట్లు తెలిసింది. ఇన్నాళ్లూ హస్తినతో మంచి సంబంధ బాంధవ్యాలు మెయిన్ టెయిన్ చేసిన జగన్ కు ఈసారి మాత్రం ఆసరా దొరికే అవకాశం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. మరి ఈ చక్రబంధం నుంచి జగన్ ఎలా తప్పించుకుంటారో చూడాలి.

## బ్లాక్‌ను వైట్‌గా మనీ లిక్కర్ కేసులో విస్తుపోయే నిజాలు

విజయవాడ, సెప్టెంబర్ 21(భారత శక్తి):
ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. స్కామ్‌లో బ్లాక్ మనీని వైట్‌గా మార్చడం, విదేశాలకు తరలించారనే ఆరోపణలు ఉన్నాయి. అక్కడి నుంచి వివిధ సూట్‌కేసు కంపనీల్లో పెట్టుబడులు పెట్టారనే అనుమానాలు ఉన్నాయి. వాటిని నిగ్గుతేల్చే పనిలో పడింది ఈడీ. అందుకే ఈ ఉదయం నుంచి దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. ఈ స్కామ్‌లో ప్రమేయం ఉందని ఆరోపణలు ఎదుర్కొంటున్న మనీలాండరింగ్ మధ్యవర్తులపై ఫోకస్ పెట్టింది. అందుకే గురువారం ఉదయం నుంచి హైదరాబాద్, ఢిల్లీ, తమిళనాడు, కర్ణాటకతో సహా దేశవ్యాప్తంగా ఉన్న అనుమానితుల ఇళ్లు ఆఫీసులపై సోదాలు నిర్వహించింది. ఇరవైకి పైగా ప్రాంతాల్లో ఏక కాలంలో ఈ సోదాలు కొనసాగుతున్నాయి. ఒక్క



హైదరాబాద్‌లోనే దాదాపు 8 ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది. ముందు ఈ స్కామ్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఆ సిట్ చేసిన దర్యాప్తు, నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ జోక్యం చేసుకుంది. ఇందులో మనీలాండరింగ్ ఆరోపణలు ఉండి, భారీగా నిధులు దారి మళ్లించారనే అనుమానాలు వ్యక్తం చేయడంలో కేస్‌ను టేకప్ చేసింది. బినామీ సంస్థలు, షెల్ కంపెనీలు హవాలా ప్రక్రియ ద్వారా దాదాపు ?3,500 కోట్లు మళ్లించారనే ఆరోపణలు ఉన్నాయి. అందుకే ఇందులో కీలక పాత్ర ఉన్న వారిపై ఈడీ దృష్టి పెట్టింది. వారే లక్ష్యంగా సోదాలు చేస్తోంది. ఈ స్కామ్‌తో సంబంధం ఉన్న డిస్టిలరీల నుంచి కూడా ఇప్పటికే ఇఆ వాంగ్మూలాలు తీసుకుంది. జైలులో ఉన్న ప్రధాన నిందితుడు రాజ్ కాసిరెడ్డి వాంగ్మూలం కూడా రికార్డు చేసింది. వాటి ఆధారంగానే ప్రస్తుతం ఈ సోదాలు జరుగుతున్నట్టు సమాచారం. 2019-2024 మధ్య ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి సరఫరా ఆర్డర్‌లను పొందడానికి 16 మద్యం కంపెనీలు 1,677 కోట్ల రూపాయల లంచం ఇచ్చాయని ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ కేసు నమోదు చేసింది. దీనికి బదులుగా ఆయా కంపెనీలు 10,835 కోట్ల విలువైన కాంట్రాక్టులు పొందినట్లు పేర్కొంది. జగన్ ప్రభుత్వ హయాంలో ంఖూ౯అఆ 23 వేల కోట్ల రూపాయల విలువైన సరఫరా ఆర్డర్‌లను జారీ చేసిందని, వాటిలో 90% కంటే ఎక్కువ 111 రిజిస్టర్డ్ మద్యం కంపెనీలలో కేవలం 40 కంపెనీలకు మాత్రమే వెళ్ళాయని ాఇ తెలిపింది.3,500 కోట్లకుపైగా లంచాలు బినామీ సంస్థలు, షెల్ కంపెనీలు, హవాలా ఆపరేటర్ల ద్వారా మళ్లించినట్టు అనుమానిస్తోంది. సిట్ దర్యాప్తులో వెలుగు చూసిన అంశాల ఆధారంగానే ఇఆ మనీలాండరింగ్ నిరోధక చట్టాన్ని ప్రయోగించింది. నిందితులకు, ఆయా సంస్థలు సమన్లు ??జారీ చేసింది. ఇప్పుడు సోదాలు చేస్తోంది.

## గ్రామాల్లో మ్యాజిక్ డ్రెయిన్స్... గేమ్ చేంజర్ కానున్నాయా?

ఏలూరు, సెప్టెంబర్ 21(భారత శక్తి):
ఏపీ ప్రభుత్వం మరో వినూత్న ఆలోచన చేసింది. ఇకనుంచి గ్రామాలతో పాటు పట్టణాల్లో మురుగునీటి సమస్య లేకుండా చూడాలని చూస్తోంది. ప్రధానంగా పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉండడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. రోగాలు ప్రబలుతున్నాయి. ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతోంది. అదే సమయంలో ప్రభుత్వంపై కూడా ఆర్థిక భారం పడుతోంది. అన్ని సమస్యలకు మురుగు నీరే కారణమని గుర్తించింది ప్రభుత్వం. దానికి శాశ్వత పరిష్కారం చూపించాలని వినూత్న ఆలోచన చేసింది. ఈ క్రమంలోనే మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. ఇంట్లో నుంచి వచ్చే మురుగునీరు వెంటనే భూమిలోకి ఇంకెలా ఈ మ్యూజిక్ డ్రైన్లు నిర్మిస్తున్నారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామలోని సోమవరం లో నిర్మించారు కూడా. గుంటూరు జిల్లా తెనాలి మండలంలో సైతం వీటి నిర్మాణం చేపడుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మంచి ఫలితం ఇవ్వడంతో ఇప్పుడు గుంటూరులో కూడా నిర్మిస్తున్నారు. క్రమేపి రాష్ట్రవ్యాప్తంగా వీటిని నిర్మాణాన్ని విస్తరించనున్నారు.ఏపీ డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ ఉన్నారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా కూడా ఉన్నారు. ఈ తరుణంలో వివిధ రాష్ట్రాల్లో గ్రామీణాభివృద్ధిలో తనకంటూ ఒక ముద్ర చూపించిన ఐఎఎస్ అధికారి కృష్ణ తేజను గుర్తించారు. కేంద్ర ప్రభుత్వానికి విన్నవించి కృష్ణ తేజను ఏపీకి రప్పించారు. ప్రస్తుతం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ గా ఉన్నారు కృష్ణ తేజ. అందుకే ఆ శాఖలో వినూత్న అంశాలను తెరపైకి తెస్తున్నారు. ఈ తరుణంలోనే మ్యాజిక్ డ్రైన్లు ఆలోచన చేశారు. గుంటూరు జిల్లా తెనాలి మండలం కొలకలూరు లో గత సంవత్సరం భారీ వర్షాలు కురిసాయి. దీంతో వీధుల్లో మురుగునీరు నిల్వ ఉండిపోయింది. దోమలు అధికమై విష జ్వరాలు, నీరు కలుషితమై డయేరియా సోకింది. వీధుల్లో నిర్మించిన సిమెంట్ రోడ్ల పక్కన మురుగునీరు వెళ్లేందుకు కాలువలు నిర్మించలేదు. అయితే ఈ పరిస్థితిని గుర్తించిన పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కొలకలూరు లో మ్యాజిక్ డ్రైన్లు నిర్మాణం చేపట్టే పనిలో ఉంది. అయితే పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ పల్లెలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టారు. అయితే ఇప్పటికే పట్టణాల్లో మ్యాజిక్ డ్రైన్లు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పుడు గ్రామాల్లో సైతం వీటిని నిర్మిస్తుండడం విశేషం. అయితే పవన్ కళ్యాణ్ సూచనతో పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ ఈ డ్రైన్ల నిర్మాణానికి సంకల్పించడం విశేషం.

మురుగు నీటి కోసం..

సాధారణంగా ఇళ్లల్లో నుంచి వాడుకనీరు, వ్యర్థాల నీటిని బయటకు విడిచిపెడతారు. కాలువలు ఉంటే పర్వాలేదు. లేకుంటే ఇంటి సమీపంలో ఖాళీ ప్రదేశంలో మురుగునీరు నిల్వ ఉండిపోతుంది. అందుకే ఇళ్లల్లో నుంచి వచ్చే వ్యర్థపు నీరు నేరుగా భూమిలో ఇంకెలా మ్యాజిక్ డ్రైన్ నిర్మిస్తారన్నమాట. సిమెంట్ రోడ్డు పక్కన, సమాంతరంగా మురుగు కాలువల స్థానంలో మూడు కిలోమీటర్ల మేర డ్రైన్ నిర్మిస్తారు. ఇళ్లల్లో నుంచి ఈ డ్రైన్ లోకి చేరిన నీరు అక్కడ నుంచి మరోచోటకు పారకుండా ఉండేందుకుగాను ఒకటిన్నర మీటర్ల లోతు ఉండేలా.. రోడ్డుకు పక్కనున్న ప్రదేశంలో ఈ డ్రైన్ నిర్మాణం చేపడతారు. ప్రతి 50 మీటర్లకు ఒక ఇంకుడు గుంత తవ్వుతారు. అందులో కంకర రాళు నింపి.. పైన చిప్స్ అమర్చుతారు. దీంతో మురికి నీరు ఇంకుడు గుంతలో చేరిన తరువాత వడపోతకు గురై.. భూమిలో ఇంకుతుంది. తద్వారా భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని అంచనాలు ఇస్తున్నారు. సాధారణంగా ఏర్పాటు చేసి కాంక్రీట్ ఛానల్ డ్రైనేజీ వ్యవస్థతో పోల్చితే.. మ్యాజిక్ డ్రైన్ల ద్వారా ఇళ్లల్లో నుంచి వచ్చే మురుగునీరు నేరుగా భూమిలోకి ఇంకుతుంది. వాటితో పోల్చుకుంటే ఖర్చు కూడా తక్కువే.

మ్యాజిక్ డ్రైన్ల వ్యవస్థ ఎలా పనిచేస్తుంది?

సాధారణంగా మన ఇళ్లలోంచి వచ్చే మురుగునీరు రోడ్డు పక్కన ఉండే డ్రైనేజీ కాలువలలోకి వెళ్లి అక్కడే నిలిచిపోయి దోమలకు నిలయంగా మారుతుంది. దీనివల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. కానీ మ్యాజిక్ డ్రైన్ల వ్యవస్థలో ఇలాంటి సమస్య ఉండదు. నిర్మాణం: సిమెంట్ రోడ్డుకు పక్కన ఒక మీటరు లోతు, ఒక మీటరు వెడల్పుతో గొయ్యి తవ్వి, అందులో కంకర రాళ్లు మరియు ఇసుక నింపుతారు. దీనిపై ఒక ఫిల్టర్ పొరను ఏర్పాటు చేస్తారు. నీటి నిర్వహణ: ఇళ్ల నుంచి వచ్చే మురుగునీరు ఈ డ్రైన్లలోకి చేరుతుంది. ఈ డ్రైన్లోని కంకర మరియు ఇసుక పొరల గుండా నీరు వడపోతకు గురై స్వచ్ఛమైన నీరుగా మారి భూమిలోకి ఇంకిపోతుంది. ×మ్యాజిక్ డ్రైన్స్ వల్ల ప్రయోజనాలు×మురుగునీరు నిల్వ ఉండదు: నీరు నేరుగా భూమిలోకి ఇంకిపోవడంతో దోమలు, ఈగలు పెరగవు. భూగర్భ జలాల పెంపు: ఇది మురుగునీటిని రీసైకిల్ చేసి భూమిలోకి పంపడం వల్ల భూగర్భ జలాల మట్టం పెరుగుతుంది. ఆరోగ్యం మెరుగుపడుతుంది: పారిశుధ్యం మెరుగుపడడం వల్ల విషజ్వరాలు, డయేరియా వంటి వ్యాధులు తగ్గుతాయి. తక్కువ ఖర్చు: సాధారణ కాంక్రీట్ డ్రైనేజీలతో పోలిస్తే, ఈ మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణానికి ఖర్చు తక్కువ. ఈ ప్రాజెక్ట్ ఏపీలోని గ్రామాలు, పట్టణాలకు గేమ్ చేంజర్ అవుతుందని చెప్పవచ్చు. ఎందుకంటే..గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి: పల్లెల్లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం ఒక పెద్ద సమస్య. ఈ మ్యాజిక్ డ్రైన్ల ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది .ప్రభుత్వానికి ఆర్థిక ప్రయోజనం: ఈ వ్యవస్థ తక్కువ ఖర్చుతో కూడుకున్నది కావడంతో ప్రభుత్వంపై ఆర్థిక భారం తగ్గుతుంది. మురుగునీటి సమస్య వల్ల వచ్చే రోగాల భారం తగ్గుతుంది, ఫలితంగా ప్రజారోగ్యం మెరుగుపడుతుంది. ఈ వ్యవస్థ ద్వారా నీరు వృధా కాకుండా భూమిలోకి ఇంకి భూగర్భ జలాలు పెరుగుతాయి. ఇది పర్యావరణానికి చాలా మంచిది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పల్లెలతో పాటు పట్టణాల్లో మ్యాజిక్ డ్రైన్లు అందుబాటులోకి తేవాలని చూస్తోంది ప్రభుత్వం.

భారత శక్తి

సోమవారం, 22 సెప్టెంబర్ 2025

## నాలుగు మంచి మాటలే... లెక్క

విశాఖపట్టణం, సెప్టెంబర్ 21(భారత శక్తి):
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతం కంటే భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే చంద్రబాబుకు తెలిసి వచ్చింది. జాతీయ స్థాయిలో బీజేపీ బలంగా ఉందని భావించిన చంద్రబాబు ఆ పార్టీకి దూరమయ్యే ఆలోచనలు ఇకపై చేయకపోవచ్చు. ఇప్పటికే కూటమిలో నాలుగో సారి ఉండటంతో ఈసారి మాత్రం బీజేపీ నాయకత్వం పై చాల ఎక్కువ ప్రేమను ఒలకబోస్తున్నారేమిటో అన్నది తెలుగుదేశం పార్టీ నేతల నుంచి వినిపిస్తున్న టాక్. ఎందుకంటే.. చంద్రబాబు నాయుడు గతంలో ఎన్నడూ ఇలా ప్రశంసలు కానీ, పొగడ్తలు కానీ చేయలేదు. కాకపోగా.. తనకంటే దేశంలో సీనియర్ రాజకీయ నేత ఎవరున్నారంటూ ప్రశ్నించిన సందర్భాలు.. సమావేశాల్లో అన్న వ్యాఖ్యలు ఇప్పుడు అస్సలు వినపడటం లేదు. గతంలో అనేక సార్లు బీజేపీతో పొత్తు పెట్టుకోవడం, ఆ తర్వాత విడిపోవడం వెంటవెటనే జరిగేది. కానీ ఈసారి అలా కాదు.. వీలుంటే మోదీ మీద నాలుగు మంచి మాటలు.. పార్టీపై కాసిని ప్రశంసలు కురిపిస్తున్నారు. దానికి ప్రధాన కారణం బీజేపీతో పెట్టుకుంటే తాము 2019 ఎన్నికలలో ఏమయ్యామో అర్థమయిందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. ఒకప్పుడు చంద్రబాబు నాయుడు ఢిల్లీలో చక్రం తిప్పేవారు. నాడు వాజ్ పేయి హయాం నుంచి మొదలు పెడితే చాలా సార్లు ఆయన మాట హస్తినలో వేదంగా మారింది. కానీ ఈసారి కేంద్ర ప్రభుత్వానికి తెలుగుదేశం పార్టీ మద్దతు అవసరమయినా సరే కనీసం హస్తిన లో వేలు పెట్టేందుకు ఆయన ప్రయత్నం చేయడం లేదు. వీలుంటే తమ రాష్ట్రానికి కాసింత సాయం చేయమని అడుగుతున్నారే కానీ, ఎలాంటి బెదిరింపులు.. హెచ్చరికలు ఇప్పుడు చంద్రబాబులో కనిపించడం లేదు. . ఎందుకంటే తాను బీజేపీని వదులుకుంటే వెంటనే జగన్ కు ఆ పార్టీ మరింత దగ్గరవుతుంది. దానివల్ల రాజకీయంగా తాము నష్టపోతామని చంద్రబాబు భావించడం వల్లనేనన్నది రాజకీయ విశ్లేషకులు చెబుతున్న మాటలు. అందుకే మోదీ వద్ద బెదిరింపులు.. హెచ్చరికలు పనిచేయవని, కేవలం బతిమాలి.. మెచ్చుకోలు మాటలు చెప్పి రాష్ట్రానికి అవసరమైన మూటలు తెచ్చుకోవడమే మంచిదని చంద్రబాబు నాయుడుకు నాలుగో సారి కాని అర్థం కాలేదని పార్టీకి చెందిన సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారు

# హెచ్1బీ వీసాలకు లక్ష డాలర్లా

హైదరాబాద్, సెప్టెంబర్ 21(భారత శక్తి):
అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబ్ పేల్చారు.. ఊ1ః వీసా ఫీజు ఏకంగా లక్ష డాలర్లకు పెంచేశారు. ఔను.. లక్ష డాలర్లు.. మన కరెన్సీలో దాదాపు 90 లక్షల రూపాయలు కడితేనే ఊ1ః ఇస్తారట..! అలాగే.. ఊ1ఃపై వచ్చేవారికి ఏటా కనీసం లక్ష డాలర్ల జీతం ఉండాలనే నిబంధన పెట్టారు. టెక్ కంపెనీలకు ఇది పిడుగు లాంటి వార్తే..! ఇంకా క్లారిటీగా చెప్పాలంటే మన భారత్‌కు అమెరికా డోర్స్ క్లోజ్ చేసే ప్రయత్నం చేశారు ట్రంప్.. ఓ పక్క ట్రేడ్ డీల్ రచ్చ కొనసాగుతుండగానే ఊ1ఃపై నిర్ణయం తీసుకోవడం పెను సంచలనంగా మారింది.హైలీ స్కిల్డ్ అయితేనే అమెరికాలో చోటు అన్నట్టుగా పాలసీ మార్చి ఇప్పుడు మన టెక్కీలపై దెబ్బకొట్టారు ట్రంప్. భారత్‌తోపాటు చైనాపై ఇప్పుడు ఈ వీసాల ప్రభావం దారుణంగా ఉండబోతోంది. అమెరికన్లను నియమించుకోండి.. అమెరికా ఫస్ట్ అంటూ ఒకటికి పదిసార్లు చెప్తున్న ట్రంప్.. ఊ1ః ఫీజు లక్ష డాలర్లకు పెంచడం ద్వారా తన ఉద్దేశం ఏంటో క్లియర్‌గానే బయటపెట్టేశారు. తాజాగా హెచ్?1బీ వీసాలకు ఏటా లక్ష డాలర్ల (సుమారు 84 లక్షల రూపాయలు) అదనపు ఫీజు చెల్లించాలన్న ఉత్తర్వులపై సంతకం చేశారు. ఇప్పుడు ఈ మార్పు ద్వారా కంపెనీలు ప్రతి వీసాకు భారీ ఆర్థిక భారాన్ని భరించాల్సి వస్తుంది. ఈ వీసా కూడా మూడు నుంచి ఆరు సంవత్సరాల వరకు మాత్రమే చెల్లుబాటవుతాయి. ఈ చర్య ద్వారా, ట్రంప్ ప్రభుత్వం విదేశీయుల రాకకు చెక్ పెట్టాలని చూస్తోంది. వాణిజ్య మంత్రి హ్వావర్డ్ లట్నిక్ మాట్లాడుతూ, ‘ఇది అమెరికన్ యువతకు శిక్షణ అవకాశాలను పెంచుతుంది, విదేశీయులను తక్కువ జీతాలకు బదలాయించకుండా చూస్తుంది‘ అని చెప్పారు.కొత్త హెచ్?1బీ వీసా నిబంధన భారత ఐటీ నిపుణులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. గతేడాది (2024) హెచ్?1బీ వీసాలలో 71% భారతీయులకే లభించాయి. చైనా 11.7%తో రెండో స్థానంలో ఉండగా, ఈ వీసాలు ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ డెవలపర్లు, ఇంజనీర్లు, హెల్త్‌కేర్ నిపుణులకు ఉపయోగపడతాయి. భారతీయ ఐటీ దిగ్గజాలు ఇన్ఫోసిస్, విప్రో, కాగ్నిజెంట్ వంటి సంస్థలు ఈ వీసాలపై ఎక్కువగా ఆధారపడతాయి. ఈ ఫీజు పెరుగుదల వల్ల వాటి షేర్లు 2 నుంచి 5% వరకు పడిపోయాయి. 2025 మొదటి అర్థవార్షికంలోనే అమెజాన్ 12 వేలకుపైగా, మైక్రోసాఫ్ట్, మెటా ప్రతి ఒక్కటి 5 వేలకుపైగా వీసాలు పొందాయి. కానీ ఇకపై ఈ సంఖ్య గణనీయంగా తగ్గుతుంది. భారతీయ విద్యార్థులు, యూఎస్ విశ్వవిద్యాలయాల నుంచి గ్రాడ్యుయేట్లు కూడా ఈ వీసాల ద్వారా ఉద్యోగాలు పొందుతారు, కానీ ఈ ఫీజు వల్ల వారి అవకాశాలు పరిమితమవుతాయి. ఇది భారతీయ ఐటీ ఎగుమతులు, రెమిటెన్స్‌లపై కూడా ప్రతికూల ప్రభావం చూపవచ్చు.ట్రంప్ ప్రభుత్వం ఈ చర్యను ‘అమెరికా ఫస్ట్‘ విధానంలో భాగంగా చూస్తోంది. వారి వాదన ప్రకారం, హెచ్?1బీ కార్యక్రమం విదేశీయులను తక్కువ జీతాలకు (సుమారు 60,000 డాలర్లు) నియమించడం ద్వారా



అమెరికన్ కార్మికులను(లక్ష డాలర్లు పైగా) దెబ్బతీస్తోంది. లేబర్ డిపార్ట్‌మెంట్‌కు ప్రవర్తనా నియమాలను సవరించమని ఆదేశించడం ద్వారా, వీసా కార్మికుల జీతాలను పెంచి, స్థానికులకు పోటీని తగ్గించాలని లక్ష్యం. ఇది 65,000 మాములు + 20,000 అధునాతన డిగ్రీలు వీసాల సంఖ్యను మరింత తగ్గించవచ్చు. ఎందుకంటే లాటరీ విధానం ఇప్పటికే 20% మాత్రమే ఆమోదాన్ని ఇస్తోంది. ట్రంప్ మాట్లాడుతూ, ‘మనకు అత్యుత్తమ ప్రతిభలు కావాలి, కానీ అమెరికన్ యువతను మొదట ప్రోత్సహించాలి‘ అని స్పష్టం చేశారు. ఇది టెక్ రంగంలో ఉద్యోగాలను స్థానికులకు మళ్లించేందుకు ఉద్దేశించబడింది. ఈ విధానానికి టెక్ దిగ్గజాలు, ఎలాన్ మస్క్ వంటి నిపుణులు వ్యతిరేకిస్తున్నారు, ఎందుకంటే ఇది అమెరికా పోటీతత్వాన్ని దెబ్బతీస్తుందని వాదిస్తున్నారు. ఇమిగ్రేషన్ కౌన్సిల్ పాలసీ డైరెక్టర్ ఆరన్ రైఖ్లిన్?మెల్నిక్, ‘కాంగ్రెస్ అనుమతి లేకుండా ఇటువంటి ఫీజులు చట్టవిరుద్ధం‘ అని హెచ్చరించారు. ఇప్పటికే ‘గోల్డ్ కార్డ్‘ ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టారు, ఇది 10 లక్షల డాలర్లు చెల్లించగల విదేశీయులకు వేగవంతమైన వీసాలు ఇస్తుంది, కానీ ఇది సామాన్య ఐటీ నిపునులకు కష్టమైంది ఈ మార్పు ఐటీ రంగంలో ఉద్యోగాలు 20?30% తగ్గించవచ్చు. భారతీయులు కెనడా, యూరప్ వంటి దేశాల వైపు మళ్లవచ్చు. మొత్తంగా, ఇది ట్రంప్ ఇమిగ్రేషన్ క్రాక్‌డౌన్‌లో మరో మైలురాయి. కానీ దీర్ఘకాలికంగా అమెరికా ఆర్థిక వృద్ధికి అడ్డంకిగా మారవచ్చు.

==================

# ఐఫోన్ 17 కోసం బారులు

బెంగళూరు, సెప్టెంబర్ 21(భారత శక్తి):
ఆపిల్ ఐఫోన్ 17 సిరీస్ ఇండియాలో అధికారికంగా అందుబాటులోకి వచ్చింది. సెప్టెంబర్ 19, 2025న ముంబై బంద్రా?కుర్లా కాంప్లెక్స్ యాపిల్ స్టోర్ వద్ద అందుబాటులోకి వచ్చింది. అయితే ఫోన్ కోసం రాత్రి నుంచి లైన్లు పడుకున్న ఫ్యాన్స్ మధ్య ఉత్తేజం ఆకస్మిక కొట్టుకోవడాలుగా మారింది. సెక్యూరిటీ సిబ్బంది జోక్యం చేసుకోవలసి వచ్చింది. ఈ షాకింగ్ ఘటనలు సోషల్ మీడియాలో వీడియోల రూపంలో వైరల్ అవుతున్నాయి. ఇండియన్ ఐఫోన్ మార్కెట్ ప్రీమియం డిమాండ్‌ను మరింత హైలైట్ చేస్తున్నాయి.ఆపిల్ సెప్టెంబర్ 9న ప్రకటించిన ఐఫోన్ 17 సిరీస్‌లో ఐఫోన్ 17,ఐఫోన్17 ప్రో, ఐఫోన్ 17 ప్రో ఓజీలీ, కొత్త ఐఫోన్ ంతితీ మోడల్స్ ఉన్నాయి. ఇండియాలో ధరలు రూ.82,900 నుంచి రూ.2,29,900 వరకు ఉన్నాయి, ఇది మునుపటి మోడల్స్‌తో సమానంగా ఉంది. కీ ఫీచర్లలో అధునాతన ఏఐ ఇంటిగ్రేషన్, మెరుగైన కెమెరాలు, లాంగ్?లాస్టింగ్ బ్యాటరీలు, కాస్మిక్ ఆరెంజ్ వంటి కొత్త కలర్ ఆప్షన్లు ఉన్నాయి. ఇండియాలో ప్రీ?ఆర్డర్లు రికార్డ్ స్థాయిలో జరిగాయి, ముఖ్యంగా ప్రోట మోడల్స్ కొత్త కలర్‌లు త్వరగా స్టాక్ అవుట్ అయ్యాయి. ఈ లాంచ్ ఇండియాలో ఆపిల్‌కు మరో మైలురాయి. ఢిల్లీ సాకెట్, ముంబై బీకేసీ, బెంగళూరు స్టోర్ల వద్ద రాత్రి 3 గంటల నుంచి క్యూలు పడ్డాయి. ముంబై బీకేసీ స్టోర్ వద్ద రాత్రి నుంచి లైన్లు ఏర్పడటం, అహ్మదాబాద్, మధ్యప్రదేశ్ నుంచి వచ్చిన కస్టమర్లు క్యాంప్ చేయడం ఆపిల్ ఫోన్లపై భారతీయుల పిచ్చికి అద్దం పడుతున్నాయి.ఉదయం 5 గంటలకు ముంబై బీకేసీ జియో వరల్డ్ డ్రైవ్ స్టోర్ వద్ద వందలాది మంది క్యూలో నిలిచారు. స్టోర్ తెరవగానే ఉత్సాహం ఎక్కువ కావడంతో కొంతమంది మధ్య గొడవ మొదలై అది క్రమంగా కొట్టుకునే వరకు వెళ్లింది. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. సెక్యూరిటీ సిబ్బంది వెంటనే జోక్యం చేసుకుని, లైన్లను కట్టుబడి నిర్వహించారు. ఢిల్లీ సాకెట్ స్టోర్ వద్ద కూడా భారీగా ఐఫోన్ లవర్స్ బారులు తీరారు. కానీ ముంబైలోని ఘటన ఎక్కువ ఆకర్షణ పొందింది. కస్టమర్లు ‘కాస్మిక్ ఆరెంజ్ ఖతీనీ ఓజీలీ కోసం రాత్రి 8 గంటల నుంచి వెయిట్ చేస్తున్నారని, కెమెరా, డిజైన్ మార్పులు ఆకర్షించాయని చెప్పుకున్నారు. ఇండియాలో ఐఫోన్ డిమాండ్ ఎందుకు ఇంత ఎక్కువ? ముందుగా, ప్రీమియం స్మార్ట్‌ఫోన్ మార్కెట్ గత ఐదేళ్లలో 25% వృద్ధి చెందింది. ఆపిల్ దీనిలో 60% షేర్ పొందింది. యువతలో స్టేటస్ సింబల్‌గా మారిన ఐఫోన్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ల మార్కెటింగ్ వల్ల ఎక్కువ ఆకర్షణ పొందుతోంది. ఇండియాలో ఆపిల్ స్టోర్లు (2023లో ఓపెన్ అయినవి) ప్రీమియం ఎక్స్‌పీరియన్స్ అందిస్తున్నాయి, ఇది లాంచ్ డేను ఈవెంట్‌గా మార్చింది. ఆర్థికంగా, మధ్యతరగతి ఆదాయం పెరగడం, ఈఎంఐ ఆప్షన్లు, ట్రేడ్?ఇన్ స్కీమ్‌లు ఖరీదైన డివైస్‌లను సులభం చేస్తున్నాయి. అయితే, ఈ క్రేజ్ విమర్శలు కూడా ఉన్నాయి ? హై ప్రైస్ డెస్పైట్ లోకల్ మాన్యుఫాక్చరింగ్, ‘ఆక్సిజన్ వేర్‘ అనే ట్రోల్స్. ముంబై ఘటన ఈ క్రేజ్‌ను ‘షాకింగ్‘గా చూపిస్తూ, భవిష్యత్ లాంచ్‌లలో మరిన్ని మేనేజ్‌మెంట్ చర్యలు అవసరమని సూచిస్తోంది.




# కాంగ్రెస్ రాష్ట్రాల నుంచి వెనక్కి వెళ్లిపోతున్న కంపెనీలు

## తెలంగాణ నుంచి ఎల్ అండ్ టీ, కర్ణాటక నుంచి బ్లాక్ బక్

హైదరాబాద్, సెప్టెంబర్ 21(భారత శక్తి):
ఒకప్పటి రోజులు కావు ఇవి. ప్రభుత్వాలు ఉద్యోగాలు కల్పించే రోజులు కావు ఇవి. మొత్తంగా చూస్తే ప్రైవేట్ కంపెనీలే చాలావరకు ఉద్యోగాలు ఇస్తున్నాయి. ఉపాధి కల్పిస్తున్నాయి. ఇక ఐటీ విస్ఫోటనం వల్ల చాలా వరకు కార్పొరేట్ కంపెనీలు అన్ని దేశాల యువతకు ఉపాధిని చూపిస్తున్నాయి. ప్రభుత్వాలు ఉద్యోగ కల్పన అనే విషయాన్ని పక్కన పెట్టి కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తున్నాయి. రాయితీలు ఇస్తూ.. భూములను కట్టబెడుతూ.. రకరకాల సౌకర్యాలు కల్పిస్తూ తరిస్తున్నాయి. అమెరికా నుంచి ఇండియా వరకు ఇదే పరిస్థితి.కార్పొరేట్ కంపెనీలు అన్ని వసతులు చూసుకున్న తర్వాతే కార్యకలాపాలు మొదలు పెడతాయి. రోడ్లు, విద్యుత్తు, నీటి సరఫరా, మౌలిక వసతులు చూసుకున్న తర్వాతే ఉత్పత్తి ప్రారంభిస్తాయి. ఇందులో ఏది తేడా ఉన్నా సరే కంపెనీలు వెళ్ళిపోతుంటాయి. ఒక కంపెనీ ఒక ప్రాంతం నుంచి వెళ్ళిపోయింది అంటే అక్కడ అనేక రకాల సమస్యలు ఉన్నట్టు లెక్క. ఉదాహరణకు పాకిస్థాన్ నుంచి మైక్రోసాఫ్ట్ వెళ్లిపోయింది అంటే.. అక్కడ రాజకీయ పరిస్థితులు ప్రధాన కారణం. ఒక కంపెనీ వెళ్లిపోతే ఆ ప్రాంతం మీద తీవ్రస్థాయిలో ప్రభావం పడుతుంది. ఆర్థికపరంగా, సామాజికపరంగా ఇబ్బంది ఎదురవుతుంది.కర్ణాటక రాష్ట్రంలో ప్రస్తుతం బ్లాక్ బక్ అనే కంపెనీ వెళ్ళిపోతోంది. కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు నగరంలో రోడ్లు గుంతలు గుంతలుగా ఉండడంతో తట్టుకోలేక తాము ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆ కంపెనీ ప్రకటించినట్టు వార్తలు వస్తున్నాయి.. కేవలం ఈ కంపెనీ మాత్రమే కాదు.. చాలా కంపెనీలు బెంగళూరు నగరంలోని రోడ్లు అద్వానంగా ఉండడంతో ఇదే బాటలో ఉన్నట్టు తెలుస్తోంది. అరగంట ప్రయాణానికి రెండు గంటల వరకు సమయం పడుతూ ఉండడంతో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. రోడ్ల గుంతల వల్ల అక్షరాల ప్రతి ఏడాదికి 20వేల కోట్ల నష్టం వాటిల్లుతోందని తెలుస్తోంది. ఇక వర్షం కురిస్తే రోడ్డుమీద వెళ్లడం కంటే లైఫ్ బోట్లలో ప్రయాణించడం ఉత్తమం అని అక్కడి ఉద్యోగులు భావిస్తున్నారట. పరిస్థితి ఇంత అద్వానంగా ఉన్నప్పటికీ బెంగళూరు డెవలప్మెంట్ అధారిటీ నిశ్శబ్దంగా ఉంటున్నదట.. దీంతో అన్ని కంపెనీలు బాబోయ్ మాకొద్దీ ఇండియన్ సిలికాన్ వ్యాలీ అనుకుంటూ వెళ్లిపోతున్నారట.ఇదే



క్రమంలో ఆ కంపెనీలను మిగతా ప్రభుత్వాలు ఆహ్వానిస్తున్నాయట. ఎర్ర తివాచీ పరిచి స్వాగతం పలుకుతున్నాయట.తెలంగాణ రాష్ట్రంలో మెట్రో కార్యకలాపాల నుంచి తప్పుకోవాలని ఇప్పటికే ఎల్ అండ్ టి భావించింది. దీనికి సంబంధించి ప్రభుత్వానికి ఒక వర్తమానం కూడా పంపిందని వార్తలు వస్తున్నాయి. ఎల్ అండ్ టి కంపెనీని వసూళ్ల కోసం వేధించడం వల్లే ఇలాంటి పరిస్థితి వచ్చిందని ఇప్పటికే గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. దీనికి తగ్గట్టుగానే మెట్రో రెండవ దశలో ఎల్ అండ్ టీ ని ప్రభుత్వం పక్కన పెట్టింది.

పైకి ఆస్తులు నిర్వహణ.. ఇతర విషయాలలో ఎల్ అండ్ టీ వ్యవహార శైలి బాగోలేదని ప్రభుత్వం ఆరోపిస్తోంది. కానీ తెరపైకి మాత్రం వసూళ్ల వ్యవహారమే కారణమని తెలుస్తోంది. ఇది ఏమైనప్పటికీ దక్షిణాది రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక, తెలంగాణలో రెండు కార్పొరేట్ కంపెనీలు బయటికి వెళ్లిపోవడం నిజంగానే ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. దేశవ్యాప్తంగా ఓటు చోరీ అంటూ.. ప్రభుత్వ మారాలంటూ ఆందోళన చేస్తున్న రాహుల్ గాంధీకి ఈ పరిణామాలు ఒకరకంగా గుదిబండలే.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కి నివాళీలు అర్పించిన:మధుయాష్కి గౌడ్




హైదరాబాద్: భారత శక్తి
ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి వర్ధంతి పురస్కరించుకొని ట్యాంక్ బండ్ వద్ద వారి విగ్రహానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్... విశారదన్ మహరాజ్, నారగోని , జాజుల శ్రీనివాస్ గౌడ్ , తదితరులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.

మధుయాష్కి మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తాను ఎంపీగా పనిచేసినప్పుడు తెలంగాణ ఏర్పాటు, తదితర విషయాలపై పలుమార్లు వారితో మాట్లాడిన జ్ఞాపకాలను మర్చిపోలేనని పేర్కొన్నారు.

విలువలతో కూడిన రాజకీయాలను కొనసాగించిన గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ గారన్నారు. తెలంగాణ సాధన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని పేర్కొన్నారు.

సాధించినది సగం తెలంగాణ మాత్రమే. సాధించాల్సింది సామాజిక తెలంగాణ అన్నారు. బహుజన వర్గాలకు రాజ్యాధికారం సాధించడమే కొండా లక్మణ్ బాపూజీ గారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఇందుకు బహుజన వర్గాలు ఐక్యంగా పని చేయాలన్నారు.

తెలంగాణ వచ్చిన తర్వాత గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు తీవ్ర అన్యాయం గురయ్యాయని పేర్కొన్నారు. తమ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు ప్రాధాన్యత లభిస్తుందని.. ఎవరి డిమాండ్లనైనా విని పరిష్కరించే ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు.

## అనాథ విద్యార్థి గృహంలో ఉచిత కంటి చికిత్స శిబిరం

ఎల్బీనగర్, సెప్టెంబర్ 21(భారత శక్తి)



మాక్సివిషన్ ఐ హాస్పిటల్స్ కొత్తపేట శాఖ కోఆర్డినేటర్ షరీపుద్దీన్ ఆధ్వర్యంలో ఆర్కేపురం చిత్రా లేఅవుట్ లో ఉన్న అనాథ విద్యార్థి గృహంలో ఉన్న 110 మంది విద్యార్థులకు ఉచిత కళ్ల పరీక్షలు చేశారు.32 మంది విద్యార్థులకు కళ్ల చూపు సమస్యలు ఉన్నాయని డాక్టర్స్ నిర్ధారణ చేశారు.13 మంది విద్యార్థులకు మళ్లీ కొత్తగా పరీక్షలు చేయాలని కొత్తపేట బ్రాంచ్ మాక్సివిషన్ ఐ హాస్పిటల్స్ లో ఏర్పాట్లు చేశారు.తర్వాత అందరికీ ఉచితంగా కళ్ల అద్దాలు ఇస్తామని హాస్పిటల్ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనాథ విద్యార్థి గృహ అధ్యక్షులు మార్గం రాజేష్, అడ్వైజరీ చైర్మన్ శశిమోహన్,కౌన్సిలర్ రవితేజ, ఒప్తామోలోజిస్ట్ డాక్టర్.సరితా, మాగ్నస్ మేనేజంగ్ డైరెక్టర్ సింగం శ్రీనివాస్ రావు హాజరయ్యారు.

# జగన్‌కు అండగా నిలుస్తున్న మండలి

అమరావతి, సెప్టెంబర్ 21(భారత శక్తి):
ఏపీ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తేల్చి చెప్పారు. శాసనసభకు హాజరుకావడం లేదని తేల్చేశారు. శాసనమండలిలో కూటమి ప్రభుత్వంతో తేల్చుకుంటామని చెబుతున్నారు. ప్రస్తుతం శాసనమండలిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన బలం ఉంది. ప్రతిపక్ష హోదా కూడా ఉంది. ఆ పార్టీకి చెందిన నేత శాసనమండలి చైర్మన్గా కూడా ఉన్నారు. అసెంబ్లీలో 164 సీట్లతో కూటమికి ఏకపక్ష బలం ఉంది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా అక్కడ లేదు. దీంతో సభకు వెళ్లేందుకు జగన్ వెనుకడుగు వేస్తున్నారు. ప్రతిపక్ష హోదాతో ముడి పెడుతున్నారు. శాసనమండలిలో మాత్రం తేల్చుకుంటామని చెబుతున్నారు. కానీ అదే శాసనమండలిని వైసిపి హయాంలో రద్దుకు ప్రయత్నించారు. కానీ అదే శాసనమండలి ఇప్పుడు వైసీపీకి దిక్కుగా మారింది.వైయస్సార్ కాంగ్రెస్పార్టీ 2019లో అధికారంలోకి వచ్చింది. ఆ సమయంలో శాసనమండలిలో తెలుగుదేశం పార్టీకి స్పష్టమైన బలం ఉంది. అప్పట్లో మండలి చైర్మన్గా టిడిపి నేత ఉండేవారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా టిడిపి పావులు కదిపేది. బిల్లులు సైతం శాసనమండలిలో వీగిపోయేవి. మూడు రాజధానుల అంశానికి సంబంధించి బిల్లు కూడా శాసనమండలి ముందుకు వచ్చింది. అది కూడా వీగిపోవడంతో జగన్మోహన్ రెడ్డి దానిని ఒక సీరియస్ అంశంగా తీసుకున్నారు. 2020 జనవరిలో శాసనమండలిని రద్దుచేస్తూ అసెంబ్లీలో ఒక తీర్మానాన్ని రూపొందించారు. అది శాసనసభలో నెగ్గింది. ఓటింగ్ నిర్వహించగా 133 మంది ఎమ్మెల్యేలు మండలి రద్దుకు అనుకూలంగా ఓటు వేశారు. దానిని కేంద్రానికి నివేదించారు. కేంద్రం వద్ద ఆ బిల్లు పెండింగ్లో ఉండిపోయింది. క్రమేపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం శాసనమండలిలో పెరిగింది. తర్వాత శాసనమండలి రద్దు అనే అంశాన్ని మరిచిపోయింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.అయితే ఇప్పుడు అదే శాసనమండలిని నమ్ముకున్నారు జగన్మోహన్ రెడ్డి. ఒకప్పుడు తాను రద్దు చేస్తాననుకున్న వ్యవస్థ ఇప్పుడు దిక్కు అయింది. శాసనమండలి చైర్మన్ తమ పార్టీ వారే కావడం.. శాసన మండలి లో వైసీపీ పక్ష నేతగా సీనియర్ నేత బొత్స సత్యనారాయణ ఉండడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు గట్టిగానే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. మరో ఏడాది వరకు శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పరవాలేదు. తరువాతే ఇబ్బందికర పరిస్థితులు తప్పవు. అయితే నాడు జగన్ నిర్ణయం తప్పు అని జగన్ ఒప్పుకున్నట్లు అయ్యింది. అప్పుడే శాసనమండలి రద్దు చేసి ఉంటే అసలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉనికి లేకుండా పోయేది. గతంలో ఎన్టీఆర్ కూడా ఏకంగా శాసనమండలిని రద్దు చేశారు. మళ్లీ వైయస్ రాజశేఖర్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత పునరుద్ధరించారు. కనీసం తన తండ్రి పునరుద్ధరించారన్న వ్యవస్థను రద్దు చేయాలని చూశారు

# కాంగ్రెస్ కు వరుస కష్టాలు

## గులాబీ సమస్యలే శ్రీరామరక్ష

హైదరాబాద్, సెప్టెంబర్ 21(భారత శక్తి):
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యల్లో ఉంది. ప్రజా సమస్యలను పరిష్కరిచడంలో అనేక సమస్యలు ఎదుర్కోంటోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్, గ్రూప్-1 రిక్రూట్‌మెంట్, యూరియా కొరత, బీసీ రిజర్వేషన్, పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల ఇష్యూ వంటి సమస్యలు ప్రభుత్వాన్ని వెంటాడుతున్నాయి. ఈ సమస్యలు విద్యార్థులు, ఉద్యోగార్థులు, రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అయితే వారి కోసం పోరాడి వారి మద్దతు పొందాల్సిన ప్రతిపక్షం బీఆర్ఎస్ మాత్రం సైలెంట్ గా ఉంటోంది. రాజకీయ అంశాలపై మాత్రమే ప్రకటనలు చేస్తోంది. ప్రజా సమస్యలపై స్పందించడం మానేసింది. తెలంగాణలో ాఅ, ాు, ఃఅ, ఇఃఅ, మైనారిటీ విద్యార్థులకు అందించే రీయింబర్స్‌మెంట్ ఆఫ్ ట్యూషన్ ఫీ పథకానికి సుమారు రూ.8,000 నుండి 10,000 కోట్ల డ్యూస్ చెల్లించలేదు. దీంతో ప్రైవేట్ డిగ్రీ, ఖఉ, ఇంజనీరింగ్ కాలేజీల అసోసియేషన్లు కాలేజీలు మూసివేస్తామని హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. మరో వైపు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పరీక్షల్లో ప్రొసీజరల్ ఇర్రెగ్యులారిటీలు , వాల్యుయేషన్ ఎర్రర్స్ కారణంగా తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 9, 2025న మెయిన్స్ రిజల్ట్స్ , జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను క్యాన్సిల్ చేసింది. 2024 ఫిబ్రవరి నోటిఫికేషన్‌లో 563 పోస్టులకు ప్రిలిమ్స్ పూర్తి చేసిన అభ్యర్థుల మెయిన్స్ ఆన్సర్ షీట్లను మాన్యువల్‌గా రీ-ఎవాల్యుయేట్ చేయాలని ఆదేశించింది.దీనిపై నిరుద్యోగుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. 2025 ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణలో యూరియా కొరత తీవ్ర సమస్యగా మారింది.ఎక్కడ చూసినా రైతుల క్యూలు కనిపిస్తున్నాయి. రైతులకు సరైన సమాచారం ఇవ్వడంలోనూ ప్రభుత్వం విఫల మయింది. తెలంగాణలో బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కోసం 42% రిజర్వేషన్ కూడా సమస్యగా మారింది. కామారెడ్డి డిక్లరేషన్ లో రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చారు.కానీ ఇప్పుడు ఆ హామీని నెరవేర్చలేకపోతున్నారు. ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వచ్చిన అంశంలోనూ ప్రభుత్వం ఇక్కట్లు పడుతోంది. స్పీకర్ అక్టోబర్ 31లోపు నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మేము బీఆర్ ఎస్ లోనే ఉన్నాం, కాంగ్రెస్‌లో జాయిన్ కాలేదు అని ఎమ్మెల్యేలంటున్నారు. అయితే ప్రజల్ని ఎలా మోసం చేస్తారని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోంది. సహజంగా కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత



పెరిగితే ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్, కేసీఆర్‌కు అనుకూలతగా మారాలి. కానీ ప్రస్తుతం బీఆరెస్ పార్టీ పై కానీ, కేసీఆర్ పై కానీ అంతగా సానుకూలత రావడం లేదన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది. దీనికి కారణం ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం చేయకపోవడమే. ఇటీవల జగదీష్ రెడ్డి కూడా ఇదే చెప్పారు. తాము ఇంకా ప్రతిపక్ష పాత్ర పోషించడం లేదన్నారు. కాంగ్రెస్ కు ఉన్న ఇలాంటి పరిస్థితిని బీఆర్ఎస్ ఇంకా పూర్తి స్థాయిలో పొలిటికల్ గా బలపడేందుకు ఉపయోగించుకోలేకపోతున్నారు. దానికి కారణం పార్టీ అధ్యక్షుడు ఇంకా బయటకు రాకపోవడం అనుకోవచ్చు. భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాటు తిరుగులేని అధికారం అనుభవించిది. తమ చేతి నుంచి జారిపోదనుకున్న అధికారం జారిపోవడంతో నిరాశ నిస్పృహలకు గురైంది. ఇప్పటికీ తేరుకుంటున్న సూచనలు కనిపించడం లేదు. కుటుంబంలో ఏర్పడిన కలహాలు.. కేసీఆర్ ఇంకా బయటకు రాకపోవడం వంటి కారణాలతో బీఆర్ఎస్ నేరుగా ప్రజాభిమానాన్ని పొందలేకపోతోంది. ఇప్పుడు బీఆర్ఎస్ ను కేటీఆర్ నడుపుతున్నారు. అందుకే బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్ర కొత్తగా పోషిస్తోంది. కొత్త మార్గంలో వెళ్తోంది. ఎక్కువగా సోషల్ మీడియాపై దృష్టి కేంద్రీకరిస్తోంది.ఫలితంగా అనుకున్నంత ఎఫెక్ట్ రావడం లేదు.

## అంగరంగ వైభవంగా రామానుజన్ స్కూల్లో బతుకమ్మ సంబరాలు



ఉమ్మడి వరంగల్ బ్యూరో,(భారత శక్తి)సెప్టెంబర్21:
మా శ్రీనివాస రామానుజన్ ఒ లంపియాడ్ స్కూల్లో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా సంబరాలు నిర్వహించుకుంటున్నామని స్కూల్ డైరెక్టర్ లయన్ ముచ్చ రాజిరెడ్డి, సెక్రటరీ, కరస్పాండెంట్ ముచ్చ అరుణ రాజిరెడ్డి లు అన్నారు. చదువుతోపాటు బతుకమ్మ సంబరాలు విద్యార్థినీ విద్యార్థులు,పేరెంట్స్ తో పాటు ప్రతి సంవత్సరం ఇలాగే నిర్వహిస్తామని, చదువుతోపాటు సంస్కృతి నేర్పించడం కూడా మా యొక్క ఉద్దేశమని, రకరకాల పూలు సేకరించి బతుకమ్మ పేర్చడం, పాటలు ఆటలతో ఉత్సాహంగా పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రతిభ కనబరిచిన పేరెంట్స్, విద్యార్థిని విద్యార్థులకు నైపుణ్యం గుర్తించి అవార్డ్స్ కూడా ఇస్తున్నామని అన్నారు. ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటికలో నిమజ్జన వినాయక విగ్రహాలు

### వేసిన కాంట్రాక్టర్లపై తక్షణమే చర్య తీసుకోవాలని గ్రామస్థుల డిమాండ్



కరీంనగర్, సెప్టెంబర్ 21(భారత శక్తి):
హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎస్సారెస్పీ కెనాల్లో నిమజ్జనమైన వినాయక విగ్రహాలను తొలగించి చింతకుంట స్మశాన వాటికలో వేసిన కాంట్రాక్టర్లపై తనక్షణమే చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ అధికారులను గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. హిందూ ప్రజలు అవమానించిన కాంట్రాక్టర్, నగరపాలక సంస్థ అధికారులపై చర్యలు తీసుకొని పక్షంలో చింతకుంట గ్రామంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజల కోసం నిర్మించిన స్మశాన వాటికలో కరీంనగర్ నుండి ట్రాక్టర్, ఆటోల ద్వారా సేకరించిన తడి, పొడి చెత్తను డంపింగ్ యార్డ్ లో వేయకుండా స్మశాన వాటికలో వేయడంతో స్మశానవాటిక దుర్వాసనకు నిలయంగా మారిందన్నారు.ఆదివారం చింతకుంట గ్రామానికి చెందిన వృద్ధురాలు మరణిస్తే దాహన సంస్కార నిమిత్తం స్మశానవాటికకు తీసుకువస్తే అక్కడి దుస్థితిని చూసి ప్రజలు ఒకేసారి అవాక్కయ్యారు... ఇది చాలా బాధాకరమైన విషయమని కాళు కూడా పెట్టలేని పరిస్థితిలో చెత్త వేయడం దింపుడు గళ్ళెం
వద్ద వినాయక విగ్రహాల వెయ్యడం చూసి ప్రజలు నివ్వెరపోయారు. ఆ పరిస్థితిని చూసి అక్కడ నిలబడలేని వాసనతో భరించలేక చనిపోయిన కుటుంబీకులే తాత్కాలికమైన ప్రైవేట్ వాహనాన్నిఏర్పాటు చేసుకొని కొంత శుభ్రం చేయడం జరిగిందని వాపోయారు. ఇంత జరుగుతున్న నగర పాలక సంస్థ అధికారులు చూడకపోవడం శోచనీయమని చింతకుంట గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల మనోభావాలను, అనారోగ్యాలకు కారకులైన సంబంధిత కాంట్రాక్టర్లు మున్సిపల్ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకొని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మంగళవారం నాడు చింతకుంట ప్రజల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఎస్ఆర్ఎస్పీ కెనాల్ వద్ద ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు
ఇప్పటికే గ్రామ పంచాయతీని నగరపాలక సంస్థలు విలీనం కావడంతో సరైన సౌకర్యాలు లేక లైటింగ్, శానిటేషన్ సక్రమంగా లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు.జిల్లా కలెక్టర్ నగరపాలక సంస్థ కమిషనర్ తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా చింతకుంట గ్రామానికి చెందిన భూక్య తిరుపతి నాయక్ గుర్రాల జయప్రకాశ్ రెడ్డి, పెరుమళ్ళ కమల్ గౌడ్, లుక్కా విజయ్, పెరుమళ్ళ శ్యాం వెంకట చారి, సాగర్ రెడ్డి, బత్తిని సందీప్ వెంటనే వినాయక విగ్రహాలను తొలగించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.

## చింతకుంటలోని రామ్ లీలా ఉత్సవాలు జయప్రదం చేయాలి

### ఉత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గంగుల



కరీంనగర్, సెప్టెంబర్ 21 (భారత శక్తి):దసరా ఉత్సవాల్లో భాగంగా చింతకుంట ఎస్సారెస్పీ కెనాల్ వద్ద మొట్టమొదటిసారి రామ్ లీలా ఉత్సవాలను వచ్చే నెల 2వ తేదీన మంజునాథ యూత్ ఫ్రెండ్స్ గుర్రాల జయప్రకాశ్ రెడ్డి నిర్వహణలో నిర్వహిస్తున్నారని, ప్రజలు జయప్రదం చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం ఉత్సవాల గోడ ప్రతిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రామస్థులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించనుకునే పండుగ దసరా అని పండుగకు చింతకుంట మొదటిసారి రామ్ లీలా ఉత్సవాలు నిర్వహించడం అభినందనిమన్నారు. నిర్వాహకులు జయప్రకాశ్ రెడ్డి మిత్ర బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ ఉత్సవానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీఇచ్చారు. ప్రభుత్వం , నగర పాలక సంస్థ సహకారాలు అందించాలని కోరారు. దీనికి ప్రతి ఒక్కరూ సహకరించి ఈ రామ్ లీలా కు కొత్తపల్లి మండలంలోని పలు గ్రామాల ప్రజలు, నగర ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ మండల వైస్ ఎంపీపీ భూక్య తిరుపతి నాయక్, మాజీ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్ టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రేణిగుంట రాజు, మండల యూత్ నాయకులు పెరుమళ్ళ కమల్ గౌడ్, బెజ్జంకి సంపత్, మణికంఠ గౌడ్ సాయి గౌడ్ సోను మహేష్ ప్రవీణ్ ఈశ్వర్ వేణు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ది గ్లోబల్ మైండ్స్ స్కూల్లో బతుకమ్మ సంబరాలు

ఉమ్మడి వరంగల్ బ్యూరో,(భారత శక్తి)సెప్టెంబర్21:
హన్మకొండ ఇంద్ర నగర్ లోని గ్లోబల్ మైండ్స్ స్కూల్ చైర్మన్ వడ్నాలా శ్రీనివాస్ ఆధ్వర్యంలో. తెలంగాణ సాంప్రదాయం



ప్రకారంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించుకుంటున్నామని స్కూల్ ప్రిన్సిపల్ ఆశా ఫారుఖీ అన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.ప్రతి సంవత్సరం మా గ్లోబల్ మైండ్స్ స్కూల్లో సాంప్రదాయం ప్రకారంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించుకుంటామని అన్నారు. మన బతుకమ్మ పండుగ సంబరాలను చూసి ఇతర దేశాలలో కూడా ఎంతో ఆనందంగా జరుపుకుంటున్నారని అన్నారు. మన సాంప్రదాయాలు పండుగల విశిష్టత విద్యార్థినిలకు తెలియజేయాలని ఉద్దేశంతో ప్రతి పండుగ కార్యక్రమం మా స్కూల్లో నిర్వహిస్తున్నామని అన్నారు. బతుకమ్మ ఆటపాటలతో విద్యార్థులు సంతోషంగా బతుకమ్మ సంబరాల ను ఆరాధించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్. కళ్యాణ్ రామ్, స్కూల్ ఇన్చార్జి ప్రసాద్,, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన : మంత్రి సీతక్క

తాడ్వాయి/ ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21 (భారత శక్తి) : ములుగు జిల్లా తాడ్వాయి మండలం లోని మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం ను మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సందర్శించనున్న నేపద్యం లో చేపట్టాల్సిన ఏర్పాట్ల ను రాష్ట్ర పంచాయితీ రాజ్,గ్రామీణాభివృద్ధి, స్త్రీ- శిశు సంక్షేమ, శాఖల మంత్రి దనసరి అనసూయ(సీతక్క), జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్,ఎస్పి షభరిష్ లతో కలిసి పరిశీలించారు. సమ్మక్క సారలమ్మ దేవాలయం, కమాండ్ కంట్రోల్ రూమ్ తో పాటు పరిసర ప్రాంతాలను వీక్షించి ఏర్పాట్లను పకడ్బందిగా చేయాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూఈ నెల 23 న మేడారంకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రానున్నారని, ఛాపర్ ద్వారా మేడారం చేరుకుంటారని, సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనం, మేడారం మహా జాతరకు సంబంధించిన పనులనుశంకుస్థాపన, అధికారులు, పూజారులతో సమీక్ష సమావేశం, ప్రెస్ మీట్ అనంతరం గుడి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన, సమ్మక్క సారలమ్మ అభివృద్ధిపై డిజైన్లను విడుదల చేయనున్నరని వివరించారు. సమ్మక్క సారలమ్మ దేవతల పై ముఖ్య మంత్రికి అపార నమ్మకం ఉన్నదని, మేడారం కు ముఖ్య మంత్రి రావడం చాలా సంతోషకరమని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విజయవంతం చేయాలని ఆదేశించారు.
ఈ సందర్భంగా మంత్రి జిల్లా అధికారులకుపలు సూచనలు చేశారు. ఈ పర్యటనకు జిల్లా అధికార యంత్రాంగం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్ పి శబరిష్ ల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.

# ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో నుంచి ఎందుకు వెళ్లిపోతోంది?

హైదరాబాద్, సెప్టెంబర్ 20,
హైదరాబాద్ నగరంలో దీర్ఘకాలంగా మెట్రో రైల్ ను ఎల్ అండ్ టీ సంస్థ నిర్వహిస్తోంది.. సేవల విషయంలోనూ సమర్థవంతంగా వ్యవహరిస్తోంది.




అయితే అటువంటి సంస్థ మెట్రో రైలు ప్రాజెక్టు నుంచి తప్పుకుంటామని వ్యాఖ్యానించడం సంచలనం కలిగిస్తోంది. దీనికి తోడు ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి కీలక నాయకుడు కేటీఆర్ ముడుపుల వల్లే ఎల్ అండ్ టీ మెట్రో నుంచి వెళ్ళిపోతోందని ఆరోపించారు. దీంతో ఎల్ అండ్ టీ వ్యవహారం రాజకీయంగా సంచలనంగా మారింది..మెట్రో ప్రాజెక్ట్ నుంచి పదేపదే వెళ్ళిపోతామని ఎల్ అండ్ టీ చెబుతుండడం పట్ల రేవంత్ ప్రభుత్వం కూడా సీరియస్ గానే దృష్టి సారించినట్టు తెలుస్తోంది.. పదేపదే వెళ్ళిపోతామని చెబితే.. దానికి తాము సరే అంటామని ప్రభుత్వం చెప్పినట్టు తెలుస్తోంది. మెట్రో రెండో దశ ప్రాజెక్టు ను రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించి.. నిర్వహించాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఈ పరిణామాలు జరుగుతున్న నేపథ్యంలో మొదటి దశ కూడా తామే నిర్వహిస్తామని ప్రభుత్వం ముందుకు వచ్చినట్టు తెలుస్తోంది.. అప్పులు, వడ్డీలు అధికంగా ఉన్నాయని ఎల్ అండ్ టీ చెబుతుండగా.. ఇచ్చిన ఆస్తులు నిర్వహణ సరిగా లేదని ప్రభుత్వం అసంతృప్తితో ఉంది. అంతర్గతంగాను మెట్రో రైలు నిర్వహణ తనకు ఏమాత్రం ఉపయుక్తంగా లేదని ఎల్ అండ్ టీ అంతర్గతంగా వ్యాఖ్యానించింది. లేఖలు కూడా రాసింది.. మరోవైపు రెండోదశ నిర్మాణానికి సంబంధించి మొదటి విడతలో 24,259 కోట్లు, రెండవ విడుదల 19,450 కోట్లతో ప్రభుత్వమే విస్తరణ చేపడుతుందని ఇటీవల ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.హైదరాబాదులో మెట్రో డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని అన్ని ప్రాంతాలను మెట్రో రైలు తో అనుసంధానించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం భావించింది. ఇంతటి భారీ విస్తరణకు ప్రణాళికలు చేపట్టిన ప్రభుత్వం.. మొదటి విడత నిర్వహణను చేతుల్లోకి తీసుకోవడానికి ఇబ్బంది ఉండదని భావిస్తోంది. అయితే ప్రభుత్వం తానంతట తానుగా ఆ ప్రతిపాదన పెట్టదని.. ఒకవేళ ఎల్ అండ్ టీ ఓకే అంటే మాత్రం వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని సర్కార్ ఉన్నట్టు తెలుస్తోంది. మనదేశంలో చాలా రాష్ట్రాలలో ప్రభుత్వాలే మెట్రో రైలు వ్యవస్థను నిర్వహిస్తున్నాయి. తెలంగాణలో కూడా అదే విధంగా చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అవసరమైతే దీనికోసం ఒక ప్రత్యేకమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వ మదిలో ఉంది. నిధుల సమీకరణ కూడా దీనికోసం పనికి వస్తుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఎల్ అండ్ టీ కి కేటాయించిన ఆస్తుల విషయంలో నిర్వహణ సరిగా లేకపోవడంతో ప్రభుత్వం అసంతృప్తితో ఉంది. ఆస్తుల నిర్వహణ కూడా ప్రభుత్వం చేతికి వస్తే ఆర్థికంగా భారం కూడా ఉండదని తెలుస్తోంది.ప్రస్తుత పరిస్థితుల్లో మెట్రో నిర్వహణ ఆర్థిక భారం అవుతుందని. ప్రాజెక్టు కోసం భారీగా పెట్టుబడులు పెట్టినప్పటికీ, ఆర్థిక లాభాలు అనుకున్న స్థాయిలో లభించడం లేదని కంపెనీ ఆందోళన వ్యక్తం చేసింది. అందుకే నిర్వహణ బాధ్యతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వీకరించాలనీ, ఒక స్పెషల్ పర్పస్ వెహికిల్ ను ఏర్పాటు చేయాలని కోరింది. ఎందుకు భారం అవుతోంది? హైదరాబాద్ మెట్రోను నిర్మించడానికి ఒడు సుమారు 20,000 కోట్ల రూపాయలకుపైగా పెట్టుబడి పెట్టింది. ప్రాజెక్టు ప్రారంభ దశలో మంచి ఆదాయం వస్తుందని కంపెనీ అంచనా వేసింది. కానీ వాస్తవంలో కొన్ని ప్రధాన సమస్యలు తలెత్తాయి. కోవిడ్ ప్రభావం ? మహమ్మారి సమయంలో ప్రయాణికుల సంఖ్య తీవ్రంగా పడిపోయింది. ఇంకా పూర్తిగా రికవరీ కాలేదు. ఆపరేషనల్ ఖర్చులు ఎక్కువ ? మెట్రో నడపడం, సిబ్బందికి వేతనాలు, విద్యుత్ ఖర్చులు, నిర్వహణా వ్యయాలు అన్నీ భారీగా పెరుగుతున్నాయి. అంచనాలకు తగ్గ ప్రయాణికులు ? రోజుకు 10?12 లక్షల మంది ప్రయాణిస్తారని అంచనా. కానీ ఇప్పటికీ 5?6 లక్షల మందికి మించి ప్రయాణికులు లేరు. రుణ భారం ? ప్రాజెక్టు కోసం తీసుకున్న అప్పులు, వాటిపై వడ్డీలు కంపెనీకి భారమవుతున్నాయి. ఈ కారణాల వల్లకి నిర్వహణలో ఆర్థిక ఒత్తిడి పెరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర. ప్రస్తుతం మెట్రో ప్రాజెక్టు పూర్తిగా పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ మోడల్‌లో నడుస్తోంది. ఇందులో ప్రభుత్వాలు భూసేకరణ, అనుమతులు, పాలసీ మద్దతు వంటి సహకారం అందించాయి. కానీ ఆర్థికపరంగా మొత్తం బాధ్యతదే. ఇప్పుడు పరిస్థితులు మారడంతో, కోరుతుంది. నిర్వహణను ప్రభుత్వాలు స్వీకరించాలి. ఒక స్పెషల్ పర్పస్ వెహికిల్ ఏర్పాటు చేసి దానిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అలాగే భాగస్వాములుగా ఉండాలి. దీని ద్వారా ప్రాజెక్టు కొనసాగింపు, అభివృద్ధి సజావుగా సాగుతుంది. ఒక ప్రత్యేక వాహకం ఏర్పాటు చేస్తే అనేక లాభాలు ఉంటాయి. ఆర్థిక స్థిరత్వం ? ప్రభుత్వాల మద్దతుతో నిధులు సమకూరుతాయి. పబ్లిక్ ఇంటరెస్ట్ ప్రాధాన్యం ? లాభాల కంటే ప్రజా సేవలకు ప్రాముఖ్యత ఉంటుంది. విస్తరణ సులభతరం ? భవిష్యత్‌లో కొత్త కారిడార్లు, లింకులు సులభంగా నిర్మించవచ్చు. ప్రజల నమ్మకం పెరుగుతుంది ? ప్రభుత్వ భాగస్వామ్యం ఉండటం వల్ల మెట్రో సేవలపై విశ్వాసం పెరుగుతుంది. భవిష్యత్‌లో పరిష్కార మార్గాలు. హైదరాబాద్ మెట్రో దీర్ఘకాలంలో.. విజయవంతం కావాలంటే కొన్ని చర్యలు అవసరం. ప్రయాణికుల సంఖ్య పెంచడం ? బస్సులు, మెట్రో, ఓటూ మధ్య ఇంటిగ్రేషన్ బలోపేతం చేయాలి. రాజకీయ మద్దతు ? కేంద్రం, రాష్ట్రం కలిసి దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించాలి. ఆదాయ వనరుల విస్తరణ ? టికెట్ ధరల కంటే, ప్రకటనలు, రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, కమర్షియల్ స్పేస్‌ల ద్వారా ఆదాయం పెంచాలి. సాంకేతికత వినియోగం ? స్మార్ట్ కార్డ్, మొబైల్ యాప్‌లు, డిజిటల్ టికెట్టింగ్ ద్వారా సౌకర్యాన్ని పెంచాలి. హైదరాబాద్ మెట్రో నగరానికి ప్రాణాధారం వంటిది. కానీ దాని నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు పరిష్కరించకపోతే, భవిష్యత్‌లో ఇది పెద్ద సమస్యగా మారే అవకాశం ఉంది. ఒడు లేఖ ద్వారా వచ్చిన సంకేతం స్పష్టమే ? ఒక ప్రైవేట్ కంపెనీకి మాత్రమే ఇది భారం అవుతోంది. కాబట్టి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకుని ఏర్పాటు చేస్తే, మెట్రో ప్రాజెక్టు మరింత స్థిరత్వం పొందుతుంది.

# మార్క్ ఫెడ్ గ్రౌండ్ లో రాంలీలా ఏర్పాట్లను పరిశీలించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి

కరీంనగర్, సెప్టెంబర్ 21(భారత శక్తి): గత పదిహేను సంవత్సరాలుగా మార్క్ ఫెడ్ గ్రౌండ్ లో జరుగుతున్న



రాంలీలా కార్యక్రమాన్ని ఈ సంవత్సరం నిర్వహిద్దామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మాజీ కార్పోరేటర్లు మల్లికార్జున రాజేందర్, బోనాల శ్రీకాంత్, దిండిగాల మహేష్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రమోద్ రావు, గంధం శ్రీనివాస్ గౌడ్, హరీష్ గౌడ్ తదితరులతో కలిసి ఆదివారం ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గతంలో చేసిన వారి అనుభవాలు తీసుకొని సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి అందరితో కలిసి ఈ కార్యక్రమం విజయవంతం చేద్దామని నరేందర్ రెడ్డి అన్నారు. అలాగే ప్రజలతో కలసి నడుస్తూ ఆరోగ్యకరమైన జీవన శైలి ప్రాముఖ్యతను ఆయన వివరించారు. రోజువారీ నడక శరీరానికి ఆరోగ్యాన్ని, మనసుకు ప్రశాంతతను ఇస్తుంది అని అన్నారు. గ్రౌండ్ లో సమస్యలు విన్నపించుకున్నారు వారి సమస్యలు వెంటనే పరిష్కారిస్తారు అని హామీ ఇచ్చారు. అనంతరం షాల్వా తో సన్మానించారు మార్నింగ్ వాక్ సమయంలో నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు...

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రులలో చికిత్స పొందిన నిరుపేదలకు సిఎంఆర్ఎఫ్ ఆపద్బంధుగా ఉపయోగపడుతుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం నగర కాంగ్రెస్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను చైర్మన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ పలు సమస్యల పరిష్కారానికి వేదిక అయ్యిందని, సిఎం రిలీఫ్ ఫండ్ తో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి లబ్ది దారులు కార్యాలయానికి వస్తున్నారని చెప్పారు. అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నామన్నారు. 38 మందికి దాదాపు 15 లక్షల రూపాయల విలువైన చెక్కులు నరేందర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# జీఎస్టీ సంస్కరణలవల్ల జరిగిన నష్టమేంది?

- కొండా లక్ష్మణ్ బాపూజే తెలంగాణ స్ఫూర్తి
- ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్, సెప్టెంబర్ 21(భారత శక్తి): జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజలకు జరిగిన నష్టమేమిటో చెప్పకుండా ఇడ్లీ, దోశ, వడ అంటూ పనికిమాలిన మాటలు మాట్లాడటం సరికాదంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దక్షిణాది వ్యక్తేనని, నిజంగా జీఎస్టీ సంస్కరణలవల్ల ఏదైనా సమస్య ఉంటే ఆమె ద్రుష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా బండి సంజయ్ ఆదివారం జిల్లా పార్టీ అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావులతో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడుతూతెలంగాణ ఉద్యమ పతాక, చేనేత సహకారోద్యమ నేత, భరతమాత ఒంటిపై మెరిసే చేనేత వస్త్రమని, నిజాం నిరంకుశ పాలనపై తిరుగుబావుటా ఎగుర వేసి తెలంగాణ ఆత్మగౌరవ తిరుగుబాటుకు తొలి బావుటా కొమరం భీమ నడయాడిన ఆదివాసీ మట్టిపూల పరిమళాలు వెదజల్లే నేలపై మెరిసిన పతాక, బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత, నిజాయితీకు నిలువుటద్దం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన ఇంటినే త్యాగం చేసిన జల ద్రుశ్య ప్రదాత (కేసీఆర్ మొట్ట మొదట పార్టీ పెడతానంటే తన ఇంటినే టీఆర్ఎస్ ఆఫీస్ (జల ద్రుశ్యం) గా మార్చి తెలంగాణ రాష్ట్ర అంకుర్పారణకు చేసిన మహనీయుడు మన కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. మహనీయుడి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ ఆయనను స్మరించుకునే అవకాశం వచ్చిందన్నారు.

నమ్మిన సిద్ధాంతాల కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు బాపూజీ అన్నారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా కృషి చేసిన నాయకుడు. చేనేత, చేతివృత్తుల కార్మికుల కంచంలో అన్నం మెతుకుగా మారిన మానవతావాది, స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ టోపీ పెట్టుకుని 'సిటిజన్ ప్రొటెక్షన్ కమిటీ' పేరుతో పౌర హక్కుల కోసం పోరాడి అనేక సార్లు జైలుకు వెళ్లిన యోధుడు బాపూజీ. ఆధిపత్యాన్ని సహించని వ్యక్తిత్వం బాపూజీ సొంతం. తన జీవితమంతా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, బలహీనవర్గాలకు రాజ్యాధికారం అనే లక్ష్యాల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ. నిజాం రాజును అంతమొందిస్తే తప్ప హైదరాబాద్ సంస్థాన ప్రజలకు విముక్తి లేదని భావించిన బాపూజీ మీర్ ఉస్మాన్ అలీఖాన్‌పై బాంబు దాడికి వ్యూహం రచించి అమలు చేసిన వ్యూహకర్త. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నిర్బంధించబడిన నాయకులకు పార్టీలతో నిమిత్తం లేకుండా ఉచిత న్యాయ సహాయం అందించిన గొప్ప న్యాయవాది బాపూజీ అని చెప్పారు. ఉద్యమానికి ఊపిరిలూదిన నాయకుడు కొండా లక్ష్మణ్ అని, తెలంగాణ పీపుల్స్ పార్టీ' స్థాపించి ప్రత్యేక రాష్ట్ర కాంక్షను చాటిన బాపూజీ తన నివాసమైన 'జలదృశ్యం' లోనే తెలంగాణ రాష్ట్ర సమితికి పురుడు పోశారాని గుర్తుచేశారు. తెలంగాణ తల్లికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం నినందించిన ప్రతి ఒక్కరికీ అండగా నిలిచిన (దేవేందర్ గౌడ్, ఆలె నరేంద్ర, గద్దర్, విమలక్క) మహనీయుడు మన బాపూజీ కొండా లక్మణ్ జీ అని, 96 సంవత్సరాల పండు ప్రాయంలో కూడా ఎముకలు కొరికే చలిని లెక్క చేయకుండా ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో తెలంగాణ కోసం దీక్ష చేశారంటే బాపూజీకి తెలంగాణపట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమే బాపూజీ అన్నారు. విలువలు, త్యాగం, పట్టుదల, నిజాయితీ, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమన్నారు.

# డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్సినిరేషన్

## - జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్





సంగారెడ్డి,(భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 21 : సంగారెడ్డి జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లలో యన్.డి.పి.యస్. చట్ట ప్రకారం నమోదైన 20 కేసులలో సీజ్ చేయబడిన ప్రభుత్వ నిషేధిత 583-కిలోల ఎండు గంజాయి, 1.777 కిలోల ఆల్ప్రాజోలం, 980 గ్రాముల యం.డి.యం.ఎ ను చట్ట ప్రకారం కోర్టు అనుమతి తీసుకుని, జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో శనివారంనాడు సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారం పారిశ్రామిక వాడలలోని మెడికేర్ పరిశ్రమలో ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ దహనం చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూయన్.డి.పి.యస్. యాక్ట్ లోని నియమనిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న ప్రభుత్వ నిషేదిత ఎండు గంజాయి, ఆల్ప్రాజోలం, యం.డి.యం.ఎ ను ఈ రోజు దహనం చేయడం జరిగిందని అన్నారు. కొందరు అక్రమార్జనలో భాగంగా అక్రమ ఆల్ప్రాజోలం తయారీ, గంజాయి సాగు, విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి లాగుతున్నారని అన్నారు. జిల్లాలో అసాంఘీక, చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలను అరికట్టడానికి జిల్లాలో స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ టీమ్స్ జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ దాడులు చేపట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఎవరైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలను విక్రయించి, సరఫరా చేసినా, లేదా సాగు చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ డ్రగ్ డిస్పోజల్ కార్యక్రమంలో ఎస్పీ గారి వెంబడి సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్యగౌడ్, పటాన్ చెర్వు డిఎస్పీ ప్రభాకర్, వర్టికల్ డిఎస్పీ సురేందర్ రెడ్డి, మెడికేర్ ఎన్విరాన్‌మెంటల్ పరిశ్రమ మేనేజర్ శివారెడ్డి, డీసిఆర్బీ ఇన్స్పెక్టర్ బి.రమేష్, ఎస్-న్యాబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్, పటాన్ చెర్వు ఇన్స్పెక్టర్ వినాయక్ రెడ్డి, భానూర్ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, సంబంధిత ఎస్.హెచ్.ఓ. లు ఉన్నారు.

# కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వం ముఖ్యమైనది హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాస్ రావు

కరీంనగర్, సెప్టెంబర్ 21(భారత శక్తి): రాజరాజేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మధ్యవర్తిత్వం యొక్క భావన, పద్ధతులపై ఎంపానెల్డ్ న్యాయవాదులకు 40 గంటల మధ్యవర్తిత్వ శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, గవర్నర్ల బోర్డు, మధ్యవర్తిత్వం, మధ్యవర్తిత్వ కేంద్రం హైదరాబాద్ సభ్యులు జే. శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా కేసులు అతి తక్కువ ఖర్చుతో, అతి తక్కువ సమయంలో కేసులు పరిష్కరించవచ్చునని, న్యాయస్థానాల పై భారం తగ్గుతుందని కక్షిదారులకు డబ్బు మిగులుతుందని తెలియజేశారు, ఒకవేళ మధ్యవర్తిత్వం ద్వారా కేసు పరిష్కారం అయితే కక్షిదారులు న్యాయస్థానాలు ,న్యాయవాదులు సంతోషపడాల్సిన సందర్భమని, కక్షిదారులకి మధ్యవర్తిత్వంపై నమ్మకం పెరుగుతుందని తెలియజేశారు, ఈ సందర్భంగా న్యాయమూర్తులు కక్షిదారులకు మధ్యవర్తిత్వం గురించి తెలియజేసి తమ యొక్క సమస్యను పరిష్కరించుకొనుటకు మధ్యవర్తిత్వాన్ని ఒక అవకాశంగా ఉపయోగించుకోవాలని మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించాలని తెలియజేశారు ఒకవేళ మధ్యవర్తిత్వం ద్వారా తమ కేసు పరిష్కారము కాకపోయినప్పుడు తిరిగి చట్ట ప్రకారము న్యాయస్థానము ఆ కేసును




పరిష్కరించుకొని పరిష్కరిస్తుందని తెలియజేశారు. శిక్షణ పొందిన న్యాయవాదులు మధ్యవర్తిత్వము ద్వారా కేసును విజయవంతంగా పరిష్కరించాలని కోరారు, ఇట్టి సందర్భంగా శిక్షణ పొందిన న్యాయవాదులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు, ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ మెంబర్ సెక్రెటరీ సిహెచ్ పంచాక్షరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే శివకుమార్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వెంకటేశ్ మరియు జిల్లా న్యాయమూర్తులు జూనియర్ సివిల్ జడ్జిలు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కని ప్రశ్నిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు

- పద్ధతి మార్చుకోకపోతే మీ ఇంటిని ముట్టడిస్తాం
- పక్షపాతం, కుంచితబుద్ధి మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు
- కాంగ్రెస్ లో ఉన్నవారే నిరుపేదలా?
-కాంగ్రెస్ లో లేకపోతే వారు నిరుపేదలు కారా?
- ప్రజలకు ఇచ్చేది నీ సొత్తు కాదు ప్రజల సొమ్ము
- సిపిఎం శ్రేణులలో ఉత్సాహం నింపిన పాదయాత్ర
- లక్ష్మీపురం నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర
- తహసిల్దార్ కార్యాలయం వద్ద పాదయాత్ర ముగింపు సభలో
-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు



ఖమ్మం ప్రతినిది, (భారత శక్తి ) సెప్టెంబర్ 21: మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ కు ఉపముఖ్యమంత్రివా, తెలంగాణ రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రివా సమాధానం చెప్పాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ లో ఉన్నవారే పేదవారా, కాంగ్రెస్ లో లేకపోతే వారు పేదవారు కాదా, ఇందిరమ్మ ఇల్లు మంజూరులో పక్షపాతం మానుకోకపోతే మీ ఇంటిని ముట్టడిస్తామని పోతినేని సుదర్శన్ రావు మల్లు భట్టి విక్రమార్కను హెచ్చరించారు. అర్హులైన వారికిందరమ్మ ఇల్లు ఇవ్వాలని, ఇందిరమ్మ గ్రామ కమిటీలను రద్దు చేయాలని, గ్రామపంచాయతీలలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర మండల పరిధిలోని లక్ష్మీపురం నుంచి బోనకల్ తహసిల్దార్ కార్యాలయం వరకు సాగింది. ఈ పాదయాత్రను లక్ష్మీపురం గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు మాదినేని నారాయణ సిపిఎం జెండా ఊపి ప్రారంభించారు. అమరజీవి కిలారు తిరుపతయ్య స్థూపం నుంచి ఈ పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా కిలారు తిరుపతయ్య స్థూపానికి పోతినేని సుదర్శన్ రావు పూలమాలవేసి నివాళులర్పించారు. సిపిఎం పతాకాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఎగరవేశారు. అనంతరం పోతినేని సుదర్శన్ రావు సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మండల కార్యదర్శి కిలారు సురేష్ ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రారంభమైంది. ఈ పాదయాత్ర లక్ష్మీపురం, గోవిందాపురం ఎల్, గార్లపాడు, రావినూతల, బోనకల్, మండల తహసిల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. తహసిల్దార్ కార్యాలయం ముందు రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మండల తహసిల్దార్ మద్దెల రమాదేవికి పోతినేని సుదర్శన్ రావు, మడిపల్లి గోపాలరావు, చింతలచెరువు కోటేశ్వరరావు, మాదినేని వీరభద్రరావు తదితరులు అందజేశారు. అనంతరం ముగింపు సభ జరిగింది. ఈ సభలో పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ ఆనాడు మధిర ఎమ్మెల్యేగా ఉన్న బోడెపుడే వెంకటేశ్వరరావు సిపిఎం కార్యకర్తల అభివృద్ధి కోసం పనిచేయలేదని, మధిర నియోజకవర్గ అభివృద్ధి కోసమే పనిచేశారన్నారు. ఆనాటి సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఆనాటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నియోజకవర్గాల లాగా మధిర నియోజకవర్గం అభివృద్ధి చేయాలని బోడెపుడి వెంకటేశ్వరరావు కృషి చేశారన్నారు. కానీ ప్రస్తుత మధిర ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కేవలం కాంగ్రెస్ కు చెందిన వారికి మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇస్తున్నారని, ఇది ఎక్కడ న్యాయమని ఆయన ప్రశ్నించారు. సిపిఎం పోరాటాలు ఎలా ఉంటాయో గతంలో అధికారంలో ఉన్న పాలకులకు తెలుసునని, మరల అదే పరిస్థితి తమకు కల్పించి ఇబ్బందులు ఎదుర్కోవద్దని బట్టి విక్రమార్కకు హితవు పలికారు. ప్రభుత్వం అంటే ప్రజలందరికీ సమానంగా సంక్షేమ పథకాలు అందించాలే గాని కేవలం కాంగ్రెస్ లో ఉన్న వారికి మాత్రమే సంక్షేమ పథకాలు ఇస్తామంటే సిపిఎం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ప్రజలకు ఇస్తుంది ప్రజల సొమ్మేనని, మీ సొమ్ము కాదని అది తెలుసుకొని పక్షపాతంగా కాకుండా ప్రజాస్వామ్యతంగా వ్యవహరించాలని హితవు పలికారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తాము రాజకీయాలకి అతీతంగా పనిచేస్తామని, పక్షపాతం వహించమని భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి నేడు పక్షపాతంగా మల్లు భట్టే విక్రమార్క వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ పద్ధతి మానుకోవాలని లేకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. డిప్యూటీ సీఎం గా ఉన్న మల్లు భట్టి విక్రమార్కకు ఇంత కుంచితబుద్ధి ఎందుకని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కండువా కప్పుకుంటేనే ఇల్లు ఇస్తామని బెదిరింపులకు దిగటం బాధాకరమన్నారు. మల్లు భట్టి విక్రమార్క తన పద్ధతి మార్చుకొని ప్రజాస్వామ్యతంగా ప్రవర్తించకపోతే వదిలి పెట్టేది లేదని స్పష్టం చేశారు. పాదయాత్రకు వచ్చిన వందలాదిమంది నిరుపేదలు తాము డబ్బులు ఇస్తే రాలేదని కడుపు మంటతో పాదయాత్రకు వచ్చారన్నారు. మీలాగా సభలకు, సమావేశాలకు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు డబ్బులు ఇచ్చి ప్రజల్ని తెచ్చుకొనే అలవాటు సిపిఎం కి లేదన్నారు. గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన ఎర్రబోయిన నాగేశ్వరరావుని కాంగ్రెస్ గూండాలు అతి కిరాతకంగా హత్య చేశారని, ఆమెకు కూడా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదంటే భట్టి విక్రమార్క ఎంత పక్షపాతంగా వ్యవహరిస్తున్నారో అర్థం అవుతుందన్నారు. అదేవిధంగా గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన వికలాంగుడు కన్నెపోగు బాబు ఇల్లు కూలిపోతే ఇల్లు ఇవ్వలేదంటే మల్లు భట్టి విక్రమార్క బుద్ధి ఎంత నీచంగా ఉందో అర్థమవుతుందన్నారు. ఇది పోరాటానికి ప్రారంభం మాత్రమేనని మల్లు భట్టి విక్రమార్క తన పక్షపాతాన్ని విడనాడకపోతే అర్హులైన ఇందిరమ్మ పేదలందరితో భట్టి విక్రమార్క ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యతంగా వ్యవహరిస్తారో పక్షపాతంగా వ్యవహరిస్తారో మల్లు భట్టి విక్రమార్క తేల్చుకోవాలని సూచించారు.

# డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను విమర్శించే నైతిక హక్కు సిపిఎం పార్టీ నాయకులకు లేదు

- ప్రజా ఉద్యమాల పేరుతో ఉనికి కోల్పోతున్న పార్టీని కాపాడుకునేందుకు దొంగ పాదయాత్ర చేస్తున్న సిపిఎం నాయకులు ౹ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికి కాపాడుకునేందుకు పాదయాత్ర చేసిన సిపిఎం పార్టీ
- పదేళ్ల దొరల పాలనలో పేదల సమస్యలు సిపిఎం కు గుర్తుకు రాలేదా



ఖమ్మం బ్యూరో, (భారత శక్తి)సెప్టెంబర్ 21: మధిర నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఓటమి ఎరగని నేత ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారిపై ఆరోపణలు చేసే నైతిక హక్కు సిపిఎం పార్టీకి, ఆ పార్టీ నాయకులకు లేదన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం డిసిసి కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్, మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, క్లస్టర్ ఇంచార్జ్ ఎర్రంశెట్టి సుబ్బారావు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్రంలో జిల్లాలో గ్రామాల్లో చివరకు ఒక అంకె నుండి పదుల అంకెల్లో కార్యకర్తలు చేరారు అంటే ఆ పార్టీ ఏం చేస్తుందో ముందు ఆ సిపిఎం నాయకులు గమనించాలన్నారు. నాయకుల ఎజెండాతోనే వాళ్ళ అభివృద్ధి తప్ప కార్యకర్తల గురించి పట్టించుకోని సిపిఎం పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీ నీ విమర్శించడం తగదన్నారు. ఈ రోజు సిపిఎం పార్టీ గ్రామస్థాయి నుండి జిల్లా రాష్ట్ర స్థాయి వరకు నాయకులు అభివృద్ధి చెందారా? ప్రజా సమస్యల పేరుతో ఏం చేస్తున్నారు ప్రతిదీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వారి పార్టీ ఉనికి కోసం ఇందిరమ్మ ఇళ్ల పేరుతో పాదయాత్ర చేపట్టడం దౌర్భాగ్యం అన్నారు. దొరల పాలనలో ఘడీలలో బందీ అయిన సమాజాన్ని పీపుల్స్ మార్చ్ పాదయాత్ర తో నిస్తేజం లో వున్న సమాజాన్ని మేల్కొలిపి ప్రజాపాలనకు నాంది పలికిన గొప్ప దార్శనికుడు అయిన భట్టి విక్రమార్క పైన ప్రేలాపనలు మానుకోకపోతే ప్రజా క్షేత్రం లో చావు దెబ్బ తప్పదు అని అన్నారు. సిపిఎం జిల్లా నాయకులు నున్న నాగేశ్వరావు, పోతినేని సుదర్శన్ కి మతి చలించి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పై మాట్లాడుతున్నారన్నారు. ఈ రోజు రాష్ట్రంలో ప్రజా రంజక పాలన నడుస్తుంటే మీ స్వార్థ రాజకీయాల కోసం పాదయాత్ర చేయడం దారుణం అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు కాకముందే అనేక పేద ప్రజల అభ్యున్నతి కోసం పథకాలు ప్రవేశపెట్టారన్నారు. మదిర నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ముందుంచేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నిరంతరం పనిచేస్తున్నారు అన్నారు.అటు వంటి నాయకుడిపై ఇల్లు ముట్టడిస్తాం అని అనడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఆయన ఉండేది సొంత ఇంటిలో కాదని అది కూడా ప్రజల డబ్బుతో నిర్మించిన ప్రజా భవన్లో అని నిత్యం అక్కడ ప్రజల సమస్యల ఎన్నో పరిష్కారమవుతాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఎన్నో ఏళ్ల చిరకాల కలయిన రేషన్ కార్డులను రాజకీయాలకతీతంగా పంచింది. ప్రతి నిరుపేద కుటుంబానికి సబ్సిడీపై గ్యాస్ సిలిండర్ అందజేస్తుంది. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో డ్రామాలకు తెరలేపిన సిపిఎం నాయకులు గ్రామాల్లో నిరుపేదలకు ఇల్లు రావడం లేదనటం సిగ్గుచేటు అన్నారు. ప్రతి నిరుపేదకు సొంత ఇంటి కల నెరవేరే ఎందుకు ఎంతో దృఢ సంకల్పంతో ఎక్కడా లేనివిధంగా అయిదు లక్షలు లబ్ధిదారునికి నేరుగా ఖాతాలో జమ చేస్తూ అర్హులైన పేదలను ఎటువంటి రాజకీయ ఒత్తిడి లేకుండా అధికారులే లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారన్నారు. గతంలో జరిగిన గోవిందపురం ఎల్ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమం లో అన్ని పార్టీ ల నాయకులని వేదిక పైన కూర్చోబెట్టిన ఘనత భట్టి విక్రమార్కకే దక్కుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆ పార్టీ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరావు, కందుల పాపారావు, మరీదు శ్రీనివాసరావు, దస్తగిరి, బోయినపల్లి నరేష్, సత్యనారాయణ మండల నాయకులు పాల్గొన్నారు.

# కొడకంచి ఆలయంలో అడిషనల్ కలెక్టర్ మాధురి ప్రత్యేక పూజలు

సంగారెడ్డి, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 21: జిన్నారం మున్సిపల్ పరిధిలోని కొడకంచి గ్రామంలోని సుప్రసిద్ధ శ్రీ



ఆదినారాయణ స్వామి ఆలయాన్ని సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ మాధురి శనివారం దర్శించుకున్నారు. ఆలయ ఫౌండర్ అల్లాని రామోజీరావు ఆమెకు ఘన స్వాగతం పలికారు. వెండి బంగారు బల్లులను దర్శించుకొని ఆదినారాయణ స్వామికి అడిషనల్ కలెక్టర్ అర్చకుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాన్ని సందర్శించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అల్లాని రామోజీరావు అడిషనల్ కలెక్టర్ ను ఘనంగా సన్మానించగా అర్చకులు ఆశీర్వచనాలతో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో తాసిల్దార్ దేవదాస్ ఆర్ఐ జయప్రకాష్ నారాయణ కార్యదర్శి ఉమామహేశ్వర్ స్థానిక నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులుగా డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి నియామకం ఎంతో హర్షణీయం!

హైదరాబాద్, (భారత్ శక్తి) సెప్టెంబర్ 21 : చౌడూరి కళా పీఠము వ్యవస్థాపక అధ్యక్షుడు చౌడూరి నరసింహా రావు, భవానీ సాహిత్య వేదిక అధ్యక్షుడు డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులుగా డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి ని రాష్ట్ర ప్రభుత్వం నియమించడం ఎంతో హర్షణీయ మైనదని చౌడూరి కళాపీఠము వ్యవస్థాపక అధ్యక్షుడు చౌడూరి నరసింహా రావు, భవానీ సాహిత్య వేదిక అధ్యక్షుడు డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ లు అభిప్రాయపడ్డారు. వారు శనివారం నాడు రవీంద్ర భారతి ఆవరణలోని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ కార్యాలయంలో డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డిని మర్యాదాపూర్వకంగా కలిసి, చౌడూరి నరసింహా రావు రచన "స్ఫూర్తి కిరణాలు", డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ సంకలనాలు "స్మరించుకుందాం!" "భూమిక" పుస్తకాలు శాలువా కప్పి డాక్టర్ నరసింహారెడ్డిని సన్మానించారు. స్వతహాగా సాహితీ వేత్త, బహు గ్రంథ కర్త, సహృదయులు అయిన డాక్టర్ నరసింహా రెడ్డి హయాంలో భాషా సాంస్కృతిక రంగాలు ఇంకా అభివృద్ధి చెందుతాయని భావిస్తూ, తెలంగాణ లోని కవులు, కళాకారులకు, సాహితీ సంస్థలకు మంచి ప్రోత్సాహం లభించగలదని ఆ సాహితీ సంస్థల అధినేతలు తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



## సెంట్ పీటర్స్ హైస్కూల్ లో బతుకమ్మ సంబరాలు




ఉమ్మడి వరంగల్ బ్యూరో,(భారత శక్తి)సెప్టెంబర్21: తెలంగాణ సాంప్రదాయం ప్రకారంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించుకుంటున్నామని సెంట్ పీటర్స్ హైస్కూల్ (సి.బి. ఎస్. సి) కరస్పాండెంట్ జయపాల్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండలోని సెంట్ పీటర్స్ హైస్కూల్ లో నిర్వహిస్తున్నటువంటి బతుకమ్మ సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా పాఠ శాలలో సాంప్రదాయం ప్రకారంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించుకుంటామని అన్నారు. మన బతుకమ్మ పండుగ సంబరాలను చూసి ఇతర దేశాలలో కూడా ఎంతో ఆనందంగా జరుపుకుంటున్నారని అన్నారు. బతుకమ్మ ఆటపాటలతో విద్యార్థులు సంతోషంగా బతుకమ్మ సంబరాల ను ఆరాధించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ది గ్లోబల్ మైండ్స్ స్కూల్లో బతుకమ్మ సంబరాలు



ఉమ్మడి వరంగల్ బ్యూరో,(భారత శక్తి)సెప్టెంబర్21: శనివారం హన్మకొండ ఇంద్ర నగర్ లోని గ్లోబల్ మైండ్స్ స్కూల్ చైర్మన్ పట్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో. తెలంగాణ సాంప్రదాయం ప్రకారంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించుకుంటున్నామని స్కూల్ ప్రిన్సిపల్ ఆసియా ఫారుకి అన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.ప్రతి సంవత్సరం మా గ్లోబల్ మైండ్స్ స్కూల్లో సాంప్రదాయం ప్రకారంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించుకుంటామని అన్నారు. మన బతుకమ్మ పండుగ సంబరాలను చూసి ఇతర దేశాలలో కూడా ఎంతో ఆనందంగా జరుపుకుంటున్నారని అన్నారు. మన సాంప్రదాయాలు పండుగల విశిష్టత విద్యార్థినిలకు తెలియజేయాలని ఉద్దేశంతో ప్రతి పండుగ కార్యక్రమం మా స్కూల్లో నిర్వహిస్తున్నామని అన్నారు. బతుకమ్మ ఆటపాటలతో విద్యార్థులు సంతోషంగా బతుకమ్మ సంబరాల ను ఆరాధించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్చార్జి ప్రసాద్,డీన్ కళ్యాణ్ రామ్, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ఉపాధ్యాయులు ఉపాధ్యాయనీయులు, విద్యార్తులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో జాబు మేళ



కామారెడ్డి జిల్లా, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 21: కామారెడ్డి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగములలో ఉద్యోగములు కల్పించేందుకు ఈ నెల 23.09.2025 మంగళవారం రోజున ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నము 2 గంటల వరకు కలెక్టరేట్ లోని మొదటి అంతస్తు లో గల రూమ్ నెంబర్ 121 లోని జిల్లా ఉపాది కల్పనాది కార్యాలయం కామారెడ్డి నందు జాబు ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాది కల్పనాధికారి శ్రీ ఎం. రజనికిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ /కామారెడ్డి లోని ప్రముఖ కంపనీ ZEENCARE HEALTHTECH. Pvt. Ltd, PLUSE ONE Hospitals ! Medical Loans ఇట్టి కంపనీలో Sales Officers, Field & Operations. 240 ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేలా నిర్వహించబడును. Salary 20,000 +5,000 travel Allowance + Incentives + Medical Benefits కలవు. వయసు 18–30years% ఉండవలెను. Team Leaders Field & Operations. Vacancies 24. 3-4 Years Exp in LAP, NBFC, Medical, Loans and Banking. Age 24-36. Salari 35.000+5000 Travel Allowance+Medical Benefits. Qualification Any Degree. ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేలా నిర్వహించబడును.మోటారు సైకిల్ తప్పనిసరి నిరుద్యోగ యువతీ / యువకులు అర్హులు. ఈ జాబ్ ఇంటర్వ్యూ కు హాజరు అయ్యే వా రు, 2సెట్లు బయో డేటా తో పాటు విద్యార్హత సర్టిఫికెట్లు మరియు ఆధర్ కార్డు, ఫోటోలతో హాజరు కావాలని సూచించారు. మరింత సమాచారం కోసం 8074696931%ఒ%, 7671974009. ఫోన్ నెంబర్ సంప్రదించగలరు.

## మంజీరా బ్యారేజ్ ను పర్యాటక పర్యావరణ కేంద్రంగా మారుస్తాం

- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య
- మంజీరా బ్యారేజ్ ను సందర్శించిన కలెక్టర్
- మంజీరా వైల్డ్ లైఫ్ శాంక్చురి సందర్శన



సంగారెడ్డి, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 21 : సంగారెడ్డి జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న మంజీరా బ్యారేజ్ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా పర్యావరణ పరిరక్షణ విద్య కేంద్రంగా తీర్చిదిద్దడానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు.శనివారం సంగారెడ్డి కులబ్ గూర్ సమీపంలో ఉన్న మంజీరా బ్యారేజ్ ను, మంజీరా డ్యాం వైల్డ్ లైఫ్ శాంక్షన్వరి ని జిల్లా కలెక్టర్ సదర్శించారు. ఈ వైల్డ్ లైఫ్ శాంక్చురీ ని హెచ్ఎం డబ్ల్యూ ఎస్ %ఒ% ఎస్ ఎస్ బి నియంత్రణలో ఉన్నట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా వైల్డ్ లైఫ్ శాంక్చురి ప్రాంతాన్ని కలెక్టర్ పూర్తిగా తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి సి . శ్రీధర్ రావు, నీటిపారుదల శాఖ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జై భీమ్, హెచ్ఎం డబ్ల్యూఎస్ %ఒ% ఎస్ బి డిప్యూటీ జనరల్ మేనేజర్ అజిజుద్దీన్, ఫారెస్ట్ రేంజ్ అధికారి దేవుళ్ళ సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మంజీరా బ్యారేజ్ నీటిమట్టం పూర్తి స్థాయికి చేరుకున్నదని నాలుగు క్రస్టు గేట్ల ద్వారా నీటిని కిందెల కిందికి విడుదలవుతున్న విషయాన్ని కలెక్టర్ గమనించారు అనంతరం కలెక్టర్ హెచ్ ఎం డబ్ల్యు ఎస్ %ఒ% ఎస్ బి పరిధి లోని ప్రాంతాలను పరిశీలించి వ్యర్థం జలాలను నిలువచేసి శుద్ధి చేయడానికి ఏర్పాటు చేసిన చిన్న చెరువును పరిశీలించారు. మంజీరా బ్యారేజ్ ప్రాంతాన్ని భవిష్యత్తులో పర్యాటక పర్యావరణ విద్యార్థులు సంబంధ విషయ కార్యక్రమాలునిర్వహించడానికి అనువుగా మార్చేందుకు అవసరమైన ప్రతిపానుల సిద్ధం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## గీతంలో ఘనంగా హౌస్ కీపర్స్ వారోత్సవాలు

### పోటీల విజేతలకు బహుమతులు, ఉత్తమ పనితీరుకు అవార్డుల ప్రదానం




సంగారెడ్డి, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 21 హైదరాబాదు, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని ఆతిథ్య విభాగం సెప్టెంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు అంతర్జాతీయ హౌస్ కీపర్స్ వారోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించింది. ప్రాంగణాన్ని పచ్చగా, పరిశుభ్రంగా, ప్రతిరోజూ స్వాగతించేలా చేసే వెలుగులోకి రాని హీరోలయిన హౌస్ కీపింగ్ సిబ్బంది అంకితభావం, కృషిని గుర్తించి, వారిని సముచిత రీతిలో సత్కరించింది.తరచుగా తెరవెనుక పనిచేసే హౌస్ కీపింగ్ నిపుణులు ప్రాంగణంలో నిజమైన సూపర్ హీరోలు. ఆయా ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడం, స్థిరత్వాన్ని ప్రోత్సహించడం, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది.. ఇలా అందరూ వృద్ధిలోకి వచ్చే వాతావరణాన్ని సృష్టించడంలో వారు అలుపెరగని సేవలను అందిస్తుంటారు. గీతంలో పనిచేసే హౌస్ కీపింగ్ సిబ్బంది అంకితభావం, నిత్యం ఓపికగా చేసే పనికి కొంత విరామం ఇచ్చి, ఒక మధుర జ్ఞాపకంగా నిలిచేలా ఈ వారోత్సవాలు పనిచేశాయి. ఈ సందర్భాన్ని గుర్తుంచుకోవడానికి, హౌస్ కీపింగ్ సిబ్బందిలో నిబిడీకృతంగా ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఆకర్షణీయమైన పోటీలు, థీమ్ ఆధారిత సవాళ్లను నిర్వహించారు. మ్యూజికల్ చైర్స్, ఇన్ అండ్ అవుట్, బకెట్ బాల్, బిస్కెట్ బాల్, వాటర్ రీఫిల్లింగ్, బెలూన్ బ్రేకింగ్, పేపర్ కప్, బెడ్ మేకింగ్ పోటీలు వంటి సరదా కార్యకలాపాలు ఈ వేడుకలకు మరింత వన్నె తేవడంతో పాటు, వారి ఉత్సాహాన్ని రెట్టింపు చేసి, ఇతరులతో స్నేహ భావాన్ని పెంపొందించాయి.సేవా మైలురాళ్ళు, సంవత్సరాల అంకితభావం, అత్యుత్తమ సహకారాలను గుర్తించే అవార్డుల ప్రదానోత్సవంతో ఈ వేడుకలు విజయవంతంగా ముగిశాయి. అసాధారణ సేవలను అందించిన వారికి 'ఈ యేడాది ఉత్తమ పనితీరు కనబరచినవారు' పేరిట ప్రత్యేక అవార్డులను కూడా ప్రదానం చేశారు.గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ విజేతలను సత్కరించడంతో పాటు హౌస్ కీపింగ్ బృంద పనితీరు, అవిశ్రాంత కృషిని బహుదా ప్రశంసించారు.

## స్మార్ట్ కిడ్జ్ లో అంబరాన్నంటిన బతుకమ్మ పూల సంబురం

- చప్పట్లతో,కోలాట నృత్యాలతో ఆడి పాడిన విద్యార్థులు
- తెలంగాణ పూల పండుగ బతుకమ్మలతో చిన్నారుల సందడి







ఖమ్మం ప్రతినిది,(భారత శక్తి) సెప్టెంబర్ 21: పూలను దేవతగా భావించి పూజలు అందించే బతుకమ్మ పండుగ సంబరాలు స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం చిన్నారుల ఆనందోత్సవాలతో ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులంతా సాంప్రదాయ వస్త్రధారణలో బతుకమ్మ వేడుకలలో హుషారుగా పాల్గొన్నారు. బతుకమ్మలను పలురకాల పూలతో అందంగా పేర్చి తమ తమ ఇళ్ల నుంచి ప్రత్యేక వస్త్రధారణలతో పాఠశాలకు చేరుకొని బతుకమ్మలను ఉంచి వలయాకారంగా చప్పట్ల తాళాలతో, బతుకమ్మ గేయాలతో ఉత్సాహంగా పూల సంబురాలు నిర్వహించారు. తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకంగా పరిమితమైన ఈ సంబురాలను పాఠశాలలో అంబరాన్ని అంటేలా నిర్వహించారు. కోలాటం నృత్యాలతో పాఠశాలలో హోరెత్తించారు. ఔషధ గుణాలు కలిగిన పూలను అందంగా, నేర్పుగా బతుకమ్మలను పేర్చడంతో పాఠశాల చిన్నారులు ఆనందోత్సవాలతో వేడుకలలో మురిసిపోయారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ అనాది కాలంగా తెలంగాణ గౌరవ ప్రతిష్టలను బతుకమ్మ సంబురాలు ఇనుమడింప చేస్తున్నాయని పేర్కొన్నారు. ఆడపడుచుల, చెరువుల పండగగా బతకమ్మ వేడుకలను ప్రకృతి రమణీయతతో ఈ ఉత్సవాలను ఇంటింటా నిర్వహించుకునే పూల సంబురం తెలంగాణ ఖ్యాతిని దశదిశలా చాటి చెబుతున్నదని తెలిపారు. ఔషధ గుణాలున్న పూలతో ఎంగిలిపూల బతుకమ్మతో మొదలుకొని సద్దుల బతుకమ్మ దాకా తొమ్మిది రోజులపాటు పలు రకాల ఫలహారాలతో ఒకరికొకరు ఆత్మీయంగా,సమైక్యంగా ఉంటూ తమ ఆనందాలను పంచుకునే ప్రత్యేక సంబరాలు బతుకమ్మ వేడుకలలో అందరినీ ఉత్సాహంగా ఉంచుతున్నాయన్నారు. తమ పాఠశాలలో తెలంగాణ ప్రత్యేక సంబురం బతుకమ్మ వేడుకలను నిర్వహించడం ద్వారా మన తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను పాఠశాల విద్యార్థులకు తెలియజేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ విద్యానికేతన్ లో ఘనంగా బతుకమ్మ సంబురాలు



సంగారెడ్డి,(భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 21: సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీలో ని ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ లో శనివారం సాంప్రదాయ పూల పండుగ బతుకమ్మ సంబరాలను విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు స్వయంగా వివిధ రకాల పుష్పాలతో బతుకమ్మను అందంగా అలంకరించి ఆటపాటలతో బతుకమ్మ ఉత్సవాలను ఆనందభరితంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతి చరిత్ర వారసత్వానికి ప్రతీకలన్నారు. ప్రతిభా పాఠశాలో విద్యార్థులు నిర్వహించిన బతుకమ్మ సంబరాలు పలువురుని విశేషంగా అలరించాయి. కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ పోటీలలో అల్ఫోర్స్ ప్రతిభ

కరీంనగర్, సెప్టెంబర్ 21(భారత శక్తి):



విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పట్ల పరిపూర్ణంగా అవగాహన కల్పించాలని, పర్యావరణం సంరక్షించడం వలన కలిగేటువంటి లాభాలను విద్యార్థులకు పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగా చాలా స్పష్టంగా సంగ్రహంగా తెలియపరచవలసిన అవకాశం చాలా ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తెలియజేసారం నగరంలోని వావిలాలపల్లిలో గల అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ నెక్స్ట్ లో వ్యాసరచన పోటీల విజేతల బహుమతుల ప్రధానం జరిగింది.గురువారం జరిగిన సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడుత నేటి సమాజంలో కాలుష్యం ప్రధాన సమస్యగా మారిందని కాలుష్యం వలన భావితరాలకు ఉపయోగపడే అటువంటి వనరులు తరిగిపోవడం మరియు దొరకకపోవడం చాలా భయాందోళనకు గురి చేసే విషయమని తెలుపుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని సంరక్షించాలని, చర్యలను పాటించి పర్యావరణ కాలుష్యాన్నీ నివారించాలని తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు వివిధ రకాల ప్రతిభ పాటవ పోటీలను నిర్వహిస్తూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను ప్రధానం చేయడం గొప్ప సాంప్రదాయంగా వస్తుందని చెప్పారు. ఇందులో భాగంగా బీఎస్ఎ- హర్కులస్ కంపెనీ సంయుక్తంగా నిర్వహించినటువంటి వ్యాసరచన పోటీలలో పాఠశాలకు చెందినటువంటి జి.ఋషిగ్న, 8వ తరగతి, బాలికల విభాగంలో మరియు బాలుర విభాగంలో జి. రుషికేష్ 8వ తరగతి అత్యుత్తమ ప్రతిభను కనబరచడమే కాకుండా జిల్లాస్థాయిలో ఉత్తమ ర్యాంకులను కైవసం చేసుకొని సైకిళ్లను గెలుచుకోవడం సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిఎస్ఏ- హర్కులస్ కంపెనీ ప్రతినిధులు శంకర్ , జాన్, పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## మహిళ విద్యార్థులకు అండగా ఉంటా

- కాంగ్రెస్ పార్టీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి
- మహిళా డిగ్రీ కళాశాల హాస్టల్ సందర్శించిన టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



సంగారెడ్డి,(భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 21: గత పదేళ్ల కాలంలో పార్టీ అధికారంలో లేదని దీంతో ప్రజలకు నష్టం జరిగిందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. శనివారం సంగారెడ్డి ప్రభుత్వం మహిళా డిగ్రీ కాలేజీనీ టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలతో కలిసి జగ్గారెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. హాస్టల్ గదిలో 12 మంది అమ్మాయిలు ఉండేలా విశాలంగా నిర్మించాలని అధికారులకు సూచించారు. ఒకేసారి వెయ్యి మంది కూర్చొని భోజనం చేసేలా డైనింగ్ హాల్ డిజైన్ చేయాలన్నారు. క్లాస్ రూమ్ స్లాష్ రూమ్స్ లైబ్రరీ కంప్యూటర్ ల్యాబ్ సైన్స్ ల్యాబ్ ఆడిటోరియం ప్రతిపాదనలు కూడా సిద్ధం చేయాలన్నారు. అక్టోబర్ 10 వరకు ఎస్టిమేషన్లో డిజైన్లు సిద్ధం చేసేలా కార్యాచరణ రూపొందిస్తే సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు దామోదర నరసింహ, శ్రీధర్ బాబు వివేక్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. నిర్మల జగ్గారెడ్డి ఇక్కడే చదివారని, తాను కూడా స్టూడెంట్ లీడర్ గా ఉన్న రోజుల్లో ఇదే కాలేజీకి వచ్చేవాడినని గుర్తు చేసుకున్నారు. ఆనాడు ర్యాగింగ్ నిర్మూలన కోసం నాగలక్ష్మి అని అమ్మాయి పోరాటం చేసిన ఉదాంతాన్ని గుర్తుచేస్తూ ఆత్మహత్య చేసుకున్న సంఘటన తోనే మహిళా డిగ్రీ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాగా గత పదేళ్ల కాలంలో పార్టీ అధికారంలో లేదని ఉమ్మడి రాష్ట్రంలో ఎంత చేయాలో అంతగా చేశానని పేర్కొన్నారు. కానీ ప్రజలకు పదేళ్లు నష్టం జరిగిందన్నారు. రాజకీయాల మీద పెద్దగా ఆశ లేదని పార్టీ అధికారంలో ఉందని సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు తాను చెప్పింది విని అభివృద్ధి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. కేవలం ఒక వ్యక్తిగా ఇక్కడికి వచ్చానని సంస్థను కాపాడే పని కోసమే పాటు పడతానన్నారు. స్థానికంగా ఉండే తాను సమస్యలను చాలెంజిగా తీసుకొని కాలేజీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని జగ్గారెడ్డి పేర్కొన్నారు. కాలేజీ అభివృద్ధి చెందితే 1000 మంది చదివే ఆస్కారం ఉంటుందన్నారు. తద్వారా పేద విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని కాలేజీ డిజైన్ చేయాలని అధికారులను కోరారు. అదనపు భవనం కళాశాల కొత్త భవనాలకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను కోరారు.

భారత శక్తి



## తెలంగాణ సంస్కృతి బతుకమ్మ



తెలంగాణ సంస్కృతి బతుకమ్మ తెలంగాణ పేరు చెప్పగానే గుర్తుకు వచ్చే పండుగ బతుకమ్మ. తొమ్మిది రోజులపాటు రోజుకో తీరున బతుకమ్మను పూలతో పేరుస్తూ జరిపే పండుగ వేల ఏళ్ల చరిత్ర ఉన్న ఈ పండుగ వెనుక కూడా అనేక కథలు ఉన్నవి. చోళ రాజు అయిన ధర్మంగదునికి 100 మంది కుమారులు పుడతారు. వారందరూ యుద్ధంలో మరణిస్తారు. వారికి చాలా కాలం తర్వాత లక్ష్మీదేవి అనుగ్రహంతో వారికి ఆడపిల్ల పుడుతుంది. పుట్టక పుట్టక పుట్టిన పిల్లకు బతుకమ్మ అని పేరు పెట్టి నూరేళ్లు బతకాలని ఆశీర్వదిస్తారు. ఆ అమ్మాయే బతుకమ్మ గా పూజలు అందుకున్నది. గునుగు, చామంతి, తంగేడు, తోక చామంతి, ఎర్రగన్నేరు, గడ్డి పువ్వు, బంతి ముద్దబంతి, రకరకాల పువ్వులను సేకరించి బతుకమ్మను పేరుస్తారు. బతుకమ్మ పైన పసుపు ముద్దను నిలిపి గౌరీ దేవిగా పూజలు చేస్తారు. బతుకమ్మ ప్రకృతితో ముడిపడిన పండుగ. పువ్వులను పూజించే సంస్కృతి తెలంగాణకే దక్కింది. తొమ్మిది రోజులు తొమ్మిది పేర్లతో బతుకమ్మను కొలిచేదరు. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ అని పిలుస్తారు. ఆరోజు నువ్వులు బెల్లం చక్కెర నైవేద్యంగా పెడతారు. రెండవ రోజు అటుకుల బతుకమ్మ ఆరోజు పప్పు బెల్లం అటుకులు ప్రసాదం చేస్తారు. మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మ గా పిలుస్తారు. ముద్దపప్పు బెల్లం ప్రసాదంగా చేస్తారు. నాలుగవ రోజు నానే బియ్యం బతుకమ్మ, ఐదవ రోజు అట్ల బతుకమ్మ, ఆరో రోజు అలకల బతుకమ్మ, ఆరో రోజును ( అర్రేమి అంటారు ) ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదవ రోజు వెన్నెముద్దల బతుకమ్మగా పిలుస్తారు. 9వ రోజున సద్దుల బతుకమ్మగా పిలుస్తారు. బతుకమ్మ పండుగ ఏ వాడకు ఆ వాడవాళ్ళు వాళ్ల వాకిళ్లలో గ్రామంలో కీలక ప్రదేశంలోనూ బతుకమ్మలను పెట్టి చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ ఆడుకుంటారు. బతుకమ్మ ఆటలు ఒక ప్రత్యేకత ఉన్నది. ఓ పద్ధతి ప్రకారం అడుగులు వేస్తూ చప్పట్లు కొడుతూ గుండ్రంగా తిరుగుతూ ఆటపాటలతో బతుకమ్మ ఆటలు ఆడుతూ ఉంటారు. బతుకమ్మ పాటలో గొప్ప సాహిత్యం ఇమిడి ఉంటుంది. బతుకమ్మ పాటలు ఎంతో ప్రసిద్ధిగాంచినవి ఆయా ప్రాంతాల ఆచారాలు పేర్లు అలవాట్లు భాషను కలుపుకొని ప్రాంతీయ కథలతో ఉయ్యాలో గౌరమ్మ అని వలలో అని వెన్నెలలో మాటలను చివరన చేరుస్తూ పాటలు పాడుతారు. సద్దుల బతుకమ్మ దసరాకు ఒకటి రెండు రోజుల ముందు సద్దుల బతుకమ్మను జరుపుకుంటారు. సద్దుల బతుకమ్మ రోజు కుటుంబ సభ్యులంతా ఇంట్లోనే ఉంటారు. బతుకమ్మను పెద్దగా పేర్చుకుంటూ పండుగకు ఆడపడుచులు కొత్త బట్టలు ధరిస్తారు. సద్దుల బతుకమ్మ రోజు గ్రామంలో ఉండే ప్రధాన ప్రదేశం దగ్గర బతుకమ్మలను పెట్టి అందరూ ఆడుతారు. బతుకమ్మ ఆడిన తర్వాత బతుకమ్మని ఎత్తుకొని సద్దులు తీసుకొని ఆడుకున్న తర్వాత చెరువుకు దగ్గరికి వెళ్తారు. జొన్న పిండి మక్కా పిండి బెల్లం పెసరపిండి నెయ్యితో చేసిన మలీల సత్తుపిండి దోసకాయ పెసరపప్పు బెల్లం తో సద్దులను తయారు చేస్తారు. చెరువు దగ్గర బతుకమ్మను దించి మరొకసారి ఆడుకొని చెరువులో సాగనంపుతారు. పాటలు పాడుకుంటూ చెరువుల నిమజ్జనం చేస్తారు. తర్వాత తెచ్చిన సద్దులను ఒకరికొకరు పంచుకుంటారు. బతుకమ్మనీళ్ళలో వదలను కూడా ఒక పద్ధతి ప్రకారం చేస్తారు. మోకాలి లోతు నీటి వరకు వెళ్లి నీటిపై బతుకమ్మ నుంచి ఏమాత్రం బతుకమ్మ చెదరకుండా. ఓడుపుగా వదిలి ఇత్తడి తాంబూలాన్ని పక్కకు తప్పిస్తారు. తిరిగి వస్తారు. తెలంగాణ ఉద్యమంలో కూడా బతుకమ్మ ప్రస్తావన ఆటపాటలతో ఉద్యమం జరిగింది. బతుకమ్మ ఆటపాటలతో స్త్రీలను భాగస్వామ్యం చేసింది. అందరినీ ఒకటి చేసే బంగారు బతుకమ్మ పండుగ.

రచన
దేవులపల్లి రమేశ్
సిద్దిపేట, నంగునూర్
9963701294

## నమ్మకమే విజయానికి మొదటి మెట్టు

మనుషుల్లో గెలవాలన్న
తపన గెలువగలననే
నమ్మకం నిరంతర సాధన
సంకల్పం ఉంటే
ప్రపంచంలో దేన్నైనా
సాధించవచ్చు
నమ్మకమే విజయానికి
తొలి మెట్టు నమ్మకం కొంటే
దొరకదు అవగాహన శ్రద్ధ
నమ్మకానికి పుట్టినిల్లు

తన మీద తనకు నమ్మకం
తన లక్ష్యసాధన మీధ స్పష్టత
ఉన్నోడికి గతం గురించి బాధ
భవిష్యతు మీద భయం ఉండదు

నమ్మకాన్ని పొందడం సులభం
కాని నమ్మకాన్ని కలకాలం
నిలబెట్టుకోవడం కష్టం

నమ్మకం జీవితానికి సారధి
నమ్మకం జీవితానికి వారధి
నమ్మకం ప్రేమకు పెన్నిధి
నమ్మకం స్నేహానికి సన్నిధి
నమ్మకం అమ్మలా ప్రేమిస్తూ
నాన్నలా కాపాడుతుంది
నమ్మకం మానవతకు
ప్రాణం లాంటిది
సామాజిక సమతకు
దిక్సూచిజి

నమ్మకం ఉన్న మనిషి
ఆత్మీయుల గుండెల్లో
కల కాలం నిలిచిపోతాడు

మనిషి తన జీవిత ఆకాంక్షలు
తీర్చుకోవడానికి కొత్త పనులు
ప్రయత్నాలు మొదలు పెడతాడు
మూస పద్ధతులు సాంప్రదాయ
పద్ధతులు కాదని ప్రయత్నిస్తే
సమాజం నుండి నిరాకరణ
నిరుత్సాహం అవమానాలు
అనుమానాలు ఎదురౌతాయి
కొత్త పద్ధతులు పాటించేవారిని
ఎవ్వరు విశ్వసించరు

మనిషికి తనపై తనకు
నమ్మకం కలగాలి
నమ్మకం కార్యసాధన
నిరంతర కృషి సంకల్ప బలం
తోడు కావాలి అప్పుడు
విజయం సిద్ధిస్తుంది

అప్పుడు సమాజం నుండి
ఆదరణ ఆమోదం వస్తుంది
మనం కొత్తగా పనులు
ప్రారంభించినపుడు
ప్రయత్నాలు చేసినపుడు
ఇతరుల నమ్మకాన్ని
ప్రోత్సాహాన్ని ఆశించవద్దు
మనశక్తి సామర్థ్యాలే
మన విజయానికి గీటురాళ్ళు

మనపై మనకు నమ్మకం
ఉండడమే మనలను
విజేతగా నిలుపుతుంది



నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం
కరీంనగర్
9440245771

# అవగాహనతో అల్జీమర్స్ అదుపు

ప్రపంచ మానవాళిని పీడిస్తున్న అనారోగ్య సమస్యల్లో "అల్జిమర్స్" వ్యాధి ప్రమాదకరమైంది .వైద్యశాస్త్రానికి గొప్ప సవాల్ గా పరిణమించింది. అల్జీమర్స్ వ్యాధి అనేది చిత్తవైకల్యం యొక్క రూపం ఇది వ్యక్తి యొక్క మెదడు జ్ఞాపకశక్తి ఆలోచనలను ప్రభావితం చేస్తుంది. ఇది నాడీ సంబంధిత వ్యాధి. ఈ వ్యాధిని ప్రారంభంలో గుర్తించకపోవడం వల్ల అల్జీమర్స్ వ్యాధికి గురై అనేకమంది మృత్యువాత పడుతున్నారు.

లిప్రపంచ వ్యాప్తంగా అల్జీమర్స్ వ్యాధిగ్రస్తుల సంఖ్యలి ప్రపంచ వ్యాప్తంగా అల్జీమర్స్ వ్యాధికిగురైన వారు 2.4 కోట్ల మంది ఉన్నారని అంచనా. 2050 నాటికి ఈ వ్యాధితో బాధపడే వారి సంఖ్య 13.5 కోట్లకు పెరిగే ప్రమాదం ఉందని ఆరోగ్య అధ్యయనాలు తెలియజేస్తున్నాయి .ఈ వ్యాధితో బాధపడుతున్న వారిలో ఎక్కువ 60 ఏళ్ల వయసు పైబడిన వారేనని తేలింది . యుక్త వయసులో 40 నుండి 50 ఏళ్ల వయసు వారు కూడా అల్జీమర్స్ వ్యాధి లక్షలనాలతో జీవిస్తున్నారని అంచనాలుతెలుపుతున్నాయి

అల్జీమర్స్ ఒక న్యూరాలజికల్ డిజార్డర్ మరియు మెదడు సంకోచం సెల్స్ డై వంటి సమస్యలకు కారణం అవుతుంది. పరిష్కార ఇతర ఆలోచన సామర్థ్యాలు కోల్పోవడం జరుగుతుంది .ప్రపంచ ఆరోగ్య సంస్థ వ్యాధి వల్ల అమెరికాలో ఏడవ మరణానికి దారి తీసే వ్యాధిగా గుర్తించినట్లు అధ్యయనాలు తెలియజేస్తున్నాయి 65 ఏళ్ల కంటే ఎక్కువ వయసు ఉన్నవారుఅల్జీమర్స్ వ్యాధితో మరణిస్తున్నారు .ఈ వ్యాధి 65 సంవత్సరాలు వృద్ధులకు ఎక్కువగా ప్రభావితం చేస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిశోధన ప్రకారం ఈ వ్యాధి 30 లేదా 40 ఏళ్ల లోపు వయసు వారిని కూడా ప్రభావితం చేస్తుంది. 65 సంవత్సరాల వయసు దాటిన ప్రతి 9 మందిలో ఒకరు వ్యాధికి గురి అయ్యే అవకాశం ఉందని తాజాగా అధ్యయనాలు తెలుపుతున్నాయి 60 ఏళ్ల వయసు వారిలో ఈ లక్షణాలు కనిపిస్తున్నాయని అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. కేవలం వృద్ధులకు మాత్రమే పమితం కాలేదు 40బి 50 ఏళ్ళ మధ్య వయసులో వారి లో కనిపించే దాన్ని మతిమరుపు గాను లేక ఒత్తిడిగాను మానసిక కుంగుబాటు గా గుర్తిస్తున్నారు. మహిళల్లో ఈవ్యాధిని మెనొాఫాజ్ లక్షణాలతో భావిస్తున్నారు . వయసు పైబడిన వారికి జ్ఞాపకశక్తి తగ్గడం ఈ వ్యాధి ముదిరితే ఆలోచించడం తినడం' మాట్లాడటం వ్యక్తి సాధారణసహజ సామర్థ్యాలు కోల్పోతారు. వయసు పైబడిన వారిలో కొందరిలో అనివార్యంగా వస్తున్న వ్యాధి అల్జీమర్స్ ఈ వ్యాధిని గుర్తించడానికి 10 సంవత్సరాలు పట్టవచ్చు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 21న ప్రపంచ అల్జీమర్స్ డే ను ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహిస్తుంది.

లిప్రపంచ అల్జీమర్స్ డే 2024 థీమ్‌లి చిత్తవైకల్యంపై చర్యలు తీసుకోవడానికి సమయం అల్జీమర్స్ పై చర్య తీసుకోవడానికి సమయం.

నెవర్ టూఎర్లీ టూ నెవర్ర్ టు లేట్ వ్యాధి ప్రమాదాన్ని త్వరగా కనుగొనడం. వ్యాధి ప్రమాదాలను అడ్డుకోవడం. నిరోధాన్ని నొక్కి చెప్పడం. చిత్త వైకల్యం మీద అవగాహన చైతన్య సదస్సులు సమావేశాలు నిర్వహించడం. ఆల్జీమర్స్ వ్యాధికి కారణాలు లక్షణాలు వాటి తీవ్రత పట్ల అవగాహన కలిగిస్తుంది.అల్జీమర్స్ వ్యాధిని అదుపులో ఉంచడానికి సదస్సులు సమావేశాలు నిర్వహించి చైతన్యం కలిగిస్తుంది. మొదటిసారిగా 1906 లో జర్మన్ సైకియాట్రిస్ట్ న్యూరో పతాలోజిస్ట్ డాక్టర్ అల్జీమర్స్ అల్జీమర్స్ వ్యాధిని కనుగొన్నాడు. అసాధారణ మానసిక వ్యాధితో మరణించిన మహిళ మెదడు కణజాలంలో మార్పులు గమనించడం జరిగింది.



-2012 ల లో మొదటిసారి ప్రపంచ అల్జీమర్స్ డేలి నిర్వహించడం జరిగింది. వాస్తవానికి సెప్టెంబర్ మాసాన్ని అల్జీమర్స్ మాసంగాపిలుస్తారు.అల్జీమర్స్ వ్యాధికి చికిత్స లేదు. తాత్కాలికంగా వ్యాధి తీవ్రతను లక్షణాలను తగ్గించే ఔషధాలు అందుబాటులో ఉన్నాయి. అల్జీమర్స్ రోజున అల్జీమర్స్ అసోసియేషన్ ప్రపంచవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను 'సదస్సులు నిర్వహిస్తుంది.

-అల్జీమర్స్ గుర్తింపుబి అదుపు
అల్జీమర్స్ వ్యాధిని ప్రారంభంలో గుర్తించి మందులు వాడాలి. కుటుంబ సభ్యుల సహకారం?వల్ల అల్జీమర్స్ వ్యాధి పెరగటాన్ని జీవన నాణ్యత దిగజారి పోవటాన్నిఅదుపుచేయవచ్చు.

-సప్లమెంట్స్ వ్యాధి నివారణ
విటమిన్స్ 'బి ' సి ' ఇ 'ఫోలేట్
వంటి సప్లిమెంట్స్ తీసుకోవడం ద్వారా అల్జీమర్స్ వ్యాధి రాకుండా జాగ్రత్త పడాలి. పోషకాలతో కూడిన సప్లిమెంట్లు ఫలాలు ఆహారం వృద్ధులకు ఇవ్వడం ద్వారా వ్యాధులకు దూరంగా ఉంచవచ్చు. సప్లిమెంట్స్ వాడకం ద్వారా అల్జీమర్స్ నిరోధించడం సాధ్యం కాదు. కాని దాని తీవ్రతను తగ్గించవచ్చు.

-సులభమైన వ్యాయామాలులి టంగ్ ఎక్సర్సైజ్ 'బ్రైన్ ఆక్టివేట్ ఎక్సర్సైజ్ చేయడం ద్వారా అల్జీమర్స్ రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి.

-జాగ్రత్తలు
యుక్త వయసులో ఉన్నప్పుడు సమతుల ఆహారం తీసుకోవడం. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం. యోగ ' ధ్యానం చేయడం . చెడు అలవాట్లకు దూరంగా ఉండటం. ఆల్కహాల్ ' స్మోకింగ్ కు దూరంగా ఉండటం. ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించడం.

-అల్జీమర్స్ వ్యాధి పై చైతన్యం పెరిగిందిలి ఆధునిక కాలంలో ఎక్కువ మందికి రావడంతో ఆధునిక కాలంలో దీనికి చికిత్స అందు బాటులోకి రాలేదు. టంగ్ ఎక్సర్సైజ్ 'బ్రెయిన్ ఆక్టివేషన్ ఎక్సర్సైజ్ లాంటివి చేయడం చిట్కాలు చికిత్సలు ప్రచారంలో ఉన్నాయి.

-టంగ్ ఎక్సర్సైజ్ వల్ల బ్రేన్ ఆక్టివేషన్‌లి వల్ల అల్జీమర్స్ వ్యాధి రాకుండా జాగ్రత్త పడడం .అంతేకాకుండా ఒకవేళ వ్యాధి వచ్చిన ముధరకుండా అదుపు చేయవచ్చు.

-అద్దం ముందు నాలుక ఎక్సర్సైజ్
వ్యక్తి ఉదయం లేవగానే అద్దం ముందు నిలబడి నాలుకను నోటి నుంచి బయటకు పెట్టి కుడి వైపుకు ఎడమవైపుకు సాగదీయాలి. రోజు కనీసం 10 సార్లు చేస్తే మెదడులోని ప్రధాన భాగాలు ప్రేరేతమై అల్జీమర్స్ రాకుండా ఉంటుందని ఒక అంచనా.

గుంజీలు( బస్కీలు ) తీయడం 'బ్రెయిన్ యోగచేయడం వల్ల మెదడు యాక్టివేట్ అవుతంది.మెదడు చైతన్యవంతమై వ్యక్తి మేధస్సు మెరుగుపడుతుంది.

-వ్యాయామం సంతులిత ఆహారంలి క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం. సంతులిత ఆహారం 'శరీర బరువు తగ్గించుకోవడం. ధూమపానానికి' మద్యపానానికి దూరంగా ఉండడం.

-మెరుగైన జీవన శైలి

-ఉమ్మడి కుటుంబ వ్యవస్థ పునరుద్ధరణలి
ఆరోగ్యకరమైన జీవన విధానం .మెదడును ఆరోగ్యంగా ఉంచడానికి దోహదపడుతుంది. చెక్కర వ్యాధి బి 'పి పి అదుపులో ఉంచుకోవడం .చురుకైన సామాజిక సంబంధాలు కొనసాగించడం వల్ల మెదడు నాడీ కణాల మధ్య సంబంధాలు బలపడి మెదడు చురుకుగా పనిచేస్తుంది. ఇది వ్యక్తి ఆలోచన శక్తి దెబ్బతినకుండా ఉండడానికి దోహదపడుతుంది. పౌర
సమాజం 'వైద్యులు' ఆరోగ్య శాఖ' స్వచ్ఛంద సంస్థలు సామాజిక 'సాంస్కృతిక సంస్థలు' ప్రసార సాధనాలు ఎలక్ట్రానిక్ 'మీడియా' సోషల్ మీడియా అల్జీమర్స్ వ్యాధిని అదుపులో ఉంచడానికి ఆరోగ్యకర జీవన విధానం. మెరుగైన ఉమ్మడి కుటుంబ వ్యవస్థ పునరుద్ధరణ. ఆందోళన రహిత మెరుగైన సామాజిక సంబంధాల బలోపేతంతో అహ్లద కర సమాజ నిర్మాణంతో ప్రజలు ప్రభుత్వం అల్జీమర్స్ వ్యాధి రహిత సమాజ స్థాపనకు పునర అంకితం కావాలి.

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక కరీంనగర్ 9440245771

# దశాబ్దకాలపు నాలాలు

- పెరిగిన జనాభాకు సామర్థ్యం లేని కాలువలు
- నాలలపై కరువైన పర్యవేక్షణ
- మరమత్తులు చేపట్టాలన్న కాలనీవాసులు

కరీంనగర్, సెప్టెంబర్ 21(భారత శక్తి):
ఒకప్పటి పట్టణమే... మున్సిపాలిటీ....2005లో అప్గ్రేడ్ అయి కరీంనగర్ నగర పాలక సంస్థగా రూపాంతరం చెందింది..అ నగరమే కన్నారం...నగర పాలక సంస్థగా అప్గ్రేడ్ కానప్పటికీ మున్సిపాలిటీగా ఉన్నపుడు కేవలం 32 వార్డులతో 1లక్షా 50వేల జనాభాకు సరిపడా సామర్థ్యంతో అప్పుడు నిర్మించిన మురికి కాలువలె నగర పాలక సంస్థగా రూపాంతరం చెంది... 60డివిజన్ల తో 3లక్షలపైగా జనాభా నగరానికి అనుకోని ఉన్న గ్రామాలను విలీనం కావడంతో పెరిగిన అవే మురికికాలువలు కొనసాగుతు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారాయి.ఇళ్ల ముందు నుంచి మురికి నీరు ప్రవహిస్తుంటే ప్రమాదపుటంచునే ప్రజలు కాలం ఎల్లదిస్తున్నారు...

20నుంచి24 ఏళ్ల కిందట పట్టణానికి సరిపోయే విధంగా అధికారులు, కాంట్రాక్టులు నిర్మాణం చేశారు...అయితే ఆ మురికికాలువలు భారీ నుంచి అతిభారీ వర్షాలకు సరిపోయేది..వెరసి నగర జనాభా సైతం మూడు రెట్లు పెరిగింది...మున్సిపాలిటీగా ఉన్నపుడు నిర్మించిన మురికి కాలువలు పూర్తిగా శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారాయి. అయితే కరీంనగర్ లో ప్రస్తుతం కొద్దిసమయంలోనే అతి భారీ వర్షాలు కురిస్తే ఈ మురికి కాలువల సామర్థ్యం సరిపోకపోవడంతో రోడ్డుపైకి వరదల మురికినీరు ప్రవహించి నివాస గృహాల వద్దకు చేరడంతో జనాలు అనారోగ్యాలకు గురవుతున్నారు. అయితే అపూర్వ కాలేజ్ సమీపంలో మురికి కాలువల కూలి పోవడంతో వర్షాలు, స్టాం వాటర్ వల్ల మురికి లోపలి గోడ కూలిపోవడం వలన టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి కలెక్టర్ ఆఫీస్, అంబేద్కర్ స్టేడియం గుండా కోతిరాంపూర్ దెద్దులమ్మ కుంట వరకు చాలా ప్రజలకు ప్రమాదకర పరిస్థితి వున్నది.. ఈ మార్గంలో చాలా స్కూల్స్, కాలేజీలు, హెూటల్స్ ఉండడం వలన చాలా రద్దీగా ఉన్నందున ఎవరైనా పడితే మృతిచెందే అవకాశం ఉంది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని వెంటనే ఈ మురికికాలువలను మరమత్తులు చేయాలని నగర పాలక కమిషనర్ ను ప్రజలు కోరుతున్నారు.ప్రమాదకరంగా మారిన మురికికాలువలతో ప్రజల ప్రాణాలకు రక్షణ లేదని,పోతే తిరిగి రావని ఆవేదన





వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు కరీంనగర్ నగరంలో మరణాలు సంభవించలేదు, ఎక్కడైనా చిన్న చిన్న ప్రమాదాలు మాత్రమే జరిగినయనీ, గతంలో కాశ్మీర్ గడ్డ ఎం.అర్ గార్డెన్ దగ్గర ఒక చిన్నపాప మురికికలువలో కొట్టుకుపోయి మృతి చెందిన సంగతి తెలిసిందే...ఆ తర్వాత ఇంతవరకు కరీంనగర్ నగరంలో భారీ వర్షాలకు డ్రైన్ లో కొట్టుకపోయి చనిపోయిన సందర్భాలు లేవనీ, ఇది మెయిన్ రోడ్డుపైన ఉండి ప్రమాదకరంగా ఉందినీ, వెంటనే మర్మతులు చేసి డ్రైన్ ను పునరుద్ధరించి దానిపైన స్లాబ్ వేస్తే ప్రజలకు సౌకర్యంగా, ప్రమాదం లేకుండా ఉంటదనీ కోరుతున్నారు.

యాదగిరి సునీల్ రావుమాజీ నగర మేయర్నగర పాలక సంస్థ కరీంనగర్ మాట్లాడుతూనగర జనాభాకు అనుగుణంగా మురికికాలువలు నిర్మించాలని కలెక్టర్ ను కోరుతున్నామని చెప్పారు. నూతనంగా నిర్మించిన మురికికాలువల తో ఎక్కడ సమస్య రాలేదనీ. దశాబ్దపు కాలం నాటివి కావడంతో సామర్థ్య సరిపోకపోవడం లేదన తెలిపారు.. ఈ సమస్యను వెంటనే పరిశీలించి మురికికాలువలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

# 10 రోజులుగా బంద్ ఉన్న ఎం.ఎస్/లాంగర్ బీడీ కార్ఖణాలు పుణః ప్రారంభం

కామారెడ్డి జిల్లా, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 21: కామారెడ్డి జిల్లా కార్మికుల కోరిక మేరకు అనుకున్న టేకేదార్ కు బ్రాంచ్ ఇవ్వడం ఇది కార్మికుల విజయం, ముమ్మాటికీ తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, విజయం.సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఉన్న ఎం.ఎస్, లాంగర్ బీడీ సెంటర్ కలకుంట్ల, నారాయణ రావు పేట బ్రాంచ్ బీడీ కార్మికులకు టేకేదార్ చిన్న పొరపాటు చేయడం మూలంగా ఈ రెండు బ్రాంచ్ లు కంపెనీ స్వాధీనం చేసుకుని వారికి నచ్చిన టేకేదార్ కు ఇస్తామంటే, ఈ కార్మికులు పాత టేకేదార్ కే, ఈ బ్రాంచ్ ఇవ్వాలని,10 రోజులుగా పని బంద్ చేసి, టేకేదార్ కు కార్మికులు మద్దతు నిలిచారు. పాత టేకేదార్ బాల్ కిషన్ కు ఇవ్వాలని అంటే కంపెనీ ఒప్పుకోలేదు. కార్మికులు కంపెనీ చుట్టు తిరిగిన పని బంద్ చేసిన కంపెనీ ఒప్పుకోలేదు. తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం కార్మికులకు అండగా నిలిచింది. గత 3 వ రోజు నాడు సిద్దిపేట లాంగర్ బీడీ సెంటర్ మేనేజర్ ను 4, గంటల పాటు దిగ్బంధం చేయడం, ఎట్టకేలకు నిజామాబాదు లో ఉన్న ఎంఎస్ లాంగర్ బీడీ కంపెనీ హెడ్ ఆఫీసులో, కంపెనీ జనరల్ మేనేజర్, చర్చలకు పిలవడం జరిగింది. ఈ చర్చలో, కంపెనీ జనరల్ మేనేజర్, ఉమకాంత్, సత్య పాల్, ప్రితేష్ బాయి, కార్మికుల సమక్షంలో, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు, సిద్దిరాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నగరపు, యెల్లయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ముద్ర కోల్ ఆంజనేయులు,



సయ్యద్, బిఎల్ టీయూ, టేకేదార్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.తిరుపతి గౌడ్, సెంటర్ టేకేదార్లు టీ.రాజు, తదితరులు పాల్గొన్నారు.ఈ రెండు బ్రాంచ్ ల (కార్ఖణాలు) పాత టేకేదార్ బాల్ కిషన్, బార్య పేరుతో ఇవ్వడానికి బంద్ ఉన్న కార్ఖణాలు రేపటి నుండి పని ఇవ్వడానికి పై యాజమాన్యం ఒప్పుకుంది. ఇది కలకుంట్ల నారాయణరావు పేట్, కార్మికుల విజయం. తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, విజయం, ఇప్పటికే బీడీ కార్మికులు టేకేదార్లు ఆలోచించాలి, కార్మికుల పక్షాణ పోరాడే సంఘం బిఎల్ టీయూ, వైపు ఉండాలని విజ్ఞప్తి చేశారు.



# ఒమన్‌పై కొత్త స్ట్రాటజీ
# సూపర్ -4 సన్నద్ధత కోసమేనా?

ఆసియా కప్‌లో భారత్ తన చివరి లీగ్ మ్యాచ్‌ను ఆడేసింది. ఒమన్‌పై 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఒకదశలో ఒమన్ గెలుస్తుందేమోనన్న అనుమానం టీమ్ఇండియా ఫ్యాన్స్‌ను కలవరానికి గురిచేసింది. అయితే, అనుభవం లేమి కారణంగా ఒమన్ ఓటమిని చవిచూసింది. పసికూనపై భారత్ కొత్త స్ట్రాటజీని అమలుచేసింది. రాబోయే సూపర్-4 కోసం ప్రయోగాలు చేసింది. కాస్తలో మిస్‌ఫైర్ అయ్యే ప్రమాదం నుంచి బయటపడినా.. ఈ మూడు మార్పులు మాత్రం మున్ముందు మంచే చేస్తాయనేది క్రికెట్ విశ్లేషకుల అంచనా.

**సూర్య మెరుపులు చూద్దామని..**

సూర్యకుమార్ యాదవ్ క్రీజ్‌లోకి వచ్చాడంటే ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలే. మరి ఒమన్ బౌలర్ల పైనా అలాగే విరుచుకుపడతాడని అంతా భావించారు. కానీ, అలా జరగలేదు. ఓవైపు వికెట్లు పడుతున్నా.. అతడు మాత్రం క్రీజ్‌లోకి రాలేదు. ఎందుకు ఇలా చేస్తున్నారని? అభిమానుల్లో టెన్షన్ నెలకొంది. ఏమైనా గాయం అయిందా? అనే అనుమానాలూ వచ్చాయి. కానీ, టీమ్ఇండియా మేనేజ్‌మెంట్ ఆలోచన మాత్రం మరోలా ఉంది. సూర్య ఎలాంటి పరిస్థితుల్లోనైనా పరుగులు చేయగలడు. మిగతా బ్యాటర్లకు మరింత ప్రాక్టీస్ ఇచ్చేలా నిర్ణయం తీసుకుంది. అలాగే బ్యాటింగ్ ఆర్డర్‌లోనూ మార్పులు చేసింది. రనౌట్ల రూపంలో ఇద్దరు బ్యాటర్లు ఔట్ కావడం మినహా.. టీమ్ఇండియా మంచి స్కోరే చేసింది. సూపర్ -4లో పాక్, శ్రీలంక, బంగ్లాదేశ్‌తో తలపడాల్సి ఉంటుంది. ప్రతి పరుగు కీలకమవుతుంది. తొలి రెండు మ్యాచుల్లో సంజు బ్యాటింగ్ చేయలేదు. ఈసారి వచ్చిన ఛాన్స్‌ను అద్భుతంగా ఒడిసి పట్టాడు. తిలక్ వర్మ, అక్షర్ పటేల్ కూడా తాము ఏ స్థానంలోనైనా పరుగులు చేయగలమని నిరూపించారు. హర్షిత్ రాణా కూడా బ్యాట్‌తో చేదోడుగా నిలుస్తాననే నమ్మకం కలిగించాడు. సూర్య బ్యాటింగ్ చేస్తే స్కోరు బోర్డు 200ం చేరేదేమో కానీ.. మిగతా వారికి మ్యాచ్ ప్రాక్టీస్ దక్కకుండా పోయేది.

**వారికి విశ్రాంతి.. వీరికి ఛాన్స్**

సీనియర్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా)తోపాటు మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తికి మేనేజ్‌మెంట్ విశ్రాంతి ఇచ్చింది. ఇప్పటివరకూ బెంచ్‌కే పరిమితమైన అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణాకు ఛాన్స్ ఇచ్చింది. అర్ష్‌దీప్ వంద వికెట్ల క్లబ్‌లో చేరాడు. హర్షిత్ కూడా 'ఆల్‌రౌండ్' పాత్ర పోషించడం గమనార్హం. బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్‌లోనూ ప్రతిభ కనబరిచాడు. ఆదివారం పాకిస్థాన్‌తో మ్యాచ్‌కు అన్ని విభాగాలను సిద్ధం చేసినట్లైంది. క్యాచ్‌లనూ భారత ఫీల్డర్లు అద్భుతంగా ఒడిసిపట్టారు. అందుకు ఉదాహరణ హార్దిక్ పాండ్య. చివర్లో అతడు ఆ క్యాచ్‌ను పట్టకపోతే మ్యాచ్‌లో గెలవడం భారత్‌కు ఇంకాస్త కష్టమయ్యేది. ఈ మార్పులన్నీ రాబోయే మ్యాచులకు ఉపయోగపడతాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

## వరల్డ్ కప్ ముంగిట ఆఖరి వన్డే..
# పింక్ జెర్సీతో టీమ్ఇండియా

మరో పది రోజుల్లో మహిళల వన్డే ప్రపంచ కప్ ప్రారంభం కానుంది. మెగా టోర్నీకి సన్నాహకంగా ఆస్ట్రేలియాతో భారత్ మూడు వన్డేల సిరీస్ ఆడుతోంది. ఇప్పటికే 1-1తో సమంగా నిలిచిన ఇరుజట్లూ టైటిల్ కోసం మూడో వన్డేలో తలపడేందుకు సిద్ధమయ్యాయి. దిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియం దీనికి వేదికగా నిలిచింది. ఈక్రమంలో టాస్ నెగ్గిన ఆస్ట్రేలియా బౌలింగ్ ఎంచుకుంది. తొలి వన్డేను ఆసీస్ గెలవగా.. రెండో మ్యాచ్‌లో టీమ్ఇండియా ఘన విజయం సాధించింది.




**క్యాన్సర్‌పై అవగాహన కోసం..**

బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమానికి మద్దతుగా నిలిచేందుకు భారత మహిళా క్రికెటర్లు పింక్ జెర్సీ ధరించారు. దీనికి సంబంధించి బీసీసీఐ తన సోషల్ మీడియా ఖాతాలో ఓ వీడియోను పోస్టు చేసింది. అందులో కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్, ప్రతీకా రావల్, స్నేహ్ రాణా పింక్ జెర్సీలతో కనిపించారు.

**తుది జట్లు**

భారత్: ప్రతీకా రావల్, స్మృతీ మంధాన, హర్లీన్ డియోల్, హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), దీప్తి శర్మ, రిచా ఘోష్ (వికెట్ కీపర్), రాధా యాదవ్, అరుంధతి రెడ్డి, స్నేహ్ రాణా, క్రాంతి గౌడ్, రేణుకా సింగ్

ఆస్ట్రేలియా: అలీసా హీలే (కెప్టెన్/వికెట్ కీపర్), జార్జియా వోల్, ఎల్సీ పెర్రీ, బెత్ మూనీ, గ్రేస్ హారిస్, ఆష్లే గార్డెనర్, తహ్లియా మెక్‌గ్రాత్, జార్జియా వారెహమ్, అలానా కింగ్, కిమ్ గార్త్, మెగాన్ స్కట్

# అక్షర్ పటేల్ తలకు గాయం..
# పాక్‌తో సూపర్-4 మ్యాచ్‌కు కష్టమేనా?



భారత స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌కు గాయమైంది. ఆసియా కప్‌లో ఒమన్‌తో శుక్రవారం రాత్రి టీమ్ఇండియా మ్యాచ్ ఆడింది. ఫీల్డింగ్ చేస్తుండగా తల నేలకు తాకడంతో ఇబ్బందిపడ్డాడు. దీంతో మైదానం వీడాడు. ఆ తర్వాత సబ్‌స్టిట్యూట్‌గా రింకు సింగ్ వచ్చాడు. దీంతో అక్షర్ పరిస్థితిపై అభిమానుల్లో ఆందోళన నెలకొంది. సూపర్ -4 ముంగిట స్పిన్ ఆల్‌రౌండర్‌కు ఇలా జరిగితే నష్టమే అవుతుందని క్రికెట్ విశ్లేషకుల అంచనా. అయితే, అక్షర్‌కు ఏం కాలేదని ఫీల్డింగ్ కోచ్ దిలీప్ వెల్లడించాడు. ప్రస్తుతం బాగానే ఉన్నాడంటూ తెలిపాడు. అయితే, స్కానింగ్ చేసే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. అందులో ఏ సమస్య లేకపోతే అక్షర్ ఆడొచ్చు. లేకపోతే మరొకరిని తీసుకోవాల్సిందే.

**అతడికి బదులుగా ఎవరు?**

సూపర్ -4లో ఆదివారమే పాకిస్థాన్‌తో భారత్ తలపడనుంది. దీంతో అక్షర్ గైర్హాజరీలో టీమ్ఇండియా ఇద్దరు స్పెషలిస్ట్ స్పిన్నర్లతోనే బరిలోకి దిగాల్సి ఉంటుంది. కుల్‌దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి ఇప్పటికే మంచి రిథమ్‌లో ఉన్నారు. అభిషేక్ శర్మ కూడా స్పిన్ వేయగల సమర్థుడే. అవసరమైతే అక్షర్ స్థానాన్ని భర్తీ చేయగలడు. అక్షర్ పటేల్ ఉండటం వల్ల ఇటు బ్యాటర్‌గానూ, బౌలర్‌గానూ రాణిస్తాడు. ఆల్‌రౌండర్ కోటాను భర్తీ చేయడం అంత సులువేం కాదు. మిగతా మ్యాచులకూ దూరమైతే అప్పుడు వాషింగ్టన్ సుందర్ రూపంలో ఆటగాడు స్టాండ్‌బైగా సిద్ధంగా ఉన్నాడు.

**ప్రధాన బౌలర్లతోనే..**

ఒమన్‌తో మ్యాచ్‌కు ప్రధాన బౌలర్లు జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తికి టీమ్ఇండియా విశ్రాంతి ఇచ్చింది. హర్షిత్ రాణా, అర్ష్‌దీప్‌సింగ్‌లను ఆడించారు. అయితే, ఒమన్‌ను తక్కువ స్కోరుకు కట్టడి చేయడంలో టీమ్ఇండియా బౌలర్లు విఫలమయ్యారు. దీంతో సూపర్-4 మ్యాచులకు మళ్లీ పాత టీమ్‌నే బరిలోకి దింపే అవకాశం లేకపోలేదు. అప్పుడు అక్షర్ లేకపోతే అదనంగా బ్యాటర్‌ను తీసుకొనే ఛాన్స్ ఉంది. రింకు సింగ్ తుది జట్టులో ఉండే అవకాశం ఉంది. లోతైన బ్యాటింగ్ ఆర్డర్ ఉండటం అత్యంత కీలకం.

## అది మన చేతుల్లో లేదు..
# ఆ ఇద్దరూ నాకు ఆదర్శమే: యశస్వి



దూకుడుగా ఆడే యశస్వి జైస్వాల్‌కే భారత జట్టులో చోటు దక్కలేదంటే పోటీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే, తనకు అవకాశం రాకపోయినా బాధపడనని.. అది మన చేతుల్లో ఉండదని యశస్వి వ్యాఖ్యానించాడు. అలాగే సీనియర్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో కలిసి ఆడే అవకాశం రావడం అద్భుతమని తెలిపాడు. వారిద్దరూ తనకు ఆదర్శమని పేర్కొన్నాడు. సమయం కలిసొస్తే అన్నీ జరుగుతాయని వ్యాఖ్యానించాడు.

"రోహిత్ శర్మ నాకు మెంటార్. అతడి నుంచి చాలా విషయాలు నేర్చుకున్నా. మానసికంగా స్ట్రాంగ్‌గా ఎలా ఉండాలనే విషయంలో నాకు రోల్ మోడల్. వ్యక్తిత్వంలోనూ సూపర్ పర్సన్. కోహ్లీతో చాలా సరదాగా ఉంటా. ఎన్నోసార్లు అతడితో కలిసి బ్యాటింగ్ చేశా. చాలా సరదాగా ఉంటాడు. కాస్త సమయం గడిపినా చాలు నవ్వుతూనే ఉంటాం. ఏదైనా విషయం గురించి చెబితే.. దానిని చాలా చక్కగా వివరిస్తాడు. కోహ్లీ చాలా షార్ప్‌గా ఆలోచిస్తాడు. నన్ను మీరు ఏదైనా విషయాన్ని కాస్త ఫన్నీగా చెప్పమనండి.. నావల్ల కాదు. కానీ, విరాట్ అందులో ఎక్స్‌పర్ట్. వందశాతం మీరు ఆస్వాదిస్తారు" అని యశస్వి జైస్వాల్ తెలిపాడు.

**వారిదే నిర్ణయం..**

గత ఐపీఎల్‌లో 14 మ్యాచులు ఆడిన యశస్వి 559 పరుగులు చేశాడు. ఇటు ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లోనూ అదరగొట్టాడు. అయినా, అతడికి ఆసియా కప్‌లో అవకాశం రాలేదు. దీనిపై యశస్వి స్పందిస్తూ.. "అసలు నేను దానిగురించి ఆలోచించడం లేదు. అది సెలక్టర్ల చేతుల్లో ఉంటుంది. జట్టు కూర్పును బట్టి నిర్ణయాలు ఉంటాయి. నేను ఏం చేయగలను? అనే దానిపైనే దృష్టిపెడతా. నాకు సమయం వచ్చినప్పుడు అన్నీ జరుగుతాయి. అప్పటివరకూ కష్టపడుతూనే ఉంట

తప్పకుండా నాకు అవకాశాలు వస్తాయనే నమ్ముతా. అప్పుడు ఎక్కడా ఆగేది లేదు. ఇంగ్లాండ్ పర్యటనలో నా పేరెంట్స్ ముందు సెంచరీ చేయడం బాగుంది. అయితే, నా కల మాత్రం వరల్డ్ కప్‌తో తీరింది. గతేడాది టీ20 ప్రపంచకప్ నాకెంతో స్పెషల్. స్వదేశానికి తిరిగి వచ్చినప్పుడు దక్కిన స్వాగతం మరిచిపోలేను" అని యశస్వి వెల్లడించాడు.

# గెలిచారు కానీ.....

అబుదాబిఆసియా కప్ టీ20 టోర్నీలో నామమాత్రమైన చివరి లీగ్ మ్యాచ్‌లో భారత్ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయింది. చిన్న జట్టయిన ఒమన్‌పై 21 పరుగుల తేడాతో చెమటోడ్చి నెగ్గింది. బుమ్రా, వరుణ్ లేని భారత బౌలింగ్ నిరాశపరచడంతో 189 పరుగుల లక్ష్యాన్ని కాపాడుకోవడానికి భారత్ కష్టపడాల్సి వచ్చింది. ఆమిర్ కలీమ్ (64బీ 46 బంతుల్లో 7ఐ4, 2ఐ6), హమ్మద్ మీర్జా (51బీ 33 బంతుల్లో 5ఐ4, 2ఐ6) చెలరేగి ఆడి భారత్‌కు చెమటలు పట్టించారు. కెప్టెన్ జతిందర్ (32బీ 33 బంతుల్లో 5ఐ4) కూడా రాణించాడు. భారత బౌలర్లలో కుల్‌దీప్ యాదవ్ (1/23), హర్షిత్ రాణా (1/25), హార్దిక్ (1/26) ఆకట్టుకున్నారు. మొదట సంజు శాంసన్ (56బీ 45 బంతుల్లో 3ఐ4, 3ఐ6), అభిషేక్ శర్మ (38బీ 15 బంతుల్లో 5ఐ4, 2ఐ6) సత్తా చాటడంతో భారత్ 8 వికెట్లకు 188 పరుగులు చేసింది. ఒమన్ బౌలర్లలో షా ఫైజల్ (2/23), ఆమిర్ కలీమ్ (2/31), జితేన్ రామనంది (2/33) మెరిశారు.

**ఏదో అనుకుంటే..:** ఛేదనలో భారత బౌలర్ల ధాటికి ఒమన్ ఏమాత్రం నిలుస్తుందిలే అనుకుంటే.. ఒక ప్రణాళిక ప్రకారం ఆడిన ఆ జట్టు బ్యాటర్లు జట్టుకు గెలుపు అవకాశాలను సృష్టించారు. ఓపెనర్లు కలీమ్, జతిందర్ పరుగుల గురించి ఆలోచించకుండా, వికెట్ ఇవ్వకూడదన్న పట్టుదలతో ఆడడంతో 8 ఓవర్లకు ఒమన్ 55/0తో నిలిచింది. ఆ తర్వాతి ఓవర్లో కుల్‌దీప్.. జతిందర్‌ను ఔట్ చేశాడు. ఇక టపటపా వికెట్లు పడిపోతాయేమో అనుకుంటే.. ఒమన్ ఎదురుదాడి మొదలుపెట్టింది. క్రీజులో కుదురుకున్న కలీమ్ బ్యాట్ ఝుళిపించాడు. మూడో స్థానంలో వచ్చిన హమ్మద్ కూడా దూకుడుగా ఆడడంతో స్కోరు బోర్డు ఊపందుకుంది. 24 పరుగుల వద్ద క్యాచ్ చేజారడంతో బతికిపోయిన హమ్మద్.. కుల్‌దీప్ బౌలింగ్‌లో వరుసగా రెండు సిక్సర్లు బాదాడు. 39 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసిన కలీమ్.. తర్వాత దూకుడు పెంచాడు. 9 వికెట్లు చేతిలో ఉండగా ఒమన్ 16 బంతుల్లో 40 పరుగులు చేయాల్సి రావడంతో సంచలనం నమోదవుతుందా అనిపించింది. కానీ హర్షిత్ బౌలింగ్‌లో ఫైన్‌లెగ్‌లో హార్దిక్ పాండ్య పరుగెత్తుతూ పట్టిన చక్కటి క్యాచ్‌కు కలీమ్ ఔటైపోవడంతో ఒమన్‌కు ఎదురు దెబ్బ తగిలింది. తర్వాత సాధించాల్సిన రన్‌రేట్ పెరిగిపోవడం, ఇంకో 2 వికెట్లు పడడంతో ఒమన్‌కు అవకాశం లేకుండా పోయింది.

**మెరిసిన సంజు, అభిషేక్:** మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన భారత్.. ఒమన్ లాంటి చిన్న జట్టు మీద రికార్డులు బద్దలయ్యే స్కోరు చేస్తుందనుకుంటే, స్లో పిచ్‌పై కొంత తడబడి ఓ మోస్తరు స్కోరుతో సరిపెట్టుకుంది. ఇన్నింగ్స్ ఆరంభమైన తీరు చూస్తే.. 188 చేయడం కూడా ఎక్కువే. 2 ఓవర్లకు వికెట్ నష్టపోయి 6 పరుగులే చేసింది భారత్. ఫైజల్ షా వేసిన ఇన్నింగ్స్ రెండో ఓవర్లో శుభ్‌మన్ (5) బౌల్డవడం టీమ్ఇండియాకు షాక్. అయితే మరో ఓపెనర్ అభిషేక్ శర్మ తనదైన శైలిలో చెలరేగడంతో మూడో ఓవర్ నుంచి స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. టోర్నీలో తొలిసారి బ్యాటింగ్ చేసే అవకాశం దక్కించుకున్న సంజు శాంసన్ మరో ఎండ్‌లో ఆచితూచి ఆడుతుంటే.. అభిషేక్ పదే పదే బంతిని బౌండరీకి పంపించాడు. కుదురుకున్నాక సంజు కూడా బ్యాటు ఝుళిపించడంతో 7 ఓవర్లకు 72/1తో భారత్ పటిష్ఠ స్థితికి చేరుకుంది. కానీ తర్వాతి ఓవర్లో టీమ్ఇండియా రెండు వికెట్లు కోల్పోయింది. జోరుమీదున్న అభిషేక్‌ను రామనంది ఔట్ చేయగా.. హార్దిక్ (1) రనౌటైపోయాడు. 72/3తో భారత్ కొంచెం ఇబ్బందుల్లో పడింది.

అయితే అయిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన అక్షర్ (26బీ 13 బంతుల్లో 3ఐ4, 1ఐ6) ఉన్నంతసేపు ధాటిగా ఆడడంతో జట్టు మళ్లీ పుంజుకుంది. ఆమిర్ కలీమ్ వరుస ఓవర్లలో అక్షర్, శివమ్ దూబె (5)లను ఔట్ చేసి ఒమన్ శిబిరంలో సంతోషం నింపినా.. సంజు, తిలక్ (29బీ 18 బంతుల్లో 1ఐ4, 2ఐ6) మెరుపులతో భారత్ మెరుగైన స్కోరు చేయగలిగింది. ఆఖరి ఓవర్లలో కూడా వికెట్ల పతనం కొనసాగినప్పటికీ, భారత్ టోర్నీలో అత్యధిక స్కోరును నమోదు చేయగలిగింది. మిగతా బ్యాటర్లకు అవకాశం ఇవ్వడం కోసం 8వ వికెట్ పడ్డాక కూడా సూర్యకుమార్ బ్యాటింగ్‌కు రాలేదు.

భారత్ ఇన్నింగ్స్: అభిషేక్ (సి) శుక్లా (బి) రామనంది 38బీ శుభ్‌మన్ (బి) ఫైజల్ 5బీ శాంసన్ (సి) బిష్త్ (బి) ఫైజల్ 56బీ హార్దిక్ రనౌట్ 1బీ అక్షర్ (సి) శుక్లా (బి) కలీమ్ 26బీ దూబె (సి) జతిందర్ (బి) కలీమ్ 5బీ తిలక్ (సి) జిక్రియా (బి) రామనంది 29బీ హర్షిత్ రాణా నాటౌట్ 13బీ అర్ష్‌దీప్ రనౌట్ 1బీ కుల్‌దీప్ నాటౌట్ 1బీ ఎక్స్‌ట్రాలు 13 మొత్తం: (20 ఓవర్లలో 8 వికెట్లకు) 188 వికెట్ల పతనం: 1-6, 2-72, 3-73, 4-118, 5-130, 6-171, 7-176, 8-179 బౌలింగ్: షకీల్ అహ్మద్ 3-0-33-0బీ షా ఫైజల్ 4-1-23-2బీ నదీమ్ 1-0-19-0బీ జితేన్ రామనంది 4-0-33-2బీ సమయ్ శ్రీవాస్తవ 2-0-23-0, జిక్రియా ఇస్లామ్ 3-0-23-0బీ ఆమిర్ కలీమ్ 3-0-31-2.



# తక్షణమే అమెరికా వచ్చేయండి:
# హెచ్-1బీ వీసాదారులకు మైక్రోసాఫ్ట్ అడ్వైజరీ

హెచ్-1బీ వీసాదారుల వార్షిక రుసుము లక్ష డాలర్లు విధిస్తూ అధ్యక్షుడు ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టెక్ కంపెనీలు అప్రమత్తమయ్యాయి. నూతన నిబంధనల నేపథ్యంలో అమెరికా వెలుపల ఉన్న హెచ్-1బీ, హెచ్-4 వీసాదారులు ) సెప్టెంబరు 21లోపు తిరిగిరావాలని కోరుతూ మైక్రోసాఫ్ట్ తమ ఉద్యోగులకు అడ్వైజరీ జారీ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అంతర్గత ఈమెయిల్ పంపించినట్లు రాయిటర్స్ కథనం వెల్లడించింది. అమెరికాలోనే విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు మంచి భవిష్యత్తు కోసం కొంతకాలం పాటు అక్కడే పనిని కొనసాగించాలని సంస్థ సూచించినట్లు సమాచారం.




24గంటల్లోపు తిరిగి వచ్చేయండి: మెటా

హెచ్-1బీ వీసాపై ట్రంప్ ప్రకటన నేపథ్యంలో జుకర్‌బర్గ్ నేతృత్వంలోని టెక్ సంస్థ మెటా సైతం తమ ఉద్యోగులకు అడ్వైజరీ జారీ చేసింది. ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై పూర్తి స్పష్టత వచ్చేవరకు కనీసం రెండు వారాల పాటు అమెరికాలోని ఉద్యోగులు ఎక్కడికీ వెళ్లొద్దని సూచించింది. ఇతర దేశాల్లో ఉన్న హెచ్-1బీ, హెచ్-4 వీసాదారులు (%ఎ-1దీ ఖఅఎ ఎ-4 జఱఖ వఎజూశ్రీశీఎవవం%) 24 గంటల్లోపు తిరిగి యూఎస్‌కు వచ్చేలా ఏర్పాట్లు చేసుకోవాలని కోరింది. అమెజాన్, జేపీ మోర్గాన్ వంటి సంస్థలు కూడా ఇదే విధమైన అడ్వైజరీలు జారీ చేశాయి.

ట్రంప్ తీసుకొచ్చిన ఈ నూతన నిబంధన సెప్టెంబరు 21 నుంచి వర్తించనుంది. ఈ నిబంధన అమల్లోకి వచ్చిన తర్వాత నుంచి హెచ్-1బీ వీసాల కోపం లక్ష డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. అయితే, ఇప్పటికే హెచ్-1బీ పొందిన వీసాదారులు అమెరికా వెలుపల ఉంటే గనుక.. వారు మళ్లీ అగ్రరాజ్యానికి వచ్చే సమయంలో ఈ ఫీజు చెల్లించాలా? లేదా అనే దానిపై ఇంకా స్పష్టత లేదు. అందుకే కంపెనీ ముందు జాగ్రత్తగా తమ ఉద్యోగులను అప్రమత్తం చేస్తున్నాయి.

ప్రఖ్యాత టెక్ కంపెనీలైన ఇన్ఫోసిస్, విప్రో, కాగ్నిజెంట్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ వంటి సంస్థలు నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను అమెరికా ప్రాజెక్టులలో ఉంచడానికి చాలాకాలంగా హెచ్-1బీ వీసాలను వినియోగిస్తున్నాయి. ప్రస్తుతం హెచ్-1బీ వీసా దరఖాస్తుదారులకు లాటరీ విధానం ఉంది. తొలుత లాటరీ దరఖాస్తుకు సాధారణ ఛార్జీలు కట్టాల్సి ఉంటుంది. లాటరీలో ఎంపికైతే అదనపు ఛార్జీలు చెల్లించాలి. చాలా సందర్భాల్లో కంపెనీలే వీసా ఛార్జీలను భరిస్తాయి.

## ఫ్లిప్‌కార్ట్‌లో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్ బైక్స్.. తొలుత ఈ నగరాల్లోనే

ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ ) ఇ-కామర్స్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. తన 350 సీసీ శ్రేణి వాహనాలను ఫ్లిప్‌కార్ట్‌లో విక్రయించనుంది. సెప్టెంబర్ 22 నుంచి ఈ విక్రయాలు ప్రారంభమవుతాయి. బెంగళూరు, గురుగ్రామ్, కోల్‌కతా, లఖ్‌నవూ, ముంబయి నగరాల్లో ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి.

రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ 350, క్లాసిక్ 350, హంటర్ 350, క్లాసిక్ 350, మెటోర్ 350 మోటార్ సైకిళ్లను పై ఐదు నగరాల్లోని ఫ్లిప్‌కార్ట్ యూజర్లకు అందుబాటులోకి రానున్నాయి.

డెలివరీ, విక్రయానంతర సేవలు రాయల్ ఎన్‌ఫీల్డ్ అధీకృత డీలర్ల ద్వారా కొనసాగుతాయని కంపెనీ పేర్కొంది. సెప్టెంబర్ 22 నుంచి తగ్గిన జీఎస్టీ ప్రయోజనాలతో ఈ మోటార్ సైకిళ్లు లభ్యమవుతాయని తెలిపింది. ఆయా బైక్స్‌పై ఇప్పటికే రూ.22 వేలు చొప్పున ధర తగ్గించిన సంగతి తెలిసిందే.



## తొలిరోజే ఐఫోన్ 17 తీసుకుందాం

టెక్ దిగ్గజం యాపిల్ తాజాగా ఆవిష్కరించిన ఐఫోన్ 17 శ్రేణిపై దేశీయ ప్రధాన నగరాల్లో అమితాసక్తి ఏర్పడింది. ఇప్పటికే ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి, శుక్రవారం ఉదయం అందిస్తామని యాపిల్ ప్రకటించడంతో.. తెల్లవారుజాము నుంచే ముంబయి, దిల్లీ, బెంగళూరుల్లోని యాపిల్ స్టోర్ల వద్ద అభిమానులు వేచిఉండటం కనిపించింది. కొత్త ఫోన్‌ను తొలిరోజే అందుకోవాలనే ధోరణితో యువత అధికంగా గుమికూడారు. ముంబయి బాంద్రా కుర్లా స్టోర్, దిల్లీ సాకేత్ సిటీవాక్ మాల్, బెంగళూరు నగరాల్లో స్టోర్ల ముందు భారీగా సందడి నెలకొంది. కొన్ని చోట్ల తోపులాటలు, ఘర్షణలు జరిగిన వీడియోలు నెట్‌లో హల్‌చల్ చేశాయి. హైదరాబాద్ వంటి నగరాల్లోనూ విక్రయసంస్థలు సందడిగా ఐఫోన్ 17 ప్రచార కార్యక్రమాలను నిర్వహించాయి. ఐఫోన్ 17, ఐఫోన్ 17 ఎయిర్, ఐఫోన్ 17 ప్రో, ఐఫోన్ 17 ప్రోమ్యాక్స్ మోడళ్ల ప్రారంభ ధరలు వరుసగా రూ.82,900, రూ.1,19,000, రూ.1,34,900, రూ.1,49,900గా ఉన్నాయి. ప్రోమ్యాక్స్ మోడల్ గరిష్ఠ విక్రయ ధర రూ.2,29,900. వీటిపై పలు ఆఫర్లను సంస్థలు ప్రకటించాయి. నెలవారీ కొనుగోలు పథకాలూ ఉన్నాయి.

# ‘రక్షణ’మంత్రం.. కంపెనీల తంత్రం
## ఇతర రంగాల నుంచి ఈ ఉత్పత్తులు, సేవల్లోకి





పెద్దఎత్తున ఆర్డర్లు, ఆదాయాలు

మనదేశంలో రక్షణ ఉత్పత్తుల రంగంలో కార్యకలాపాలు సాగిస్తున్న కంపెనీల సంస్థాగత విలువ గత రెండేళ్లలో అనూహ్యంగా పెరిగింది. స్టాక్ మార్కెట్లో నమోదైన రక్షణ కంపెనీల షేర్లను సొంతం చేసుకోవడానికి మదుపరులు అమితాసక్తి ప్రదర్శించడమే ఇందుకు కారణం. ఈ కంపెనీల షేర్ల ధరలు బాగా పెరిగినా, ఇంకా పెట్టుబడికి అనుకూలంగా ఉన్నట్లే భావిస్తున్నారు. ప్రభుత్వరంగ రక్షణ సంస్థలు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్), భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్), భారత్ ఎలక్ట్రానిక్స్, గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ షేర్ల ధరలు స్వల్పకాలంలోనే ఆకర్షణీయంగా పెరిగాయి. వీటికంటే మిన్నగా ప్రైవేటు రంగంలోని రక్షణ ఉత్పత్తుల కంపెనీల షేర్లూ మదుపరులకు లాభాలు పండించాయి. దీనికి కారణం లేకపోలేదు. కేంద్ర ప్రభుత్వం కొంతకాలంగా ఆయుధాలు, ఆయుధ సామగ్రి, యుద్ధవిమానాలు, క్షిపణులను విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడానికి బదులు మనదేశంలోనే ఉత్పత్తి చేయడానికి అధిక ప్రాధాన్యం ఇస్తోంది. మనదేశం కొనుగోలు చేసే రక్షణ ఉత్పత్తుల్లో దేశీయంగా తయారు చేసిన/ దేశీయ సంస్థల ద్వారా సమకూర్చుకున్న విడిభాగాలు, ఉత్పత్తుల వాటా తప్పనిసరిగా ఉండాలనే నిబంధన వల్ల దేశీయ తయారీకి ఊతం లభించింది. దీనివల్ల దేశీయ రక్షణరంగ కంపెనీలకు ఎలక్ట్రానిక్ సిస్టమ్స్, ట్రైనింగ్ సిస్టమ్స్, ఆయుధ సామగ్రి, ఆయుధాలకు సంబంధించిన ఆర్డర్లు వస్తున్నాయి. ఫలితంగా అధిక ఆదాయాలు, లాభాలు ఆర్జించే అవకాశం కలుగుతున్నందునే, రక్షణ రంగ కంపెనీల షేర్ల కొనుగోళ్లు అధికంగా జరుగుతున్నాయి.



కొత్త డివిజన్లు, సబ్సిడరీల ఏర్పాటు

ఈ అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు వివిధ రంగాల కంపెనీలు కొత్తగా రక్షణ ఉత్పత్తులు/ సేవల్లోకి అడుగుపెడ ుతున్నాయి. కొన్ని కంపెనీలు ప్రత్యేకంగా రక్షణ ఉత్పత్తుల డివిజన్లను ఏర్పాటు చేస్తుండగా, మరికొన్ని సబ్సిడరీలను నెలకొల్పు తున్నాయి. హైదరాబాద్ కంపెనీ లైన బొండాడ ఇంజినీరింగ్, బీసీజీ (బ్రైట్‌కామ్ గ్రూపు), బ్లూక్లౌడ్ సాఫ్ట్‌టెక్, మెగాసాఫ్ట్.. తదితర కంపెనీలు రక్షణ ఉత్పత్తుల్లోకి అడుగుపెడుతున్నాయి. మరికొన్ని కంపెనీలూ ఈ ఆలోచనల్లో ఉన్నట్లు తెలుస్తోంది.

బొండాడ ఇంజినీరింగ్ రక్షణ ఉత్పత్తుల కోసం కొత్తగా బొండాడ డైనమిక్స్ అనే సబ్సిడరీ కంపెనీని ఏర్పాటు చేసింది. డిఫెన్స్ సిస్టమ్స్, సబ్‌సిస్టమ్స్, అసెంబ్లీస్‌పై దృష్టి సారించనున్నట్లు పేర్కొంది.

బీసీజీ (బ్రైట్‌కామ్ గ్రూపు) ‘బ్రైట్‌కామ్ డిఫెన్స్’ పేరుతో ప్రత్యేక డివిజన్‌ను నెలకొల్పింది. ఏరోస్పేస్ ఇంటెలిజెన్స్, అటానమస్ ఏరియల్ డిఫెన్స్ సాఫ్ట్‌వేర్, ప్లాట్‌ఫామ్స్ ఆవిష్కరించడమే లక్ష్యమని ప్రకటించింది.

బ్లూక్లౌడ్ సాఫ్ట్‌టెక్ సొల్యూషన్స్ అనే కంపెనీ, 3పీ విజన్ అనే డిఫెన్స్ టెక్నాలజీ కంపెనీని కొనుగోలు చేసింది. దీనివల్ల డ్రోన్ రెస్పాన్స్ సిస్టమ్స్, ఏఐ ఆధారిత నిఘా వ్యవస్థలను ఆవిష్కరించగలమని పేర్కొంది.ండు దశాబ్దాలుగా సాఫ్ట్‌వేర్ కార్యకలాపాలు సాగిస్తున్న మెగాసాఫ్ట్, రక్షణ రంగానికి చెందిన సిగ్మా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్‌లో విలీనం కానుంది. తద్వారా రక్షణ ఉత్పత్తుల సంస్థగా మారి, ఏరోస్పేస్, డిఫెన్స్ ఉత్పత్తులను అందించగలుగుతామని మెగాసాఫ్ట్ యాజమాన్యం వివరించింది. ఈ విలీనం చివరి దశకు చేరినట్లు సమాచారం.

2024-25లో రూ.2.10 లక్షల కోట్ల కాంట్రాక్టులు

గత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర రక్షణ శాఖ రూ.2.10 లక్షల కోట్ల విలువైన 195 కాంట్రాక్టులను దేశీయ కంపెనీలకు ఇచ్చింది. ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లోనే లక్ష కోట్ల రూపాయల కాంట్రాక్టులు జారీ అయ్యాయి. బ్రహ్మోస్ మిసైల్స్, నేత్ర వార్నింగ్ ఎయిర్‌క్రాఫ్ట్, ట్యాంక్ ఇంజిన్లు, నేవీ వెపన్ సిస్టమ్స్ తదితర ఆయుధాలు/ఆయుధ సామగ్రి కాంట్రాక్టులు ఇందులో ఉన్నాయి. 2029 నాటికి మనదేశం నుంచి రూ.50,000 కోట్ల విలువైన రక్షణ ఉత్పత్తులను ఎగుమతి చేయాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. దేశీయ వినియోగానికి తోడు ఎగుమతి లక్ష్యాల వల్లే పరిశ్రమ పరిమాణం విస్తరిస్తోంది. కొన్నేళ్ల పాటు ఈ అవకాశాలు కొనసాగుతాయని భావిస్తున్నందునే ఇతర రంగాల కంపెనీలూ రక్షణ మంత్రం జపిస్తున్నాయి.

## స్మాల్ క్యాప్ ఫండ్లపై రాబడులివే..





ఎఫ్‌డీలపై, వివిధ సాంప్రదాయ పథకాలపై వచ్చే రాబడిని తక్కువగా భావించేవారు, రిస్క్‌కు సిద్ధపడేవారు..ఈక్విటీ మార్కెట్ పెట్టుబడుల వైపు చూస్తుంటారు. కొన్ని నెలల నుంచి ఈక్విటీ మార్కెట్ల ఫలితాలు ఊగిసలాట ధోరణిలో ఉన్నప్పటికీ సిప్‌ల ద్వారా మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టేవారు ఇప్పటికీ చాలా ఎక్కువ. ఈక్విటీ మార్కెట్ పెట్టుబడులపై సాధారణంగా రిస్క్ ఉంటుంది. స్మాల్ క్యాప్ మ్యూచువల్ ఫండ్లలో ఇది మరింత ఎక్కువ. ఇవి, స్మాల్ క్యాప్ కేటగిరీ నుంచి పెట్టుబడి కోసం స్టాక్స్ ఎంచుకుంటాయి. ఇందులో అతిపెద్ద 250 స్టాక్స్(మార్కెట్ క్యాపిటలైజేషన్) మినహా అన్ని స్టాక్స్ ఉంటాయి. ఇవి ప్రధానంగా రూ.5,000 కోట్ల కంటే తక్కువ మార్కెట్ క్యాపిటలైజేషన్ ఉన్న కంపెనీల షేర్లలో పెట్టుబడి పెడతాయి. ఇతర రకాల ఈక్విటీ ఫండ్లతో పోలిస్తే స్మాల్ క్యాప్ ఫండ్‌లు అధిక రిస్క్‌తో ముడిపడి ఉంటాయి. మార్కెట్‌లో స్వల్ప ఒడిదుడుకులు కూడా స్మాల్ క్యాప్ కంపెనీల షేర్ల ధరలపై భారీ ప్రభావం చూపుతాయి. అయినప్పటికీ, ఈ ఫండ్లు 8-10 ఏళ్ల దీర్ఘకాల పెట్టుబడులపై గణనీయమైన రాబడిని అందించగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. లార్జ్-క్యాప్, మిడ్-క్యాప్ ఫండ్స్ కంటే స్మాల్ క్యాప్ మ్యూచువల్ ఫండ్లు మార్కెట్లు జోరు మీద ఉన్నప్పుడు ఎక్కువ రాబడిని ఇవ్వగలవు. అయితే, ఇందులో స్వల్పకాలంలో నష్టాలు వచ్చే అవకాశాలు ఎక్కువ. స్మాల్ క్యాప్ ఫండ్లలో రిస్క్ అధికంగానే ఉంటుంది. కాబట్టి, ఇందులో పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారులు కొన్నిసార్లు నష్టాలకు కూడా సిద్ధపడి ఉండాలి.

3, 5, 10 సంవత్సరాలలో 14% కంటే ఎక్కువ రాబడిని అందించిన ఫండ్ల జాబితా ఇక్కడ ఉంది. 2025, సెప్టెంబరు 18 వరకు అత్యుత్తమ పనితీరు కనబరిచిన స్మాల్ క్యాప్ మ్యూచువల్ ఫండ్లను ఇక్కడ చూడండి.

## పిల్లల భవిత భద్రంగా

‘ఎంత ఖర్చయినా ఫర్వాలేదు.. మా పిల్లలకు మంచి చదువులు చెప్పించాలి’ ప్రతి తల్లిదండ్రుల ఆలోచన ఈ విధంగానే ఉంటుంది. దాన్ని ఆచరణలో పెట్టే మార్గాలను వారు అన్వేషిస్తూనే ఉంటారు.



మంచి స్కూలుతో పాటు, ఉన్నత విద్యాభ్యాసం ప్రముఖ కళాశాలల్లో చదివించేందుకు ప్రయత్నిస్తుంటారు. చదువుకయ్యే ఖర్చు ఎప్పటికప్పుడు పెరుగుతూనే ఉంది. దీన్ని తట్టుకునేందుకు సరైన వ్యూహాలు లేకపోతే..అనుకున్న లక్ష్యం నెరవేరదు. మరి ఏం చేయాలి

అనుకోని పరిస్థితులు ఎదురైనప్పుడు కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచేవి జీవిత బీమా పాలసీలు. వీటిలో పిల్లల చదువుల ఖర్చులకు ఉపయోగపడేలా పొదుపు, పెట్టుబడులకు, వారి చదువుల ఖర్చుకు రక్షణ కల్పించేవీ ఉంటాయి. దురదృష్టవశాత్తూ తల్లిదండ్రులకు ఏదైనా జరగరానిది జరిగితే... వారి భవిష్యత్తుకు, చదువులకు ఒక భరోసా కల్పించేందుకూ వీలుంటుంది. వెంటనే పాలసీ మొత్తం ఇవ్వడంతోపాటు, ఆ తర్వాత చెల్లించాల్సిన ప్రీమియాన్నీ బీమా సంస్థ భరిస్తుంది. పాలసీ వ్యవధి తర్వాత పాలసీ విలువను నామినీకి అందిస్తుంది. ఇలా పాలసీ రక్షణ దూరం కాకుండా చూస్తుంది.

పెట్టుబడి పథకాలు అంటే.. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, మ్యూచువల్ ఫండ్లు, షేర్లు, బంగారం, స్థిరాస్తి తదితర పెట్టుబడి పథకాల్లో నిరంతరం మదుపు చేస్తూనే ఉండాలి. పెట్టుబడి పెట్టే వ్యక్తి మరణిస్తే.. వెంటనే ఇవీ ఆగిపోతాయి. అప్పటివరకూ జమైన మొత్తం, కొంత రాబడితో నామినీకి అందుతాయి. పూర్తిగా ఆ లక్ష్యం తీరడానికి ఆ సొమ్ము సరిపోతుందా లేదా అనేది చెప్పలేం. అందుకే, పెట్టుబడులకు ప్రత్యామ్నాయంగా పిల్లల బీమా పాలసీలనూ పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనికి ప్రీమియాన్ని పాలసీదారుడే చెల్లించినప్పటికీ.. కుటుంబానికి దూరం అయినప్పుడు మాత్రం ఈ పాలసీల నిబంధనల ప్రకారం సొంతంగా ప్రీమియాన్ని చెల్లించుకుంటాయి.

పిల్లల ఉన్నత విద్యాభ్యాసం, వారి వివాహం, సొంతంగా ఏదైనా వ్యాపారం ప్రారంభించడంలాంటి సందర్భాల్లో అవసరమైన ఆర్థిక సహాయం అందించేందుకూ ఈ బీమా పాలసీలు ఉపయోగపడతాయి.

ఈ పాలసీలను తీసుకోవడం వల్ల పిల్లల కోసం క్రమం తప్పకుండా పెట్టుబడి పెట్టాలనే క్రమశిక్షణ అలవడుతుంది.

పిల్లల కోసం తీసుకునే పాలసీ నుంచి వచ్చే మొత్తాన్ని వారికోసం మాత్రమే ఖర్చు చేయాలి. ఇతర అవసరాలకు వాడకూడదు అనీ అనుకోవాలి.

అవసరానికి తగ్గట్టుగా..

పిల్లల పాలసీల్లో సంప్రదాయ పాలసీలతో పాటు, యూనిట్ ఆధారిత పిల్లల బీమా పథకాలూ అందుబాటులో ఉన్నాయి. మీ పిల్లల అవసరాలను బట్టి, ఎంత మొత్తం కావాలి,

ఎప్పటికి అవసరం అనేదాని ఆధారంగా పాలసీని ఎంచుకోవాలి. బీమా సంస్థను సంప్రదించి, ఏ పాలసీని ఎంత మొత్తానికి తీసుకోవాలి? దానికోసం నెలకు ఎంత కేటాయించాలన్నదీ తెలుసుకోండి.

ఎందుకు ప్రత్యేకం?

పిల్లల బీమా పాలసీల్లో చెప్పుకోదగ్గ ప్రత్యేకత ఏమిటి? అనే సందేహం రావచ్చు. పాలసీదారుడికి ఏదైనా జరిగినప్పుడు నామినీగా ఉన్న అమ్మాయి/అబ్బాయి పేరుమీద వెంటనే ఆ పాలసీ విలువను చెల్లిస్తారు.

# మాల జాతిని అణచివేసే కుట్రలు జరుగుతున్నాయి

* ఎస్సీ వర్గీకరణ చట్టం, జీఓ నెంబర్ 99ను వెంటనే సవరించాలి..
* ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన తెలంగాణ మాల సంఘాల జేఏసీ నాయకులు..
* ఈ విషయమై ఎల్.బీ. నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేత..
* వారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన సుధీర్ రెడ్డి..



హైదరాబాద్ : భారత శక్తి : తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి 40 లక్షల మంది కులస్తుల్లో, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాల జాతిని పూర్తిగా అణిచివేయాలనే కక్షతో వ్యవహరిస్తున్నారని తెలంగాణ మాల సంఘాల నాయకులు తీవ్రంగా విమర్శించారు.. ఇందులో భాగంగానే ఎస్సీ వర్గీకరణ జీవో నెంబర్ 99ను ప్రవేశపెట్టి.. ఎస్సీలలో 59 కులాలు ఉండగా 58 కులాలకు తీవ్రంగా అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు.. గ్రూప్ త్రీ లో ఉన్న మాల ఉపకులాలకు విద్యా, ఉద్యోగాల్లో రోస్టర్ పాయింట్ 22 సృష్టించి, విద్యార్థులు ఉన్నత చదువులు చదవకుండా.. ఉద్యోగలు రాకుండా.. ప్రస్తుతం ఉద్యోగాల్లో ఉన్నవారికి ప్రమోషన్లు రాకుండా.. తీవ్రమైన ఆన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలలోని 58 కులాలకు జరిగిన అన్యాయంపై దృష్టిపెట్టి.. ఎస్సీ వర్గీకరణ జీవో నెంబర్ 99ను వెంటనే సవరించాలని.. మాలలకు విద్యా ఉద్యోగాల్లో 20 లోపు రెండు రోస్టర్ పాయింట్ల కేటాయించాలని.. 58 కులాలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని పార్టీలకు, అన్ని పక్ష నాయకులకు.. తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్... గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్ (బాలన్న) ల ఆధ్వర్యంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి.. గ్రేటర్ హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాల సంఘాల నాయకులతో కలిసి వినతి పత్రం అందజేసి మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని శాసనసభలో చర్చించి న్యాయం చేయాలని.. ఎస్సీల వర్గీకరణ చట్టాన్ని వెంటనే సవరించాలని.. గ్రూప్ త్రీ లో ఉన్న మాలలకు అదనంగా రెండు శాతం రిజర్వేషన్ పెంచాలని.. విద్యా ఉద్యోగాల్లో 20 లోపు రెండు రోస్టర్ పాయింట్లు కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాల సంఘాల జేఏసీ నాయకులు కనివేట నర్సింగ్ రావు, మాస శేఖర్, నాలుకల నర్సింగరావు, రెడ్డిమల్ల పెద్ద కృష్ణ, జంగ్లీ కిషన్, సంతోష్, కిషోర్, కొప్పుల అర్జున్ తదితరులు పాల్గొన్నారు. కాగా తనను కలిసిన మాల సంఘాల జేఏసీ ప్రతినిధులతో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. తమ టిఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో ఎస్సీలలోని 59 కులాలకు న్యాయం జరిగే విధంగా ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేసినారని.. ఎస్సీలలోని అందరి అభివృద్ధి కోసం బి ఆర్ఎస్ ప్రభుత్వము పనిచేసిందని, మాల సంఘాల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం వర్గీకరణ చట్టానికి సవరణలు తీసుకొని వస్తే అసెంబ్లీలతో పార్టీ మద్దతునిస్తుందని... ఇలాంటి జటిలమైన సమస్యను రాష్ట్ర ప్రభుత్వం అందరితో చర్చించి న్యాయ నిపుణుల తో మాట్లాడి ఉండి ఉంటే ఈ సమస్య ఉత్పన్నం కాకపోయి ఉండేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఖచ్చితంగా ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని, జీవో నెంబర్ 99 ను వెంటనే సవరించాలని, విద్యా ఉద్యోగాల్లో మాల సామాజిక వర్గానికి 20 లోపు రెండు రోస్టర్ పాయింట్లు కేటాయించాలని, తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నాయకుల డాక్టర్ మందల భాస్కర్.. బేర బాలకిషన్ లు డిమాండ్ చేశారు..

## నేడు ప్రజావాణి రద్దు



ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21 (భారత శక్తి) : జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో జిల్లాస్థాయి అధికారులందరూ ములుగు జిల్లా తాడ్వాయి మండలం లోని మేడారం లోని ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ప్రజల సౌకర్యార్థం ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లుపేర్కొన్నారు. తిరిగి వచ్చే సోమవారం సెప్టెంబర్ 29న యథావిధిగా జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.



## గిరి బలిజ జీ ఓ రద్దు చెయ్యాలి

* బలిజ కాపు వర్గాల కు బీసీ రిజర్వేషన్ ఇవ్వాలి
* దశల వారి ఉద్యమం కొనసాగుద్ది
* రాష్ట్రకాపు జేఏసీ ఆధ్వర్యంలో ఆమరణ దీక్ష చేస్తా...
* రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్

కడప. సెప్టెంబర్ 21(భారత శక్తి ప్రతినిధి): బలిజ కాపు వర్గాల సమస్య ల పరిష్కారం కోసం రాష్ట్ర కాపు జేఏసీ దశల వారి ఉద్యమం కొనసాగిస్తుందని రాష్ట్రకాపు జేఏసీ ప్రకటించింది. గిరి బలిజ జీ ఓ ను నిరసిస్తూ రాయల సీమ పర్యటన లో భాగంగా రాష్ట్రకాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్ కడప జిల్లాలో పలు కార్యక్రమం లో పాల్గొన్నారు. ఆదివారం కడపలో బలిజ సంఘాల నాయకులతో కలసి సమావేశం ఐ భవిష్యత్తు ప్రణాళిక పై చర్చించారు. ఈ సందర్భం గా మీడియా తో మాట్లాడుతు కూటమి ప్రభత్వ బలిజ కాపు వర్గాలపై కక్ష పూరిత ధోరణి విధానడాలని గిరి బలిజ జీ ఓ ను రద్దు చేయాలనీ గిరి బలిజ లో బలిజ తొలగించాల ని చందు జనార్ధన్ డిమాండ్ చేసారు. దొమ్మారులను గౌరవించదాన్ని బలిజ వర్గాలు స్వాగతిస్థాయి. కానీ బలిజ లో కలపదాన్ని విభేది స్తాము. గిరి బలిజ ప్రభుత్వ వైఖరి బలిజల పై దాడి గానే రాష్ట్ర కాపు జేఏసీ భావిస్తుంది. జనసేన అధినేత ఎన్నికల ముందు బలిజ కాపు వర్గాలు పెద్దన్న పాత్ర పోషించాలని యస్ సి, యస్ టీ బి సి, మైనారిటీ వర్గాలను కలుపు కొని ముందు కెల్లాలని ఆదేశించారు కులం పాటించింది. రాష్టం లో అధికార మార్పిడి కావాలని పవన్ అన్నారు. బలిజ కాపులు మార్పిడి తెచ్చారు. రాష్ట్రం లో కూటమిని అధికారం లోకి తెచ్చింది బలిజ కాపు వర్గాలు. మారేందుందుకు సామజికం గా ఆర్థికంగా రాజకీయం గా దాడులు కింసాగుతున్నాయి అని చందు జనార్ధన్ ప్రశ్నించారు. రాష్టఓ లో అడిగికారం తెవడం ద్వారం కేంద్రం లో అధికారం తెచ్చిన ఘనత కూటమి ది దాన్ని తెచ్చిన ఘనత పవన్ కళ్యాణ్ ది కారణం బలిజ కాపులది. వెంటనే go 5 రద్దు చెయాలి. దమాషా ప్రకారం రాజకీయ, ప్రభుత్వ పదవుల్లో ప్రాధాన్యత నివ్వాలి. ప్రభుత్వ ఉద్యోగులు పై దాడులు అపి దమాషా ప్రకారం ప్రాధాన్యత గల స్థానాల్లో పోస్టింగ్ లు ఇవ్వాలని రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్ డి మాండ్ చేసారు.రాయలసీమ ఉమ్మడి జిల్లాల్లో ఎన్నోకల్లో అన్ని రాజకీయ పార్టీ లు బలిజల కు అన్యాయం చేశాయని ఓటు బ్యాంకు గా మాత్రమే వాడుకుంటూ మోసం చేస్తున్నారని చందు ఆవేదన వ్యక్తం చేసారు. బలిజ కాపు, తెలగ ఒంటరి ల బీసీ రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం అంటూ బీసీ రిజర్వేషన్, బలిజ వర్గ సమస్యల కోసం దశల వారి ఉద్యమం కొనసాగిస్తూ ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని చందు జనార్ధన్ ప్రకటించారు. శ్రీకృష్ణ దేవరాయ ఉద్యోగ జేఏసీ కన్వీనర్ సోమరౌతు రామకృష్ణ మాట్లాడుతు కూటమి ప్రభుత్వ హయం లో 15 నెలల కాలం లో నాలుగు డి ఏ లు పెండింగ్లో ఉన్నాయ్, పి ఆర్ సి చైర్మన్ ను ప్రకటించ లేదు. పి ఫ్ అకౌంట్ నగదు ఇవ్వడం లేదు, ఎన్నికల సమయం లో సి పి ఎస్ పరిష్కారం చేస్తానని పవన్ కళ్యాణ్ మాట ఇచ్చారని మాట నిలుపుకోవాలని సోమ రౌతు రామ కృష్ణ డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో పాల్గొన్న బలిజ సంఘంనేతలు సమతం రాము, చెన్నం శెట్టి మురళి, నాగరాజు, దాసరి శివప్రసాద్ లు మాట్లాడుతూ రాయల సీమలో ఏ ప్రభుత్వం వచ్చిన బలిజ ల పై కక్ష సాధింపు కొన సాగుతుంద ని ఆవేదన వ్యక్తం చేసారు.కూటమి ప్రభుత్వం రావడానికి కృషి చేశామని దొమ్మరి కులాన్ని తెచ్చి బలిజల్లో కలపడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాబోయే కాలం లో మా వైఖరిని చూస్తారని హెచ్చరించారు.తోట రామ చంద్రయ్య, గోపిశెట్టి నాగరాజు, మస్తాన్ రాయల్, ప్రతాప్ రాయల్, సింగినాల శ్రీను, సుబ్రహ్మణ్యం, గంధం ప్రసాద్, పాల్గొన్నారు,



## గాజులరామారంలో "హైడ్రా" ఆపరేషన్

* 15 వేల కోట్ల విలువైన భూమికి కంచె వేసే పనిలో హైడ్రా
* కబ్జాల చెర నుంచి 300 ఎకరాలకు పైగా భూమికి విముక్తి
* కబ్జాలు నిర్ధారించుకుని ఆదివారం ఉదయం నుంచి తొలగింపు పనులు.
* నివాసాల జోలికి వెళ్లకుండా ఆక్రమణల తొలగింపు.



**ప్రభుత్వ ఆక్రమిత భూములను పరిరక్షించడంలో హైడ్రా తనదైన శైలిని ప్రదర్శిస్తోంది.. ఎన్నో ఏళ్లుగా కబ్జా చెరలో ఉన్న ప్రభుత్వ భూమిని రక్షించే పనిలో పడింది.. ఈ భూమి విలువ దాదాపు 15 వేలకోట్ల రూపాయల పైమాటే అంటున్నారు.. ఆదివారం ఉదయం నుంచే హైడ్రా తన ఆపరేషన్ ను మొదలుపెట్టింది.. అన్ని ఏర్పాట్లు చేసుకుని పకడ్బందీగా అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తోంది.. కానీ ఇప్పటివరకు ఈ భూమిలో గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న నిరుపేదలు రోడ్డున పడ్డారు.. ఈ వ్యవహారం బాధాకర పరిస్థితులను తలపిస్తోంది.. కనీసం సమయం ఇవ్వకుండా అక్కడ ఉన్న వారిని బయటకు తరిమేసి నిర్మాణాలను కూల్చివేయడంపై కొంత ఆక్షేపణలు వ్యక్తం అవుతున్నాయి.. విలువైన ప్రభుత్వ భూమిని రక్షించడం మంచిపనే అయినా.. అభం శుభం తెలియని నిరుపేదలను ఇబ్బందులకు గురిచేయడం సబబు కాదని విశ్లేషకులు వాదిస్తున్నారు.. అక్కడ నివసిస్తున్నవారికి ఒక గూడు చూపించి ఆ పిదప ఆక్రమణలను తొలగించి ఉంటే బావుండేదని వారు వాదిస్తున్నారు.. ఇప్పుడు నిరాశ్రయిలు అయిన వారి పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు..**



హైదరాబాద్, సెప్టెంబర్ 21 : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, గాజులరామారంలో హైడ్రా తన ఆపరేషన్ మొదలుపెట్టింది.. ఆదివారం ఉదయం నుంచే అక్కడ వెలసిన అక్రమ కట్టడాలను బుల్డోజర్ల సహకారంతో, హైడ్రా సిబ్బంది తొలగిస్తోంది.. ఇంతవరకు బాగానే ఉంది.. కానీ చాలా కాలంగా అక్కడ గుడిసెలు వేసుకుని నివసిస్తున్న నిరుపేదలను, వారి పరిస్థితిని కూడా పట్టించుకోకుండా, కనీసం సమయం కూడా ఇవ్వకుండా వారిని అక్కడినుంచి బయటకు పంపి వారి గుడిసెలను సైతం కూల్చివేస్తున్నారు.. దీంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఆ నిరుపేదలు ఏమి చెయ్యాలో తెలియక, ఎక్కడ ఉండాలో అర్థం కాక స్అయోమయ పరిస్థితుల్లో ప్రత్యాన్మనాయాల వైపు పరుగులు పెడుతున్నారు.. ఎలాంటి ముందస్తు సమాచారం లేకపోవడంతో ఏమి చెయ్యాలో తెలియడం లేదని వారు వాపోతున్నారు.. తల్లిదండ్రులు నివసించడానికి వెదుకులాటలో పడగా ఉదయం నుంచి కనీసం మంచినీళ్లు కూడా తగ్గలేదని ఆకలితో అలమటిస్తున్న పసిపిల్లలు మీడియా ముందు వాపోతుండటం కంటతడి పెట్టిస్తోంది.. హైడ్రా తన ఆపరేషన్ మొదలుపెట్టాక అక్కడ ఇలాంటి పరిస్థితులు, దృశ్యాలు కనిపిస్తున్నాయి.. ఇలాంటి వ్యవహారాల్లో ఆలోచించి పనులు మొదలు పెట్టివుంటే బాగుండేదని, ఇప్పుడు నిరాశ్రయులైన నిరుపేద కుటుంబాలకు ఎలాంటి ఆశ్రయం ప్రభుత్వం, హైడ్రా కల్పిస్తుంది అన్నది ప్రశ్నార్థకంగా మారింది..

కాగా 15 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడే పనిలో హైడ్రా తలమునకలై ఉంది. సర్వే నంబర్ 307 లో 300 ఎకరాలకు పైగా ఉన్న భూమిలో ఆక్రమణలు తొలగించే పనిలో పడింది హైడ్రా. వాస్తవానికి రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ కు కేటాయించిన భూమిలో కొందరు దుర్మార్గులైన బడా బాబులు ఆక్రమణలు చేశారు.. ఆ ప్రభుత్వ భూమిని కబ్జా చేశారు.. కొన్ని ఎకరాల్లో వెంచర్లు వేసి ప్లాట్లుగా విక్రయాలు చేశారు.. వీరిపై చర్యలు తీసుకుంటామని హైడ్రా చెబుతోంది.. కాగా ఎంతో తెలివిగా ఆక్రమణదారులు కొంతమంది పేదవారిని ముందు పెట్టి.. వారిని సాకుగా చూపి బడాబాబులు వేయించిన షెడ్లను హైడ్రా నిర్మొహమాటంగా తొలగించి వేసింది..

తగినంత ఫుల్ ఫోర్స్ తో రంగంలోకి దిగింది హైడ్రా. ఆదివారం ఉదయం నుంచే ఆక్రమణల తొలగింపు కార్యక్రమం చేపట్టింది..

అయితే ఇప్పుడు గూడు చెదిరి, రోడ్లపాలైన నిరుపేదల బ్రతుకులను ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి వారిని బలిచేసిన ఈ బడాబాబులు ముందుకు వస్తారా..? లేక ప్రభుత్వభూమిని కాపాడే క్రమంలో పేదలను రోడ్డుపాలు చేసిన హైడ్రా వారిని కాపాడుతుందా..? అన్న ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి.. ఏది ఏమైనా అభం శుభం తెలియని పేదలు ఎవరో చెప్పిన మాటలు విని అక్కడ నివసిస్తున్నారు.. అది ప్రభుత్వ భూమి అని, అక్కడ నివాసం ఏర్పరచుకోవడం నేరమని వారికి తెలియదు.. ఈ విషయాన్ని వారికి అర్థం అయ్యేలా తెలియపరచి, వారికి ప్రత్యామ్నాయం చూపించి, వారికో గూడు ఏర్పరచి హైడ్రా తమ ఆపరేషన్ ను మొదలు పెట్టి ఉండాల్సింది అని పలువురు అంటున్నారు.. ప్రభుత్వం పెద్దమనసు చేసుకుని, నిరాశ్రయులైన నిరుపేదలకు ఒక గూడు ఏర్పాటు చేయాలని సామాజిక వేత్తలు డిమాండ్ చేస్తున్నారు.. మరి ఈ వ్యవహారంలో హైడ్రా, ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.. ఇప్పటికే ప్రతి పక్షాలు అక్కడి నిరుపేదల తరపున పోరాటం చేయడానికి సిద్ధం అయినట్లు తెలుస్తోంది..

### యునెస్కో తాత్కాలిక జాబితాలో ఏపీకి పెద్దపీట..
# తిరుమల కొండలు, విశాఖ ఎర్రమట్టి దిబ్బలకు గుర్తింపు

అమరావతి, సెప్టెంబర్ 21 (భారత శక్తి) : ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రెండు ప్రఖ్యాత సహజ సంపదలకు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. తిరుమల కొండలు, విశాఖపట్నం సమీపంలోని ఎర్రమట్టి దిబ్బలు యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల తాత్కాలిక జాబితాలో చోటు దక్కించుకున్నాయి. దేశవ్యాప్తంగా మొత్తం ఏడు సహజ, సుందర ప్రదేశాలకు ఈ జాబితాలో స్థానం లభించడం విశేషం. ఈ కొత్త చేరికలతో భారతదేశంలోని తాత్కాలిక వారసత్వ ప్రదేశాల సంఖ్య 62 నుంచి 69కి పెరిగిందని కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో అధికారికంగా వెల్లడించింది. యునెస్కో గుర్తింపు పొందిన ప్రదేశాల తుది జాబితాలో చేరడానికి తాత్కాలిక జాబితాలో స్థానం పొందడం మొదటి, కీలకమైన అడుగు. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుమల కొండలు, ఎర్రమట్టి దిబ్బలతో పాటు, మహారాష్ట్రలోని పంచగని, మహాబలేశ్వర్‌లలో ఉన్న దక్కన్ ట్రాప్స్, కర్ణాటకలోని సెయింట్ మేరీస్ ద్వీపం, మేఘాలయలోని గుహలు, నాగాలాండ్‌లోని నాగా హిల్ ఓఫియోలైట్, కేరళలోని వర్కల క్లిఫ్స్ కూడా ఈ జాబితాలో ఉన్నాయి. భారతదేశ అపురూపమైన సహజ, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించి, ప్రోత్సహించడంలో మా నిబద్ధతకు ఈ గుర్తింపు నిదర్శనమని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. తిరుమల కొండల్లోని శిలాతోరణం, ఎపార్కియన్ అన్‌కన్‌ఫర్మిటీ వంటి అరుదైన భౌగోళిక నిర్మాణాలు సుమారు 150 కోట్ల సంవత్సరాల భూమి చరిత్రకు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయని నిపుణులు వివరిస్తున్నారు. ఈ చారిత్రక, భౌగోళిక ప్రాముఖ్యత కారణంగానే తిరుమల కొండలకు ఈ ప్రత్యేక గుర్తింపు లభించింది.

## అమ్మవార్ల గద్దెలను ముట్టుకోవద్దు.. మేడారంపై అధికారులకు సీఎం స్పష్టమైన ఆదేశం

ములుగు, సెప్టెంబర్ 21 (భారత శక్తి) : మేడారం సమ్మక్కసారలమ్మ జాతర అభివృద్ధి పనుల్లో గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జాతర అభివృద్ధి కోసం రూపొందించే మాస్టర్ ప్లాన్‌లో గిరిజన సంప్రదాయాలకు ఎలాంటి లోటు రాకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశంపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి ప్రణాళికలను ఖరారు చేసే ముందు క్షేత్రస్థాయిలో సమ్మక్కసారలమ్మ పూజారులతో చర్చించి, వారి సలహాలు, సూచనలు తప్పనిసరిగా తీసుకోవాలని సీఎం తెలిపారు. ఇందులో భాగంగా, ఈ నెల 23న తాను స్వయంగా మేడారం సందర్శిస్తానని, మంత్రులు, అధికారులు, గిరిజన ప్రజాప్రతినిధులతో కలిసి డిజైన్లను ఖరారు చేస్తామని వెల్లడించారు. అభివృద్ధి పనులను పర్యవేక్షించేందుకు వెంటనే ఒక టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కొన్ని కీలక సూచనలు చేశారు. "పూజారులు కోరినట్లుగా ఆలయ ప్రాంగణాన్ని విస్తరించాలి. అయితే, అమ్మవార్ల గద్దెలను (రాతి రూపాలు) మాత్రం యథాతథంగా, ఎలాంటి మార్పులు చేయకుండా ఉంచాలి," అని ఆయన స్పష్టం చేశారు. మేడారంలో నిర్మించే స్వాగత తోరణాలు, ఇతర కట్టడాలన్నీ గిరిజన సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండాలని, ఆలయ పరిసరాల్లో స్థానిక సంప్రదాయ వృక్షాలను నాటాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ప్రభుత్వ సలహాదారు వి. వెంకట నరేందర్ రెడ్డి, ఎంపీ పోరిక బలరామ్ నాయక్, పలువురు అధికారులు పాల్గొన్నారు. 2026 నాటికి మేడారం జాతరను ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా, భక్తులకు ఆధునిక సదుపాయాలతో నిర్వహించడమే లక్ష్యంగా ఈ అభివృద్ధి ప్రణాళికలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

## భారత్ తో నాలుగు యుద్ధాలు చేశాం... కానీ!: పాక్ ప్రధాని

పాకిస్థాన్, సెప్టెంబర్ 21 : కశ్మీర్ సమస్యకు పరిష్కారం లభించకుండా భారత్‌తో సాధారణ సంబంధాలు సాధ్యమవుతాయని ఎవరైనా అనుకుంటే, అది పగటి కలలు కనడమే అవుతుందని పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఐక్యరాజ్యసమితి సమావేశాలకు హాజరయ్యే ముందు లండన్‌లో ఆయన ప్రవాస పాకిస్థానీలతో జరిగిన ఒక సమావేశంలో మాట్లాడారు. ఇరు దేశాల మధ్య శాంతియుత వాతావరణం నెలకొనాలంటే కశ్మీర్ అంశాన్ని తేల్చాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. "భారత్, పాకిస్థాన్ పొరుగు దేశాలు. మనం కలిసే జీవించాలి. కానీ కశ్మీరీ ప్రజల త్యాగాలు వృథా కారాదు. వారి రక్తం ప్రవహిస్తున్నంత కాలం శాంతి సాధ్యం కాదు. భారత్ సహకరించే ధోరణిలో కాకుండా యుద్ధ వైఖరితో వ్యవహరిస్తోంది" అని షెహబాజ్ విమర్శించారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం దాడిపై అంతర్జాతీయ దర్యాప్తు జరగాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో భారత్‌తో జరిగిన నాలుగు యుద్ధాల వల్ల తమ దేశం బిలియన్ల కొద్దీ డాలర్లను నష్టపోయిందని షరీఫ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ డబ్బును పాకిస్థాన్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ఖర్చు చేసి ఉంటే దేశం ఎంతో అభివృద్ధి చెందేదని అన్నారు. "మనం ప్రేమతో, పరస్పర గౌరవంతో జీవించాలా లేక పోరాటాలతోనే కొనసాగాలా అన్నది మన చేతుల్లోనే ఉంది" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కశ్మీర్ అంశాన్ని గాజాలో జరుగుతున్న పరిణామాలతో షెహబాజ్ పోల్చారు. గాజాలో 64 వేల మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, ఇజ్రాయెల్ దురాగతాలకు పాల్పడుతోందని ఆరోపించారు. కశ్మీర్, గాజా రెండు సమస్యలపైనా అంతర్జాతీయ సమాజం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. కాగా, ఉగ్రవాదం, చర్చలు ఏకకాలంలో జరగవని భారత్ ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

## నారావారిపల్లె ప్రాజెక్టుకు 'స్కోచ్ గోల్డెన్ అవార్డు'..

అమరావతి, సెప్టెంబర్ 21 (భారత శక్తి) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత గ్రామమైన నారావారిపల్లెలో చేపట్టిన 'స్వర్ణ నారావారిపల్లె' ప్రాజెక్టుకు ప్రతిష్ఠాత్మకమైన 'స్కోచ్ గోల్డెన్ అవార్డు' లభించింది. ఈ ప్రాజెక్టు ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం పట్ల సీఎం ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌లో స్పందించారు. "స్వర్ణ నారావారిపల్లె ప్రాజెక్టుకు మొదటి సంవత్సరంలోనే స్కోచ్ గోల్డెన్ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది. ఈ అద్భుతమైన విజయం వెనుక ఉన్న బృందాన్ని, ప్రతి ఒక్కరిని, ప్రతి కుటుంబాన్ని నేను అభినందిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కేవలం 45 రోజుల్లోనే 1,600 ఇళ్లకు ఉచితంగా సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేశామని, ఇది కర్బన ఉద్గారాలను తగ్గించి హరిత స్వర్ణాంధ్రకు మార్గం సుగమం చేస్తుందని సీఎం తెలిపారు. శనివారం నాడు ఢిల్లీలోని ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఏపీఎస్పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ సురేంద్ర నాయుడు కలిసి ఈ అవార్డును అందుకున్నారు. ఈ గుర్తింపు రావడం పట్ల జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆనందం వ్యక్తం చేశారు. అధికారులు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతోనే ఇది సాధ్యమైందని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టు కింద మొత్తం రూ. 20.68 కోట్ల వ్యయంతో 1,600 ఇళ్లకు ఉచితంగా సోలార్ ప్యానెళ్లు బిగించారు. ఇందులో ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద కేంద్ర ప్రభుత్వం రూ. 10.19 కోట్లు అందించగా, రాష్ట్ర ప్రభుత్వం రూ. 10.49 కోట్లు సమకూర్చింది. దీని ద్వారా ఏర్పాటు చేసిన 3,396 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ల వల్ల ఏటా 4.89 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. దీని విలువ సుమారు రూ. 3.79 కోట్లు. ఈ ప్రాజెక్టు ద్వారా 1.92 లక్షల టన్నుల కర్బన ఉద్గారాలు తగ్గుతాయని అంచనా. కాగా, చంద్రగిరి నియోజకవర్గంలోని నారావారిపల్లె, రంగంపేట, రామిరెడ్డిపల్లి గ్రామాలను కలిపి సమగ్రంగా అభివృద్ధి చేయడమే ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఈ ఏడాది జనవరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ 'స్వర్ణ నారావారిపల్లె విజన్'ను ప్రారంభించిన విషయం తెలిసిందే.

## రేపటి నుంచి కొత్త చరిత్ర మొదలవుతుంది : ప్రధాని మోదీ

ఢిల్లీ, సెప్టెంబర్ 21 (భారత శక్తి) : దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీపికబురు అందించారు. నవరాత్రుల తొలి రోజైన సోమవారం (సెప్టెంబర్ 22) నుంచి దేశవ్యాప్తంగా 'జీఎస్టీ ఉత్సవ్' ప్రారంభం కానుందని ప్రకటించారు. కొత్తగా అమలవుతున్న జీఎస్టీ సంస్కరణల వల్ల వస్తువుల ధరలు గణనీయంగా తగ్గుతాయని, ఇది ప్రజలకు ఒక 'పొదుపు పండగ' అవుతుందని ఆయన అభివర్ణించారు. దేశ చరిత్రలో నూతన అధ్యాయానికి ఇదే నాంది అని స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం జాతిని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. కొత్త జీఎస్టీ రేట్లు అమల్లోకి రావడం వల్ల ప్రజలు తమకు ఇష్టమైన వస్తువులను తక్కువ ధరలకే సులభంగా కొనుగోలు చేయవచ్చని ప్రధాని తెలిపారు. "ఇది ప్రతి భారతీయుడికి ఒక జీఎస్టీ పొదుపు పండగలాంటిది," అని ఆయన అన్నారు. జీఎస్టీ రేట్ల తగ్గింపు నిర్ణయం వల్ల ముఖ్యంగా పేదలు, నూతన మధ్యతరగతి వర్గాలకు రెట్టింపు ప్రయోజనం కలుగుతుందని మోదీ పేర్కొన్నారు. ఈ సంస్కరణలు సామాన్యులు, రైతులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు), మధ్యతరగతి కుటుంబాలు, మహిళలు, యువతకు ప్రత్యక్షంగా మేలు చేస్తాయని ఆయన వివరించారు. 'జీఎస్టీ 2.0'గా పిలుస్తున్న ఈ కొత్త విధానంలో పన్నుల నిర్మాణాన్ని సరళీకరించారు. దీని ప్రకారం 5 శాతం, 18 శాతం చొప్పున రెండు శ్లాబులు మాత్రమే ఉంటాయి. కేవలం అత్యంత విలాసవంతమైన, హానికరమైన వస్తువులపై మాత్రమే అదనంగా 40 శాతం పన్ను విధిస్తారు. సెప్టెంబర్ 4న ప్రభుత్వం ప్రకటించిన ఈ రేట్ల తగ్గింపు, 2017 జులైలో జీఎస్టీని ప్రవేశపెట్టిన తర్వాత జరిగిన అతిపెద్ద పరోక్ష పన్నుల సంస్కరణగా నిలుస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంపూర్ణ ఏకాభిప్రాయంతో 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఈ సంస్కరణలకు ఆమోదముద్ర పడింది. ఈ నిర్ణయం కేంద్ర, రాష్ట్రాల మధ్య ఉన్న సహకార స్ఫూర్తికి నిదర్శనమని ప్రధాని మోదీ నొక్కిచెప్పారు. కొత్త పన్నుల విధానం వల్ల వస్తువులు చౌకగా మారడంతో పాటు పరిశ్రమలకు ప్రోత్సాహం లభిస్తుందని, అంతిమంగా భారత ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

### భారత్-పాక్ యుద్ధం
## ఆపింది నేనే.. నాకు నోబెల్ ఇవ్వాలి: ట్రంప్


అమెరికా, సెప్టెంబర్ 21 : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానని, ఈ ఘనతకు గానూ తనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని ఆయన అన్నారు. వాణిజ్యాన్ని ఒక ఆయుధంగా ఉపయోగించి ఈ సంక్షోభానికి తెరదించినట్లు ఆయన పేర్కొన్నారు. శనివారం జరిగిన అమెరికన్ కార్నర్‌స్టోన్ ఇన్‌స్టిట్యూట్ ఫౌండర్స్ డిన్నర్‌లో ట్రంప్ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన హయాంలో ప్రపంచ వేదికపై అమెరికాకు ఎన్నడూ లేనంత గౌరవం లభించిందని ట్రంప్ తెలిపారు. "మేం శాంతి ఒప్పందాలు కుదురుస్తున్నాం, యుద్ధాలను ఆపుతున్నాం. భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని మేమే ఆపాం" అని ఆయన స్పష్టం చేశారు. దీన్ని ఎలా సాధించారో వివరిస్తూ, "వాణిజ్యంతోనే దీన్ని ఆపాను. ఇరు దేశాల నేతలంటే నాకు గౌరవం ఉంది. కానీ, 'మీరు యుద్ధానికి దిగితే మేం ఎలాంటి వాణిజ్యం చేయబోం' అని నేను వారికి స్పష్టం చేశాను. వారి వద్ద అణ్వాయుధాలు ఉన్నాయి. దాంతో వారు యుద్ధం ఆపేశారు" అని ట్రంప్ వివరించారు. కేవలం భారత్‌పాకిస్థాన్ మధ్యే కాకుండా, థాయ్‌లాండ్‌కంబోడియా, ఆర్మేనియాఅజర్‌బైజాన్, సెర్బియాకొసోవో సహా మొత్తం ఏడు యుద్ధాలను తాను ఆపినట్లు ట్రంప్ పేర్కొన్నారు. తాను ఆపిన వాటిలో 60 శాతం వాణిజ్య సంబంధాల ద్వారానే సాధ్యమయ్యాయని ఆయన తెలిపారు. రష్యా‌ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపితే నోబెల్ బహుమతి వస్తుందని కొందరు తనతో అన్నారని చెబుతూ, "మరి నేను ఆపిన ఈ ఏడు యుద్ధాల సంగతేంటి? నాకు ప్రతిదానికీ ఒక నోబెల్ బహుమతి రావాలి కదా?" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో తనకు మంచి సంబంధాలున్నాయని, అందుకే రష్యా‌ఉక్రెయిన్ వివాదాన్ని పరిష్కరించడం సులభమని తాను భావించానని, ఏదో ఒక విధంగా దాన్ని కూడా పరిష్కరించి తీరతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

### తెలంగాణకు భారీ వర్ష సూచన..
## పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్!



హైదరాబాద్, సెప్టెంబర్ 21 (భారత శక్తి) :తెలంగాణ రాష్ట్రంలో రానున్న రెండు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావం కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడతాయని ఈ రోజు ఒక ప్రకటనలో తెలిపింది. కొన్ని జిల్లాల్లో కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.వాతావరణ కేంద్రం అంచనాల ప్రకారం, ఇవాళ ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయి. వీటితో పాటు భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, కామారెడ్డి జిల్లాల్లోనూ భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఈ జిల్లాలన్నింటికీ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వర్షంతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు కూడా వీస్తాయని అధికారులు హెచ్చరించారు. ఇక, రేపు సైతం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలతో పాటు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయని వివరించింది. ఈ జిల్లాలకు కూడా ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (భారత శక్తి) :** తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. మహిళలు, యువతులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలు చేసుకున్నారు. పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ ఆటపాటలతో సందడిగా వాతావరణం ఏర్పడింది. మరోవైపు బతుకమ్మ పండుగను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు అన్ని జిల్లా కేంద్రాలు, అన్ని కాలేజీలు, మాల్స్‌లోనూ బతుకమ్మ సంబరాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇవాళ్టి నుంచి 30వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్‌ను ఇప్పటికే విడుదల చేశారు. ముఖ్యంగా వరంగల్‌లోని వేయి స్తంభాల గుడి వద్ద ఏర్పాటు చేసిన సంబురాలు అంబరాన్నంటాయి. వేయి

## కేసీఆర్ ఇలాఖాలో కవిత.. 'సీఎం.. సీఎం' అంటూ నినాదాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (భారత శక్తి) :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సిద్దిపేట జిల్లా చింతమడక కు చేరుకున్నారు. ఆమెకు స్థానిక మహిళలు, జాగృతి నేతలు ఘన స్వాగతం పలికారు. 'సీఎం.. సీఎం..' అంటూ భారీ ఎత్తున నినాదాలు చేశారు. సాయంత్రం నిర్వహించబోయే ఎంగిలిపూల బతుకమ్మ వేడుక లో కవిత పాల్గొననున్నారు. ఇప్పటికే చింతమడకలోని శివాలయం, రామాలయంలో కవిత ప్రత్యేక పూజలు చేశారు. ఇదిలా ఉంటే.. ఇటీవలే భారత రాష్ట్ర సమితికి ఆమె రాజీనామా చేశారు. ఆ పార్టీ ద్వారా వచ్చిన ఎమ్మెల్సీ పదవిని కూడా వదులుకున్నారు. ఇలా కుటుంబ పార్టీకి దూరమైన కవిత వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. రాజీనామా తర్వాత ఆమె ఎలాంటి స్టెప్ తీసుకుంటారో అన్నది ఆసక్తికరంగా మారింది. అయితే ఈ నేపథ్యంలో ఆమెకు కేసీఆర్ ఇలాఖా అయిన చింతమడక నుంచి ఆహ్వానం రావడం, ఆమె స్వయంగా నేడు పాల్గొనడం చర్చనీయాంశంగా మారింది.

# మహోన్నత ఆశయంతో మొదలైన షీ టీమ్స్

- మహిళల భద్రతకు ఒక నమ్మకమైన దిశా నిర్దేశం..
- సమస్యలతో సతమతం అవుతున్న వ్యవస్థ..
- సిబ్బంది కొరత ముఖ్యమైన సమస్య..
- ఉన్నతాధికారుల ఒత్తిడితో సతమతం అవుతున్న వైనం..
- కొందరిలో నిర్లక్షధోరణి మరో తీవ్ర సమస్యగా అభిప్రాయాలు..
- కేసుల తాకిడికి తట్టుకోలేకపోతున్న షీ టీమ్ మహిళా పోలీసులు..
- రాజకీయ జోక్యంతో మరింత కృంగుబాటు తనం..
- ఎఫ్.ఐ.ఆర్. నమోదులకు లంచాలు అడుగుతున్నారని విమర్శలు..
- కొట్టొచ్చినట్లు కనిపిస్తున్న సాంకేతికత లోపం..
- అధునాతన సాధనాలు లేకపోవడంతో నిర్వీర్యం అవుతున్న దౌర్భాగ్యం..
- షీ టీమ్స్ కి తగిన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్న " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "



హైదరాబాద్, సెప్టెంబర్ 21 (భారత శక్తి) : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొద్ది రోజులకే, అంటే 2014లో మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విభాగమే షీ టీమ్స్. ఆ సమయంలో ఈ కాన్సెప్ట్ దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. పబ్లిక్ ప్రదేశాల్లో వేధింపులు, ఈవ్ టీజింగ్, సైబర్ హరాస్‌మెంట్ వంటి నేరాలను అరికట్టడంలో వీరు ముందుకు రావడం మహిళలకు ఒక రకమైన భరోసాను ఇచ్చింది.

*** ఆరంభంలో ఎన్నెన్నో విజయాలు అందుకున్న షీ టీమ్ విభాగం :**

షీ టీమ్స్ ఏర్పడిన తర్వాత కాలేజీలు, బస్ స్టాండ్లు, మెట్రో స్టేషన్లలో సూక్ష్మ నిఘా పెరిగింది. సోషల్ మీడియా ద్వారా అనామక ఫిర్యాదులు స్వీకరించడం ప్రారంభమైంది. ఈవ్ టీజింగ్, వేధింపుల కేసుల్లో నేరస్తులను పట్టుకొని కౌన్సెలింగ్, శిక్షలు విధించడం ద్వారా సమాజానికి సందేశం ఇచ్చారు. ఒక హెచ్చరిక చేశారు.. అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థినుల్లో ధైర్యం పెంచారు.


కానీ ఈ విభాగంలో సమస్యలు నానాటికీ పెరిగిపోతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. కాలక్రమేణా షీ టీమ్స్ పనితీరు గురించి అనేక అనుమామానాలు తలెత్తాయి.. సిబ్బంది కొరత ఒక సమస్యగా మారిపోయింది.. పెరుగుతున్న కేసుల భారం తట్టుకోవడానికి సరిపడా బలగం లేకపోవడం. టెక్నాలజీ పరిమితులు ఏర్పడటం.. సైబర్ హరాస్‌మెంట్ కేసుల్లో ఆధునిక పరికరాలు, శిక్షణ లోపించడం. ఫిర్యాదుదారుల భయం కూడా ఒక కారణంగా మారింది.. సమాజ ఒత్తిడి వల్ల మహిళలు ఇంకా వెనుకడుగు వేయడం.

ఈ విభాగంపై అవినీతి ఆరోపణలు రావడం జరుగుతోంది.. జరిగిన కొన్ని సంఘటనలు షీ టీమ్స్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా చేశాయి. ఇక రాజకీయ ఒత్తిడి కారణంగా అసలైన నేరస్తులపై కేసులు నమోదు కాకపోవడం అనేది జరుగుతోంది.. ఇక ఎఫ్ఐఆర్ నమోదు విషయంలో లంచాలు, సర్దుబాట్లు జరిగాయని ఎంతోమంది బాధితులు ఆరోపణలు సైతం గుప్పించారు.. కాగా కొన్ని కేసుల్లో బాధితుల కన్నా నిందితులకు మద్దతుగా వ్యవహరించారని సోషల్ మీడియాలో విమర్శలు వచ్చాయి..










మరి భవిష్యత్తులో ఏమి చేయాలి? అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతోంది.. కొందరు మేధావులు, విశ్లేషకులు కొన్ని సూచనలు చేస్తున్నారు.. ప్రభుత్వం షీ టీమ్స్‌కు మరింత బడ్జెట్, సిబ్బంది, టెక్నాలజీ అందించాలి. స్వతంత్ర పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పడి, కేసుల దర్యాప్తులో పారదర్శకత ఉండాలి. పాఠశాలలు, కాలేజీలు, వర్క్‌ప్లేస్‌లలో అవగాహన కార్యక్రమాలు మరింత బలోపేతం చేయాలి. ఇక సమాజం కూడా తమ వంతుగా మహిళల భద్రతను కుటుంబ, సామాజిక బాధ్యతగా తీసుకోవాలి. రాజకీయ ఒత్తిడి లేకుండా ప్రభుత్వాలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.. ఈ విభాగంలో అవినీతి ముద్రపడిన వారిని వెంటనే తొలగించాలి..

అయితే షీ టీమ్స్ ఉద్దేశ్యం గొప్పదే అయినా, అవినీతి, నిర్లక్ష్యం, సిబ్బంది కొరత వంటి సమస్యలు దీనిపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయి. మహిళల భద్రతను నిజంగా సాధించాలంటే స్వతంత్ర పర్యవేక్షణ వ్యవస్థ, ఆధునిక టెక్నాలజీ, నిర్వహణలో పారదర్శకత తప్పనిసరి అనేది నిర్వివాదాంశం..



# దశాబ్దకాలపు నాలాలు..

- * **పెరిగిన జనాభాకు సామర్థ్యం లేని కాలువలు**
- * **నాలలపై కరువైన పర్యవేక్షణ...**
- * **మరమత్తులు చేపట్టాలన్న కాలనీవాసులు**

కరీంనగర్, సెప్టెంబర్ 21 (భారత శక్తి) : ఒకప్పటి పట్టణమే... మున్సిపాలిటీ....2005లో అప్గ్రేడ్ అయి కరీంనగర్ నగర పాలక సంస్థగా రూపాంతరం చెందింది..అ నగరమే కన్నారం...నగర పాలక సంస్థగా అప్గ్రేడ్ కానప్పటికీ మున్సిపాలిటీగా ఉన్నపుడు కేవలం 32 వార్డులతో 1లక్షా 50వేల జనాభాకు సరిపడా సామర్థ్యంతో అప్పుడు నిర్మించిన మురికికలువలె నగర పాలక సంస్థగా రూపాంతరం చెంది...60డివిజన్ల తో 3లక్షలపైగా జనాభా నగరానికి అనుకోని ఉన్న గ్రామాలను విలీనం కావడంతో పెరిగిన అవే మురికికాలువలు కొనసాగు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారాయి.ఇళ్ల ముందు నుంచి మురికి నీరు ప్రవహిస్తుంటే ప్రమాదపుటంచునే ప్రజలు కాలం ఎల్లదిస్తున్నారు...

20నుంచి24 ఏళ్ల కిందట పట్టణానికి సరిపోయే విధంగా అధికారులు, కాంట్రాక్టులు నిర్మాణం చేశారు... అయితే ఆ మురికికాలువలు భారీ నుంచి అతిభారీ వర్షాలకు సరిపోయేది..వెరసి నగర జనాభా సైతం మూడు రెట్లు పెరిగింది...మున్సిపాలిటీగా ఉన్నపుడు నిర్మించిన మురికి కాలువలు పూర్తిగా శిథిలావస్థకు







చేరి ప్రమాదకరంగా మారాయి. అయితే కరీంనగర్ లో ప్రస్తుతం కొద్దిసమయంలోనే అతి భారీ వర్షాలు కురిస్తే ఈ మురికి కాలువల సామర్థ్యం సరిపోకపోవడంతో రోడ్డుపైకి వరదల మురికినీరు ప్రవహించి నివాస గృహాల వద్దకు చేరడంతో జనాలు అనారోగ్యాలకు గురవుతున్నారు. అయితే

అపూర్వ కాలేజ్ సమీపంలో మురికికాలువల కూలిపోవడంతో వర్షాలు, స్టాం వాటర్ వల్ల మురికి లోపలి గోడ కూలిపోవడం వలన టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి కలెక్టర్ ఆఫీస్, అంబేద్కర్ స్టేడియం గుండా కోతిరాంపూర్ దెద్దులమ్మ కుంట వరకు చాలా ప్రజలకు ప్రమాదకర పరిస్థితి వున్నది.. ఈ మార్గంలో చాలా స్కూల్స్, కాలేజీలు, హోటల్స్ ఉండడం వలన చాలా రద్దీగా ఉన్నందున ఎవరైనా పడితే మృతిచెందే అవకాశం ఉంది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని వెంటనే ఈ మురికికాలువలను మరమత్తులు చేయాలని నగర పాలక కమిషనర్ ను ప్రజలు కోరుతున్నారు. ప్రమాదకరంగా మారిన మురికికాలువలతో ప్రజల ప్రాణాలకు రక్షణ లేదని,పోతే తిరిగి రావని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు కరీంనగర్ నగరంలో మరణాలు సంభవించలేదు, ఎక్కడైనా చిన్న చిన్న ప్రమాదాలు మాత్రమే జరిగినయనీ, గతంలో కాశ్మీర్ గడ్డ ఎం.అర్ గార్డెన్ దగ్గర ఒక చిన్నపాప మురికికలువలో కొట్టుకుపోయి మృతి చెందిన సంగతి తెలిసిందే...ఆ తర్వాత ఇంతవరకు కరీంనగర్ నగరంలో భారీ వర్షాలకు డ్రైన్ లో కొట్టుకపోయి చనిపోయిన సందర్భాలు లేవనీ, ఇది మెయిన్ రోడ్డుపైన ఉండి ప్రమాదకరంగా ఉందినీ, వెంటనే మర్మతులు చేసి డ్రైన్ ను పునరుద్ధరించి దానిపైన స్లాబ్ వేస్తే ప్రజలకు సౌకర్యంగా, ప్రమాదం లేకుండా ఉంటదనీ కోరుతున్నారు.

నగర జనాభాకు అనుగుణంగా మురికికాలువలు నిర్మించాలని కలెక్టర్ ను కోరుతున్నామని చెప్పారు. నూతనంగా నిర్మించిన మురికికాలువల తో ఎక్కడ సమస్య రాలేదనీ. దశాబ్దపు కాలం నాటివి కావడంతో సామర్థ్య సరిపోకపోవడం లేదన తెలిపారు.. ఈ సమస్యను వెంటనే పరిశీలించి మురికికాలువలను పునరుద్ధరించాలని కరీంనగర్, నగర పాలక సంస్థ, మాజీ నగర మేయర్, యాదగిరి సునీల్ రావు డిమాండ్ చేశారు.



## రైతులు పంట వివరాలను
# నమోదు చేసుకోవాలి

**: ఏఈఓ హరీష్**

ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21 (భారత శక్తి): ములుగు క్లస్టర్ పరిధిలోని రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద పంట వివరాలను నమోదు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి ఎల్ హరీష్ తెలిపారు. రైతులకు సంబంధించిన భూమి ప్రతి సర్వే నెంబర్ ,ప్రతి గుంటలో ఏఏ పంట పండిస్తున్నారు అనేది సంబంధిత ఏ ఈఓ ను సంప్రదించి పంట రకం వివరాలను, విస్తీర్ణం నీటి వసతి, ఇతర వివరాలు తప్పకుండా తెలుపాలన్నారు. పంట ఉత్పత్తులు పత్తి, వడ్లు, మొక్కజొన్న, ఇతర కోనుగోలు సమయంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండ, గతంలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు జరిగే సమయంలో రైతుల వివరాలు ఆన్లైన్లో చూపించని ఎడల వ్యవసాయ మార్కెట్ ములుగు నందు తాత్కాలికంగా రిజిస్ట్రేషన్ చేసుకుని ఊరట పొందేది. ఈసారి ఆ వెసులుబాటు లేదు.పంట నమోదు చేసుకొని ఎడల పంట కొనుగోలు సమయంలో తీవ్రమైన ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నది. ఆన్లైన్లో నమోదు కాని పంట ఉత్పత్తులను ప్రభుత్వము కొనుగోలు చేసే ఆస్కారం లేదు.కాగా రైతులు గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అక్టోబర్ 10 లోగా వరి పండించే రైతులు, అక్టోబర్ 25 లోగా మిగతా పంటలు పండించే రైతులు అందరూ తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని తెలిపారు.

## మున్సిపల్ ఎఈ శంకర్ బదిలీ పై వెళ్తున్న సందర్భంగా
# సన్మానించిన కౌన్సిలర్లు

కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 21 (భారత శక్తి ప్రతినిధి) : కామారెడ్డి మున్సిపల్ ఎఈ శంకర్ బదిలీ పై నిజామాబాద్ వెళ్తున్న సందర్భంగా కామారెడ్డి మున్సిపాలిటీకి అయన చేసిన సేవలకు గుర్తింపుగా శాలువా, పూలబోకెతో సన్మానం చేసిన కౌన్సిలర్లు, పిట్ల వేణుగోపాల్, గెరిగంటి లక్ష్మినారాయణ, నాయకులు విజయ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.